www.trinetnews.com

# ట్రైనెట్ తెలంగాణ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి 01 సంచిక 68 ఎడిటర్ :వెంకటేశ్వర్లు రాపోలు ఆదివారం అక్టోబర్ 11, 2026 పేజీలు:12 వెల.10/-

## రూ.30 వేలకు మైనర్ బాలిక అమ్మకం.. చిన్న క్లూతో బయటపడ్డ పెద్ద యవ్వారం!




2లో

సాగు, తాగునీరు, విద్యుత్‌పై ప్రత్యేక దృష్టి

# వచ్చే ఏడాది జూన్ వరకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి

- విద్యుత్ ఆధారిత పనులను తాత్కాలికంగా వాయిదా వేయాలి
- చుక్క నీరు వృథా కాకుండా చర్యలు
- ఎల్‌నినోపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి





హైదరాబాద్:
ఎల్‌నినో వల్ల భవిష్యత్‌లో తీవ్ర సంక్షోభం ఎదుర్కోవాల్సి వస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వచ్చే ఏడాది జూన్ వరకు సాగు, తాగునీరు, వ్యవసాయం, విద్యుత్ సమస్యలపై సరైన యాక్షన్ ప్లాన్ రూపొందించాల్సిందేనని అధికారులను ఆదేశించారు. ఎల్‌నినో పరిస్థితులపై ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. పలు అంశాలపై వారికి దిశానిర్దేశం చేశారు. విద్యుత్ సమస్య తీవ్రతరమయ్యే ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. విద్యుత్ కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఎంత ఖర్చు చేసేందుకైనా సిద్ధంగా ఉన్నప్పటికీ.. మార్కెట్‌లో విద్యుత్ అందుబాటులో లేదన్నారు. “అందుబాటులో ఉన్న విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఉంది. విద్యుత్ ఆధారిత పనులను తాత్కాలికంగా వాయిదా వేస్తే మంచిది. ప్రతీ కార్యాచరణలో ప్రజలను భాగస్వాములను చేయాలి. ఎల్‌నినో ప్రభావంపై సినిమా, మీడియా, వివిధ మాధ్యమాల ద్వారా గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ప్రజలకు అవగాహన కల్పించాలి. నీటి సమస్య తీవ్రతరం కాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలి. చుక్క నీరు కూడా వృథా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి” అని సీఎం పేర్కొన్నారు.



# మోదీ జీ.. ఎంతమంది పోలీసులనైనా తెప్పించుకోండి: రాహుల్

- మోదీ, ఆరెస్సెస్‌తో పదేళ్లుగా పోరాటం
- 10 వేలు, 20 వేలు, 50 వేల మంది పోలీసులనైనా దించండి
- నేతలు, యువతను అరెస్టు చేసినా వెనక్కి తగ్గం
- రాజ్యాంగాన్ని, ప్రజల గొంతుకను కాపాడుకుంటాం
- రాజ్యాంగంపై దాడి చేసిన ప్రభుత్వాన్ని ఓడిస్తాం: రాహుల్ గాంధీ

దశాబ్ద కాలంగా ప్రధాని నరేంద్ర మోదీ, ఆరెస్సెస్‌లతో తాను పోరాడుతూనే ఉన్నానని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఒక ప్రత్యర్థిని ఎలాగైతే పూర్తిగా అర్థం చేసుకుంటారో.. తాను వారిని అలా అర్థం చేసుకున్నానని చెప్పారు. సీజేపీ నిరసనల నేపథ్యంలో ఆయన ‘ఎక్స్’ వేదికగా ఓ వీడియో విడుదల చేశారు.
“మోదీ జీ.. మీకు నచ్చినట్లు చేయండి. పోలీసులందరినీ రంగంలోకి దించండి. 10 వేలు.. 20 వేలు.. 50 వేలు.. ఇలా ఎంతమందినైనా సరే. నాయకులందరినీ.. యువతను.. ఇలా అందరినీ అరెస్టు చేయండి. కానీ.. మేమంతా మిమ్మల్ని చుట్టుముడుతున్నాం. వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు. రాజ్యాంగాన్ని కాపాడుకుంటాం. దేశ ప్రజల గొంతుకను రక్షించుకుంటాం. గత 10-15 ఏళ్లలో దేశానికి జరిగిన అన్యాయం ఇక ఎప్పటికీ జరగకుండా చూస్తాం. ఈ ప్రభుత్వాన్ని, రాజ్యాంగంపై దాడి చేసిన వారిని ఓడించేలా కృషి చేస్తాం” అని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు.



## బియ్యం ధరలకు రెక్కలు.. కిలో రూ.90!

- దసరా నాటికి రూ.100కు చేరేనా?
- హైదరాబాద్ మార్కెట్లో కిలో సన్నబియ్యం రూ.85--90
- 25 కిలోల బస్తాపై రూ.300--500 పెరుగుదల
- ముడి బియ్యం బస్తా రూ.1,900కు చేరిక
- స్టీమ్ రైస్ బస్తా ధర రూ.2,100
- ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణ ధాన్యానికి పెరిగిన డిమాండ్

2లో




## ఫ్లైదుబాయ్ ఘటన.. ఎన్ఐఏ కేసు నమోదు

ఇంటర్నెట్ డెస్క్:
ఇటీవల ఫ్లైదుబాయ్ విమానంలో కెప్టెన్ స్మిత్ మచ్చుర్‌పై జరిగిన దాడి ఘటనపై ‘జాతీయ దర్యాప్తు సంస్థ’ కేసు నమోదు చేసింది. యాంటీ హైజాకింగ్ చట్టం-2016, చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం లోని సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసింది.

## కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ.. ఆర్టీసీ ఎన్నికల్లో ఓటమి!




2లో

- కాంగ్రెస్ మద్దతు యూనియన్‌కు ఎదురుదెబ్బ!
- పదేళ్ల తర్వాత జరిగిన ఎన్నికల్లో 98% పోలింగ్
- 8 రీజియన్ల ఓట్ల లెక్కింపు పూర్తి
- 5 రీజియన్లలో ఈయూ కూటమి విజయం
- 3 రీజియన్లలో తెలంగాణ మజ్దూర్ యూనియన్ గెలుపు
- గ్రేటర్‌లో 26 యూనిట్లకు 3 చోట్లే కాంగ్రెస్ మద్దతు యూనియన్ విజయం
- ఎన్నికల సరళిపై సీఎం రేవంత్, పీసీసీ చీఫ్ సమీక్ష
- ఈ నెల 17న అధికారిక ఫలితాలు వెల్లడి



2లో..

## ఖమ్మం నగర అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట మధురానగర్‌లో సీసీ రోడ్లు, డ్రెయిన్ల ప్రారంభం

- 9, 12, 13, 14వ డివిజన్లలో అభివృద్ధి పనులు
- ప్రతి డివిజన్‌లో మౌలిక సదుపాయాల కల్పన
- నగర పరిశుభ్రతకు ప్రజల భాగస్వామ్యం కీలకం
- కులమత భేదాలు లేకుండా ఐక్యంగా జీవించాలి: తుమ్మల

ఖమ్మం:
ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 9,12,13,14వ డివిజన్ల పరిధిలోని మధురానగర్‌లో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు, సీసీ డ్రెయిన్లను ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ నగర అభివృద్ధి, ప్రజల ఐక్యతపై కీలక వ్యాఖ్యలు చేశారు.

35 మంది అంతర్రాష్ట్ర

## నిందితుల అరెస్ట్




2లో

- 9 రాష్ట్రాల్లో ప్రత్యేక ఆపరేషన్లు
- సెప్టెంబర్‌లో 83 ఎఫ్ఐఆర్‌లు నమోదు
- బాధితులకు రూ.88.48 లక్షలు రీఫండ్
- 38 కేసుల్లో రూ.17.34 కోట్ల మేర మోసాలు
- డిజిటల్ అరెస్ట్ పేరుతో మహిళకు రూ.6.60 లక్షల టోకరా
- 1,457 ప్రొఫైల్స్, 2,603 పెయిడ్ ప్రకటనలు నిలిపివేత

## తెలంగాణ కాంగ్రెస్ నేతలకు హైకమాండ్ పిలుపు



హైదరాబాద్:
తెలంగాణ కాంగ్రెస్ ముఖ్య నేతలంతా ఢిల్లీ రావాలంటూ హైకమాండ్ ఆదేశించింది. రేపు(ఆదివారం, అక్టోబర్ 11వ తేదీ) రాత్రికి ఢిల్లీ చేరుకోవాలని స్పష్టం చేసింంది. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, సీనియర్ నేతలు ఢిల్లీకి రావాలని సూచించింది. ఈ మేరకు తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌కు ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ సమాచారం అందించారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నేతలకు మహేష్ కుమార్ గౌడ్ ఫోన్లు చేసి విషయాన్ని చేరవేస్తున్నారు. రేపు ఢిల్లీ వెళ్లడానికి సూచించిన కాంగ్రెస్ ముఖ్య నేతలంతా సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు.

## రేడియల్ రోడ్-2 టెండర్లలో రూ.3,296 కోట్ల అక్రమాలంటూ కేటీఆర్ ఆరోపణ

- రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ
- టెండర్లపై సమగ్ర విచారణకు డిమాండ్
- రూ.600 కోట్ల నష్టంపై ప్రశ్నలు
- కాగ్ ఆడిట్, శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్
- గజ్వేల్ ఎంఆర్ఓపై చర్యలకు కోరిన కేటీఆర్




2లో

హైదరాబాద్:
రేడియల్ రోడ్-2 టెండర్లలో 3,296 కోట్ల కుంభకోణం జరిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఈ అంశమై (శనివారం) సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

- మూగ, చెవిటి దంపతుల బిడ్డకు అండగా నిలిచి.. మెరుగైన వైద్యం అందేలా చర్యలు
- మరో 2 లక్షల ఆర్థికసాయం..



2లో..

స్వయంగా వైద్యులతో మాట్లాడి శస్త్రచికిత్స చేయించిన మంత్రి

- చిన్నారి భవిష్యత్తులో విద్యా బాధ్యతలూ తనవేనని భరోసా

# 9 రాష్ట్రాల్లో హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసుల భారీ ఆపరేషన్!

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ నగర సైబర్ క్రైమ్ పోలీసులు 2026 సెప్టెంబర్‌లో నమోదైన పలు నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (ఎన్‌సీఆర్‌పీ) ఫిర్యాదులపై స్పందించి మొత్తం 83 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. దేశవ్యాప్తంగా 9 రాష్ట్రాల్లో ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహించి 23 కేసులకు సంబంధించి 35 మంది అంతర్రాష్ట్ర నిందితులను అరెస్ట్ చేశారు. ఇందులో తెలంగాణ నుంచి 10, ఏపీ నుంచి 9, మహారాష్ట్ర నుంచి 6, కేరళ, యూపీల నుంచి ముగ్గురు చొప్పున ఉండగా, బిహార్, హర్యానా, రాజస్థాన్, పంజాబ్‌ల నుంచి ఒక్కొక్కరు ఉన్నారు. నిందితుల బ్యాంక్ ఖాతాల్లో నిలిపివేసిన మొత్తం రూ. 88,48,134 రూపాయలను బాధితులకు అందించారు.

నిందితుల నేరాల స్వభావాన్ని పరిశీలిస్తే.. సోషల్ మీడియా నేరాల్లో 9 మంది, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్‌లో 7, డిజిటల్ అరెస్ట్ కేసుల్లో 6, ట్రేడింగ్ మోసాల్లో 5 మందితో పాటు ప్రకటనలు, గుర్తింపు చౌర్యం, జాబ్ ఫ్రాడ్ తదితర మోసాలకు పాల్పడిన వారు ఉన్నారు. ఈ నెలలో మొత్తం 38 మోసపూరిత కేసుల్లో బాధితులు ?17.34 కోట్ల మేర నష్టపోగా, పోలీసులు రూ. 88.48 లక్షలను వెనక్కి ఇప్పించారు. మరోవైపు జోనల్ సైబర్ సెల్స్ పరిధిలో 381 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి 11 మందిని అరెస్ట్ చేయడంతో పాటు రూ. 67.54 లక్షలను బాధితులకు రీఫండ్ చేయించారు. ప్రధానంగా మధురానగర్‌కు చెందిన ఓ మహిళను డిజిటల్ అరెస్ట్ పేరుతో బెదిరించి రూ. 6.60 లక్షలు కాజేసిన పూణే నిందితుడు శుభమ్ మోహన్ లొండేను పోలీసులు అరెస్ట్ చేశారు.

సైబర్ పెట్రోల్ విభాగం డిజిటల్ నిఘా ద్వారా మైనర్లను అసభ్యకరంగా చూపుతూ మానిటైజేషన్ పొందుతున్న 140 సోషల్ మీడియా ఖాతాలను, పాత నాణాలు, బెట్టింగ్ పేరిట నడుస్తున్న పేజీలను గుర్తించి తొలగించేలా చర్యలు తీసుకుంది. అలాగే ఆన్‌లైన్ గేమింగ్, అక్రమ బెట్టింగ్, నకిలీ ఇన్వెస్ట్‌మెంట్ సైట్లను ప్రచారం చేస్తున్న 1,457 ప్రొఫైల్స్, 2,603 పెయిడ్ ప్రకటనలను నిలిపివేసి 9 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. గణేష్ నిమజ్జనం వేళ సోషల్ మీడియాలో న్యూసెన్స్ సృష్టించిన వారిపై 6 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. అటు 'సి-మిత్ర' విభాగం ద్వారా 1,928 కాల్స్ చేసి బాధితులకు అండగా నిలవడమే కాకుండా 307 జీరో ఎఫ్ఐఆర్‌లను నమోదు చేశారు. కేంద్ర హోంశాఖ, I4C ఆధ్వర్యంలోని 'మనీ రిస్టోరేషన్ మోడ్యూల్' (MRM), 'గ్రీవెన్స్ రెడ్రెసల్ మెకానిజం' (GRM) పోర్టళ్ల ద్వారా నిధుల రికవరీ, ఖాతాల పునరుద్ధరణ ప్రక్రియను వేగవంతం చేస్తున్నారు.

ఈ సందర్భంగా నగర అదనపు పోలీస్ కమిషనర్ (క్రైమ్స్ & సిట్) ఎమ్ శ్రీనివాసులు, ఐపీఎస్ ప్రజలకు పలు కీలక హెచ్చరికలు జారీ చేశారు. ప్రభుత్వ ఉన్నతాధికారుల పేరిట వచ్చే నకిలీ సందేశాలు, అధిక లాభాలు ఆశజూపే టెలిగ్రామ్/వాట్సాప్ ఇన్వెస్ట్‌మెంట్ గ్రూపులు, అనుమానాస్పద ఏపీకే ఫైళ్లు, హనీ ట్రాప్/సెక్స్‌టార్షన్ వలల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దేశ చట్టంలో 'డిజిటల్ అరెస్ట్' అనే విధానమే లేదని, సీబీఐ, ఈడీ, పోలీసు, నార్కోటిక్స్ లేదా ఫెడెక్స్ పేరిట వచ్చే బెదిరింపు వీడియో కాల్స్‌ను నమ్మి భయపడవద్దని తెలిపారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే తక్షణమే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు లేదా www.cyber-crime.gov.in పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు.

# కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ.. ఆర్టీసీ ఎన్నికల్లో ఓటమి!

మొదటిపేజీ తరువాయి

తెలంగాణలో ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. పదేళ్ల తర్వాత ఎన్నికలు జరగడంతో కార్మిక సంఘాలు అధికారంలోకి వచ్చేందుకు విస్తృత ప్రచారాలు నిర్వహించాయి. ఆర్టీసీ గుర్తింపు ఎన్నికల్లో ఏఐటీయూసీ అనుబంధ ఈయూ కూటమి విజయం దిశగా దూసుకెళ్తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతు అందించిన తెలంగాణ వర్కర్స్ యూనియన్‌కు కార్మికులు గట్టి షాక్ ఇవ్వడం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

తెలంగాణలో దశాబ్ద కాలం తర్వాత జరిగిన ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నిక తుది ఘట్టానికి చేరింది. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఎన్నికల్లో 98 శాతం పోలింగ్ నమోదైంది. బరిలోకి దిగిన మూడు కూటముల్లో ఎంప్లాయిస్ యూనియన్ కూటమి విజయం దిశగా దూసుకెళ్తోంది. మొత్తం 11 రీజియన్లలో ఎనిమిదింటిలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తైంది. ఇందులో 5 రీజియన్లలో ఈయూ కూటమి, 3 రీజియన్లలో తెలంగాణ మజ్దూర్ యూనియన్ విజయం సాధించాయి. ఎన్నికల ఫలితాలు ఈయూ కూటమికే అనుకూలంగా ఉండడంతో తమ గెలుపు ఖాయమని ఈయూ కూటమి ధీమా వ్యక్తం చేస్తోంది. కాగా, దూర ప్రాంత సర్వీసులకు డ్యూటీకి వెళ్లిన సిబ్బంది 14, 15 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ల ద్వారా ఓటు వేయనున్నారు. ఆ సంఖ్య వందలలోనే ఉంటుందని, ఫలితాలపై ప్రభావం చూపదని ఈయూ తెలిపింది. ఈ నెల 17న ఫలితాలు అధికారికంగా వెలువడనున్నాయి.

ఇదిలా ఉండగా.. ఆర్టీసీ కార్మిక సంఘం ఎన్నికల్లో ఓటమిపై అధికార కాంగ్రెస్ పార్టీ పోస్టుమార్టం చేపట్టింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఎన్నికల సరళిపై నివేదిక తెప్పించుకున్నట్లు సమాచారం. ఈ క్రమంలో సొంత పార్టీ నేతలే ప్రత్యర్థి యూనియన్‌కు మద్దతు ఇచ్చినట్టు తెలుస్తోంది. కొన్ని జిల్లాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు లైట్ తీసుకోవడం వల్ల ఓడిపోయారని రిపోర్ట్ వచ్చినట్టు సమాచారం. ఖమ్మం, నల్లగొండ మినహా మిగతా జిల్లాల్లో ఎమ్మెల్యేలు, ఇంఛార్జీలు ఎన్నికలను పట్టించుకోలేదని తేలింది. కాగా, ఎన్నికల్లో వార్ వన్ సైడ్ ఉంటుందని భావించిన కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ తగిలింది. ఇక, గ్రేటర్ పరిధిలో 26 యూనిట్లలో కేవలం 3 స్థానాల్లో మాత్రమే విజయం

# హైదరాబాదులో రూ.90కి చేరిన కేజీ బియ్యం.. దసరాకు సెంచరీ కొట్టిద్దా!

దసరా నవరాత్రి ఉత్సవాలు దగ్గర పడుతున్న వేళ సామాన్య మధ్యతరగతి కుటుంబాలకు నిత్యావసరాల ధరల మోత షాకిస్తోంది. రిటైల్ మార్కెట్లలో సన్నబియ్యం ధరలు ఒక్కసారిగా దూసుకెళ్లి కిలో రూ.85 నుంచి రూ.90 వరకు పలుకుతున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే రాబోయే కొన్ని రోజుల్లోనే సన్నబియ్యం ధర కేజీకి రూ.100 మార్కును తాకే అవకాశం ఉందని వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పండగ పూట కిచెన్ బడ్జెట్ తలకిందులు అవుతుండటంతో ఫ్యామిలీస్ తీవ్ర ఆందోళన చెందుతున్నాయి.

గడిచిన 30 నుంచి 45 రోజుల వ్యవధిలోనే 25 కిలోల సన్నబియ్యం బస్తా ధర రూ.300 నుంచి రూ.500 వరకు పెరిగింది. రకం ఆధారంగా చూస్తే.. గతంలో సుమారు రూ.1,500 ఉన్న 25 కిలోల ముడి బియ్యం బస్తా ప్రస్తుతం రూ.1,900 వరకు అమ్ముతున్నారు. అలాగే రూ.1,600 పలికిన స్టీమ్ రైస్ బస్తా ఇప్పుడు రూ.2,100కి చేరింది. ఇది కేవలం ఆరంభం మాత్రమేనని.. రాబోయే రోజుల్లో ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు అంటున్నారు.

కొద్ది నెలల క్రితం వరకు రైస్ మిల్లుల సూపర్‌వైజర్లు నేరుగా వ్యాపారులకు ఫోన్ చేసి ఆర్డర్లు కోరేవారు. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా తలకిందులైంది. డిమాండ్ విపరీతంగా పెరగడంతో మిల్లుల నుంచి సరుకు సరఫరాలో తీవ్ర జాప్యం జరుగుతోందని వ్యాపారులు వాపోతున్నారు. ముఖ్యంగా తెలంగాణలోని నిజామాబాద్, నల్గొండ, ఖమ్మం తదితర ఉమ్మడి జిల్లాల్లో పండించే సన్నబియ్యానికి ఇతర రాష్ట్రాల్లో భారీ డిమాండ్ ఉండటంతో పక్క రాష్ట్రాల బ్రోకర్లు లారీల కొద్దీ స్టాక్ అడ్వాన్సులు చెల్లించి బుక్కింగ్ చేసుకుంటున్నారు. ముఖ్యంగా కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల వ్యాపారులు తెలంగాణలోని రైతుల నుంచి నేరుగా ధాన్యం కొనుగోలు చేయడానికి పోటీ పడుతున్నారు. పొరుగు రాష్ట్రాల వ్యాపారులు పెద్దఎత్తున ప్రొక్యూర్మెంట్ ప్రారంభించడం వల్ల స్థానిక మార్కెట్లకు రావలసిన బియ్యం సరఫరా తగ్గిపోయింది. దీనికి తోడు ఈ వానాకాలం సీజన్‌లో సాగు విస్తీర్ణం భారీగా తగ్గడం ధరల పెరుగుదలకు మరో ప్రధాన కారణమైంది. గత ఏడాది వానాకాలంలో దాదాపు 92 లక్షల ఎకరాల్లో వరి సాగు జరుగగా.. ఈ ఏడాది ఆ విస్తీర్ణం 78.23 లక్షల ఎకరాలకు పడిపోయింది.

ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కూడా భారీగా సన్నబియ్యం నిల్వలను తన వద్దే ఉంచుకుంటోంది. ఈ పరిణామాల మధ్య దసరా, దీపావళి పండుగల సీజన్‌లో ధరలు మరింత భగ్గుమనే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. బియ్యం ధరలు ఈ విధంగా అకస్మాత్తుగా పెరగడంపై ఆందోళన వ్యక్తమవుతున్నప్పటికీ.. రాబోయే రోజుల్లో ధరలు స్థిరపడతాయని రైస్ మిల్లర్ల సంఘం ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

కొత్త వానాకాలం సీజన్ ధాన్యం మార్కెట్లకు వస్తే ధరలు కొంతవరకు అదుపులోకి వస్తాయని మిల్లర్లు చెబుతున్నారు. అయితే ఎల్ నినో ప్రభావం కారణంగా యాసంగి సీజన్ వరి సాగు, ఉత్పత్తి ఏ విధంగా ఉంటుందో ఇప్పుడే కచ్చితంగా చెప్పలేమని వారు అంటున్నారు. మొత్తంగా చూస్తే బియ్యం ధరల పరిస్థితి రాబోయే సీజన్‌లో మార్కెట్లకు వచ్చే ధాన్యం నిల్వలపైనే ఆధారపడి ఉంటుందని స్పష్టమవుతోంది.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

కష్టాల్లో ఉన్నవారికి నేనున్నానంటూ భరోసా ఇవ్వడమే కాదు.. ఇచ్చిన మాటను నిలబెట్టుకుని ఆ కుటుంబంలో ఆశలు నింపడమే నిజమైన మానవత్వం. రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మరోసారి తన మానవతా హృదయాన్ని చాటుకున్నారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ఓ నిరుపేద కుటుంబానికి అండగా నిలిచి, వారి చిన్నారికి మెరుగైన వైద్యం అందేలా స్వయంగా చొరవ తీసుకున్నారు.

**రెండు రోజుల క్రితం వచ్చిన కుటుంబానికి తక్షణ సాయం..**

ఉమ్మడి నల్గొండ జిల్లాలోని పనిగిరి గ్రామానికి చెందిన జంపాల మహేష్‌కుమార్, రజిత దంపతులిద్దరూ వినికిడి, మాటల సమస్యలతో బాధపడుతున్నారు. వారికి జన్మించిన బిడ్డ కూడా అదే సమస్యతో పుట్టడంతో ఆ తల్లిదండ్రులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. చిన్నారికి సరైన వైద్యం అందిస్తే మాట్లాడే అవకాశం ఉందని వైద్యులు చెప్పడంతో ఆ తల్లిదండ్రుల్లో ఆశ చిగురించింది. అయితే, చికిత్సకు లక్షల్లో ఖర్చవుతుందని తెలియడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆ దంపతులు రెండు రోజుల క్రితం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని ఆశ్రయించారు.

వారి ఆవేదనను అర్థం చేసుకున్న మంత్రి వెంటనే స్పందించి రూ.2 లక్షల తక్షణ ఆర్థికసాయం అందించారు. అంతటితో ఆగకుండా, చిన్నారికి మెరుగైన వైద్యం అందించేందుకు వైద్యులతో స్వయంగా మాట్లాడి అవసరమైన చికిత్స చేయిస్తానని ఆ కుటుంబానికి ధైర్యం చెప్పారు.

**ఇచ్చిన మాట ప్రకారం.. చిన్నారికి శస్త్రచికిత్స**

బాధిత కుటుంబానికి ఇచ్చిన హామీ మేరకు మంత్రి చొరవ తీసుకుని హైదరాబాద్‌లోని కొండాపూర్ కిమ్స్ ఆసుపత్రిలో చిన్నారిని చేర్పించి శస్త్రచికిత్స చేయించారు. శస్త్రచికిత్స పూర్తయిన అనంతరం మంత్రి నేడు ఆసుపత్రికి వెళ్లి చిన్నారిని ఆప్యాయంగా పలకరించి,కుటుంబ సభ్యులను పరామర్శించి,మరో 2లక్షలు ఆర్థికసాయం అందజేశారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

శస్త్రచికిత్స అనంతరం స్పీచ్ థెరపీ పూర్తిచేస్తే రానున్న కొన్ని నెలల్లో చిన్నారి మాట్లాడే అవకాశం ఉందని వైద్యులు వివరించారు. తమ బిడ్డకు మెరుగైన వైద్యం అందడంతో పాటు, భవిష్యత్తుపై ఆశలు చిగురించడంతో ఆ కుటుంబ సభ్యులు ఆనందభాష్పాలు పెట్టుకున్నారు. కష్టకాలంలో తమకు అండగా నిలిచి, బిడ్డకు చికిత్స చేయించిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

**బిడ్డ భవిష్యత్తుకూ భరోసా.. విద్యా బాధ్యతలు నావే**

చిన్నారికి వైద్యం అందించడంతోనే తన బాధ్యత ముగిసిపోలేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పష్టం చేశారు. బిడ్డ భవిష్యత్తులో విద్యకు సంబంధించిన పూర్తి బాధ్యతలను తానే తీసుకుంటానని ఆ కుటుంబానికి హామీ ఇచ్చారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా చిన్నారి భవిష్యత్తుకు ఎలాంటి ఆటంకం కలగకుండా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలవడం,ఎంతో భవిష్యత్ ఉన్న ఓ చిన్నారి జీవితంలో కొత్త ఆశలు నింపడం, ఆ బిడ్డ భవిష్యత్తుకు భరోసా కల్పించడం.. ఇవే ప్రజాసేవకు నిజమైన అర్థమని పలువురు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సేవలు కొనియాడుతున్నారు.

## పెళ్లైన నెల రోజులకే వెంటాడిన మృత్యువు.. భర్తతో కలిసి స్కూటీపై వెళ్తుండగా..

హైదరాబాద్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పెళ్లైన నెల రోజులకే రోడ్డు ప్రమాదంలో ఓ యువతి ప్రాణాలు కోల్పోయింది. భర్తతో కలిసి స్కూటీపై వెళ్తుండగా మలక్‌పేట డీ-మార్ట్ సిగ్నల్ వద్ద బండి స్కిడ్ అవ్వడంతో బైక్‌పై ఉన్న యువతి.. పక్కనే వెళ్తున్న ఆర్టీసీ బస్సు చక్రాల కింద పడిపోయింది. బస్సు ఆమెపై నుంచి వెళ్లడంతో తీవ్రంగా గాయపడిన మహిళ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు కేకలు వేయడంతో గమనించిన డ్రైవర్ బస్సు ఆపడంతో.. భర్త ప్రాణాలతో బయటపడ్డారు.

వివరాల్లోకి వెళ్తే.. ఎల్‌బీనగర్‌కు చెందిన లావణ్య (25) తన భర్తతో కలిసి స్కూటీపై ఎల్‌బీనగర్ నుంచి చాదర్‌ఘాట్ వైపు వెళ్తున్నారు. ఈ క్రమంలో మలక్‌పేటలోని డీ-మార్ట్ సిగ్నల్ వద్ద బైక్ అదుపుతప్పడంతో ఇద్దరూ రోడ్డుపై పడిపోయారు.అదే సమయంలో అటుగా వెళ్తున్న ఆర్టీసీ బస్సుపై లావణ్యపై నుంచి వెళ్లిపోవడంతో తీవ్రంగా గాయపడిన లావణ్య స్పాట్‌లోనే ప్రాణాలు కోల్పోయింది.

ఇక స్థానికుల సమాచారంతో వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు పోలీసులు. గాయపడిన వ్యక్తిని హాస్పిటల్‌కు తరలించి.. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి.. ప్రమాదానికి సంబంధించి బస్సును, డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని దర్యాప్తు దర్యాప్తు చేస్తున్నారు. సీసీ కెమెరాలో రికార్డయిన ప్రమాద దృశ్యాల ఆధారంగా ఘటనకు సంబంధించిన వివరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు.

# ఖమ్మం నగర అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట మధురానగర్‌లో సీసీ రోడ్లు, డ్రెయిన్ల ప్రారంభం

మొదటిపేజీ తరువాయి

నగరంలోని కొన్ని ప్రాంతాలకే పరిమితం కాకుండా, ప్రతి డివిజన్‌లోనూ సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం చేపడుతున్నామన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని చెప్పారు. కేవలం ప్రభుత్వ యంత్రాంగంతోనే కాదు.. పౌరుల పూర్తి సహకారం, భాగస్వామ్యం ఉన్నప్పుడే నగరంలో సంపూర్ణ పరిశుభ్రత సాధ్యమవుతుందన్నారు. ఖమ్మం నగరంలో అన్ని మతాలు, కులాలకు చెందిన ప్రజలు ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా కలిసికట్టుగా, ఆనందంగా జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# రేడియల్ రోడ్-2 టెండర్లలో రూ.3,296 కోట్ల అక్రమాలంటూ కేటీఆర్ ఆరోపణ

మొదటిపేజీ తరువాయి

నచ్చిన సంస్థలకే కాంట్రాక్టులు కట్టబెట్టారని తక్కువ ధరకు బిడ్లు వేసిన సంస్థలను పక్కన పెట్టారు. ఐదు పని దినాల్లోనే టెండర్ల ప్రక్రియ ఎలా పూర్తి చేసారని లేఖలో ప్రశ్నించారు

టెండర్లలో రూ.600 కోట్ల నష్టం జరిగిందన్న ఆరోపణలపై విచారణకు డిమాండ్ రేడియల్ రోడ్-1 టెండర్లపైనా అనుమానాలున్నాయని టెండర్లను రద్దు చేసి సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. హెచ్ఎండీఏ, హెచ్‌జీసీఎల్ కాంట్రాక్టులపై కాగ్ ప్రత్యేక ఆడిట్ జరపాలి. రేడియల్ రోడ్ల టెండర్లపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు కేటీఆర్ లేఖలో పేర్కొన్నారు.

అదే విధంగా ఇటీవల గజ్వేల్ వీ=హా రైతుపట్ల వ్యవహరించిన తీరుపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు సమస్యను పరిష్కరించాల్సింది పోయి బాధను ఎగతాళి చేస్తారా? రైతును పురుగుల మందు తాగి చావలేదా అని అడుగుతారా? అన్నదాతల పట్ల ఇంత అమానవీయంగా వ్యవహరిస్తారా? అని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. గజ్వేల్ వీ=హాపై చర్యలు తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# ఫ్లైదుబాయ్ ఘటన.. ఎన్ఐఏ కేసు నమోదు

మొదటిపేజీ తరువాయి

నేరం తీవ్రతను, దాని వెనుక దాగి ఉన్న కుట్రను వెలికితీయాల్సిన అవసరాన్ని పరిగణనలోకి తీసుకుని.. కేంద్ర హోంశాఖ ఆదేశాల మేరకు కేసు నమోదు చేసినట్లు ఎన్ఐఏ అధికారులు తెలిపారు. సెప్టెంబర్ 30న దుబాయ్ నుంచి ఇజ్రాయెల్‌కు బయల్దేరిన విమానం కాక్‌పిట్‌లో స్మిత్ మచ్చర్‌పై కోపైలట్ దాడి చేసిన విషయం తెలిసిందే. ఇప్పటికే సౌదీ అరేబియా, యూఏఈ, ఇజ్రాయెల్‌లు ఈ ఘటనపై ఖ వేర్వేరుగా దర్యాప్తు చేస్తున్నాయి.

# రూ.30 వేలకు మైనర్ బాలిక అమ్మకం.. చిన్న క్లూతో బయటపడ్డ పెద్ద యవ్వారం!




మొదటిపేజీ తరువాయి

**హైదరాబాద్:**

నగరంలో మైనర్ బాలికను అపహరించి, వ్యభిచార గృహానికి తరలించి లైంగిక దోపిడీకి గురిచేశారనే ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. ఈ కేసులో టోలిచౌకి పోలీసులు ఎనిమిది మందిని అరెస్టు చేశారు. బాలికను ఒకరి నుంచి మరొకరికి అప్పగిస్తూ, ఇందుకోసం రూ.30 వేల నగదు చేతులు మారినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. నిందితుల నుంచి ఆరు సెల్‌ఫోన్లు, ఒక ఆటోను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**ఆటోలో బాలికను అపహరించిన దుండగులు!**

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సెప్టెంబర్ 2న షేక్ అతీఫ్ అనే వ్యక్తి మైనర్ బాలికను ఆటోలో టోలిచౌకి నుంచి అత్తాపూర్‌కు తీసుకెళ్లినట్లు ఆరోపణలున్నాయి. అక్కడ సనా, సమ్రీన్ అనే మహిళలకు బాలికను అప్పగించినట్లు కేసు వివరాలు వెల్లడిస్తున్నాయి. అనంతరం అత్తాపూర్‌లో పిల్లర్ నంబర్ 200 సమీపంలోని వ్యభిచార గృహ నిర్వాహకురాలు సబియా బేగంకు బాలికను అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. ఈ వ్యవహారంలో రూ.30 వేల నగదు చేతులు మారినట్లు పోలీసులు దర్యాప్తులో గుర్తించారు. బాలికను బలవంతంగా వ్యభిచారంలోకి నెట్టి, పలువురితో లైంగిక దోపిడీకి గురిచేసినట్లు నిందితులపై కేసులు నమోదయ్యాయి. ఈ వ్యవహారంలో కస్టమర్లకు సహకరించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న మరో ముగ్గురి పాత్రపైనా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

**తప్పించుకుని ఇంటికి చేరిన బాలిక!**

అక్టోబర్ 5వ తేదీన బాలిక అక్కడి నుంచి తప్పించుకుని ఇంటికి చేరింది. జరిగిన విషయాన్ని కుటుంబ సభ్యులకు వివరించడంతో వారు పోలీసులను ఆశ్రయించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు టోలిచౌకి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసులో షేక్ అతీఫ్, సబియా బేగం, మహమ్మద్ హాజీమియా, అఫ్రీన్ అలియాస్ సనా, సమ్రీన్ బేగం, మహమ్మద్ నదీమ్, మహమ్మద్ కైఫుద్దీన్, అలీ బిన్ అక్రమ్‌లను అక్టోబర్ 9న అరెస్టు చేశారు. అనంతరం వారిని కోర్టులో హాజరుపరిచారు. మైనర్ బాలికపై జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఈ నేరంలో ఇతరుల పాత్రపై కూడా పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

# కెనడా మేయర్ బరిలో తెలుగు అమ్మాయి.. బాలీవుడ్ పాటతో ఓట్ల వేట!

కెనడా: విదేశీ గడ్డపై తెలుగు మహిళ రాజకీయంగా మరోసారి వార్తల్లో నిలిచారు. కెనడాలోని మిస్సిస్సాగా నగర మేయర్ పదవికి పోటీ చేస్తున్న దీపికా దామెర్ల తనదైన ప్రచార శైలితో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బాలీవుడ్ పాటను సరదాగా మార్చి పాడుతూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. ప్రస్తుతం ఆమె ప్రచార వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.

**బాలీవుడ్ పాటతో వినూత్న ప్రచారం**

మిస్సిస్సాగా మేయర్ పదవికి పోటీ చేస్తున్న దీపికా దామెర్ల.. ఇటీవల జరిగిన మేయర్ అభ్యర్థుల చర్చ అనంతరం ఓ వీడియోను సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. 'వాడివేడిగా సాగిన మేయర్ డిబేట్ తర్వాత.. కాస్త ఉపశమనం కోసం..' అనే క్యాప్షన్‌తో ఈ వీడియోను షేర్ చేశారు. ఇందులో బాలీవుడ్ సూపర్‌హిట్ పాట 'క్యా హువా తేరా వాదా' స్ఫూర్తితో పదాలను మార్చి పాడారు.

# క్రీడల ప్రోత్సాహానికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం

**ప్రపంచస్థాయి క్రీడా మౌలిక సదుపాయాల కల్పనకు కృషి**

**కొరియా తరహాలో క్రీడాకారులను తీర్చిదిద్దే దిశగా అడుగులు**

**ఐజీపీఎల్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 10:**
తెలంగాణలో క్రీడల అభివృద్ధికి, క్రీడాకారులను ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన క్రీడా మౌలిక సదుపాయాల కల్పనతోపాటు, యువ క్రీడాకారులకు మెరుగైన శిక్షణ, ప్రోత్సాహకాలు అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. హైదరాబాద్‌లో ప్రపంచస్థాయి స్పోర్ట్స్ స్టేడియాన్ని నిర్మించనున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారని గుర్తుచేశారు. హైదరాబాద్ గోల్ఫ్ అసోసియేషన్, ఎన్‌డీటీవీ, ఏఎం గ్రీన్, ఇండియన్ గోల్ఫ్ ప్రీమియర్ లీగ్ (ఐజీపీఎల్) సంయుక్త ఆధ్వర్యంలో గోల్కొండ కోట సమీపంలోని గోల్ఫ్ కోర్స్‌లో నిర్వహించిన ఇండియన్ గోల్ఫ్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఆర్ అండ్ బి మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి శనివారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రంలో క్రీడా రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ప్రపంచ ప్రఖ్యాత ఫుట్‌బాల్ క్రీడాకారుడు మెస్సీని తెలంగాణకు ముఖ్యమంత్రి ఆహ్వానించారని తెలిపారు. మెస్సీ ఫుట్‌బాల్ ఆడటంతో పాటు, హైదరాబాద్‌లో ప్రపంచస్థాయి స్పోర్ట్స్ స్టేడియం నిర్మాణానికి సంబంధించిన ప్రకటన కూడా వెలువడిందని పేర్కొన్నారు. క్రీడలకు అవసరమైన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం ద్వారా రాష్ట్రాన్ని క్రీడా రంగంలో కీలక కేంద్రంగా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ లక్ష్యమని వివరించారు.
ఇటీవల ముఖ్యమంత్రి రాష్ట్రంలో క్రీడలు, ఇతర సంబంధిత కార్యకలాపాల పురోగతిపై సమీక్ష నిర్వహించారని చెప్పారు.



దక్షిణ కొరియా వంటి దేశాల్లోని విశ్వవిద్యాలయాలు క్రీడల్లో వందలాది పతకాలు సాధిస్తున్న తీరును పరిశీలించాలని ఈ సందర్భంగా సూచించారని తెలిపారు. ఒకే విశ్వవిద్యాలయం వంద పతకాలు సాధించడం వెనుక ఉన్న శిక్షణా విధానాలు, క్రీడాకారులకు కల్పిస్తున్న సౌకర్యాలు, ప్రోత్సాహకాలను అధ్యయనం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారని పేర్కొన్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి స్వయంగా దక్షిణ కొరియాలోని సంబంధిత విశ్వవిద్యాలయాన్ని సందర్శించి, వైస్ ఛాన్సలర్‌తోపాటు క్రీడా అధికారులతో చర్చలు జరిపారని వెల్లడించారు. తెలంగాణ విద్యార్థులకు క్రీడా శిక్షణ అందించేందుకు ఆ విశ్వవిద్యాలయంతో అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకోవాలని కోరినట్లు తెలిపారు. అంతర్జాతీయ స్థాయి శిక్షణా విధానాలను అధ్యయనం చేసి, వాటిని రాష్ట్రంలో అమలు చేయాలన్న ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు. గోల్ఫ్ క్రీడ దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందుతోందని ఉప ముఖ్యమంత్రి అన్నారు. హైదరాబాద్ గోల్ఫ్ కోర్స్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందని, గోల్కొండ కోట వంటి చారిత్రక ప్రాంతానికి సమీపంలో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ నగరానికి మరింత ప్రాచుర్యం తీసుకువస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో కొనసాగుతున్న గోల్ఫ్ కోర్స్‌ను క్రీడలు, పర్యాటక రంగాల అభివృద్ధికి ఉపయోగపడే ముఖ్యమైన ప్రాజెక్టుగా అభివర్ణించారు. క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధితోపాటు పర్యాటక రంగానికి కూడా ప్రోత్సాహం అందిస్తామని చెప్పారు. హైదరాబాద్ గోల్ఫ్ కోర్స్‌తోపాటు రాష్ట్రంలోని ఇతర క్రీడా వేదికలకు అవసరమైన సహకారాన్ని భవిష్యత్తులోనూ అందిస్తామని భరోసా ఇచ్చారు.

**విజేతలకు అభినందనలు**

ఐజీపీఎల్ టోర్నమెంట్‌లో పతకాలు, విజయాలు సాధించిన క్రీడాకారులను భట్టి విక్రమార్క ప్రత్యేకంగా అభినందించారు. ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుంచి ఈ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో వారు మరిన్ని విజయాలు సాధించి, తమ ప్రతిభతో దేశానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి హాజరుకావాలని ఎన్‌డీటీవీ ప్రతినిధులు, తన మిత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఫహీమ్ ఖురేషి, భాస్కర్ రెడ్డి,
ప్రత్యేకంగా ఆహ్వానించారని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఖమ్మం నుంచి హైదరాబాద్‌కు రావడానికి ఐదు నుంచి ఐదున్నర గంటల సమయం పడుతుందని, అయినప్పటికీ ఈ కార్యక్రమ ప్రాధాన్యాన్ని గుర్తించి తన ఇతర కార్యక్రమాలను రద్దు చేసుకుని వచ్చానని చెప్పారు. క్రీడాకారులను ప్రోత్సహించే ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని జరగాలని ఆకాంక్షించారు. అనంతరం విజేతలకు ట్రోఫీలను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అందజేశారు

# వికసిత్ భారత్ లక్ష్యంగా ఫలితాల ఆధారిత సీఎస్ఆర్‌కు పిలుపు

**చట్టబద్ధ బాధ్యతగానే కాకుండా దేశాభివృద్ధికి వ్యూహాత్మక సాధనంగా చూడాలి: అజిత్ సేథ్**

**న్యూ ఢిల్లీ, అక్టోబర్ 10 (ట్రైనెట్ న్యూస్) :**
కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కార్యక్రమాల్లో పటిష్ఠమైన పాలన, భాగస్వామ్య సంస్థల సమన్వయం, కొలవగల అభివృద్ధి ఫలితాలకు ప్రాధాన్యం ఇవ్వాలన్న పిలుపుతో మూడో జాతీయ సీఎస్ఆర్ సదస్సు, ప్రదర్శన--2026 ముగిసింది. కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ (ఐఐసీఏ) న్యూ ఢిల్లీలోని ది అశోక్‌లో ఈ రెండు రోజుల సదస్సును నిర్వహించింది.
ఐఐసీఏ స్కూల్ ఆఫ్ బిజినెస్ ఎన్విరాన్‌మెంట్ ఆధ్వర్యంలో 'వికసిత్ భారత్ కోసం సీఎస్ఆర్ స్ఫూర్తిని పునర్నిర్వచించడం: నిబంధనల అనుసరణ నుంచి నిబద్ధత వైపు' అనే ఇతివృత్తంతో సదస్సు జరిగింది. ముగింపు సమావేశంలో కేంద్ర ప్రభుత్వ మాజీ కేబినెట్ కార్యదర్శి అజిత్ సేథ్, ఐఐసీఏ డైరెక్టర్ జనరల్, సీఈఓ జ్ఞానేశ్వర్ కుమార్ సింగ్, స్కూల్ ఆఫ్ బిజినెస్ ఎన్విరాన్‌మెంట్ అధిపతి ప్రొఫెసర్ గరిమా దధిచ్ పాల్గొన్నారు.ముగింపు ప్రసంగంలో అజిత్ సేథ్ మాట్లాడుతూ, సీఎస్ఆర్ విజయాన్ని ఖర్చు చేసిన నిధుల పరిమాణంతో మాత్రమే అంచనా వేయకూడదన్నారు. ప్రజల జీవితాల్లో, దేశాభివృద్ధిలో ఆ కార్యక్రమాలు తీసుకొచ్చిన మార్పే వాటి విజయానికి ప్రమాణం కావాలని స్పష్టం చేశారు. అభివృద్ధి వ్యయానికి సీఎస్ఆర్ ఒక ముఖ్యమైన వనరుగా ఎదిగిందని పేర్కొన్నారు. సీఎస్ఆర్ బాధ్యతను కంపెనీల బోర్డులకు అప్పగించడం ద్వారా కార్పొరేట్ పాలన, బాధ్యతాయుత వ్యవహారశైలిలో దానిని భాగస్వామ్యం చేశారని వివరించారు.నామమాత్రపు కార్యక్రమాలకు పరిమితం




కాకుండా, సమర్థంగా పనిచేస్తున్న ప్రాజెక్టులను విస్తరించాలని సూచించారు. సీఎస్ఆర్ నిధుల వ్యయంలో ప్రాంతీయ అసమానతలను తగ్గించి, తగిన సేవలు అందని జిల్లాలపై మరింత దృష్టి సారించాలన్నారు. సాంకేతికత ద్వారా కార్యక్రమాల సమాచారం, పర్యవేక్షణ, జవాబుదారీతనాన్ని మెరుగుపరచవచ్చని, అయితే క్షేత్రస్థాయి అవగాహనకు, పరిపాలనా విచక్షణకు అది ప్రత్యామ్నాయం కాలేదని పేర్కొన్నారు.కంపెనీలు సీఎస్ఆర్‌ను కేవలం చట్టబద్ధ బాధ్యతగా కాకుండా భారతదేశ అభివృద్ధికి వ్యూహాత్మక సాధనంగా చూడాలని అజిత్ సేథ్ పిలుపునిచ్చారు. భాగస్వాముల మధ్య సమన్వయం, సమ్మిళిత--సుస్థిర ఫలితాలపై నిరంతర దృష్టి వికసిత్ భారత్--2047 లక్ష్య సాధనకు తోడ్పడతాయని తెలిపారు.అనంతరం ఆయన 'సీఎస్ఆర్ ఉత్తమ పద్ధతుల సంకలనం--2025'ను విడుదల చేశారు. ఎన్‌సీసీఎస్ఆర్--2025లో ప్రదర్శనకారులు పరిచయం చేసిన విధానాలను ఈ సంకలనంలో పొందుపరిచారు. అమలు అనుభవాలను నమోదు చేసి, ఇతర ప్రాంతాల్లోనూ అనుసరించగల సీఎస్ఆర్ పద్ధతులను విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావడం దీని ఉద్దేశం.ఐఐసీఏ డైరెక్టర్ జనరల్, సీఈఓ జ్ఞానేశ్వర్ కుమార్ సింగ్ మాట్లాడుతూ, దేశంలోని సీఎస్ఆర్ వ్యవస్థ విస్తృతి, పరిణతిని సదస్సు చర్చలు ప్రతిబింబించాయన్నారు. కంపెనీల బోర్డుల పాలన, రంగాలవారీ సీఎస్ఆర్ విధానాలు, సాంకేతికత, కృత్రిమ మేధ, సీఎస్ఆర్ ఎక్స్ఛేంజ్ ద్వారా సమన్వయం, మహిళల ఆర్థిక సాధికారత, ప్రాంతాలవారీ నిధుల పంపిణీ, నైపుణ్యాలు, ఉపాధి, సామాజిక ఫలితాల అంచనా వంటి అంశాలను పరిశీలించినట్లు తెలిపారు.ప్రొఫెసర్ గరిమా దధిచ్ సదస్సులో వెల్లడైన ప్రధాన ఫలితాలను వివరించారు. పాల్గొన్న మంత్రిత్వ శాఖలు, ప్రభుత్వ--ప్రైవేటు సంస్థలు, అంతర్జాతీయ సంస్థలు, విద్యాసంస్థలు, పౌర సమాజ సంస్థలు, ప్రదర్శనకారులు, ప్రతినిధుల సహకారాన్ని అభినందించారు.అంతకుముందు 'ఏఐ, సాంకేతికత ద్వారా సీఎస్ఆర్‌లో పరివర్తన' అంశంపై ఉన్నతస్థాయి ప్యానెల్ చర్చ జరిగింది. సీఎస్ఆర్ కార్యక్రమాల ప్రణాళిక, అమలు, పర్యవేక్షణ, ఫలితాల అంచనాలో కృత్రిమ మేధ, డిజిటల్ సాధనాలు, సమాచార వ్యవస్థల వినియోగాన్ని పరిశీలించారు. సాంకేతికతను అభివృద్ధి లక్ష్యాలు, జవాబుదారీతనం, కొలవగల సామాజిక ఫలితాలతో అనుసంధానించాలని చర్చించారు.ఈ ప్యానెల్‌లో ఎస్‌బీఐ ఫౌండేషన్, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌సీఎల్ ఫౌండేషన్, ఇండిగో, గివ్, అమృత విశ్వవిద్యాపీఠం ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశం ప్రారంభంలో జాతీయ సీఎస్ఆర్ ప్రదర్శన--2024లో ప్రదర్శించిన ఉత్తమ కార్యక్రమాల సంకలనాన్ని కూడా విడుదల చేశారు. సమర్థమైన విధానాల ప్రచారం, సంస్థాగత అభ్యసనం, ఇతర ప్రాంతాల్లో వాటి అమలుకు తోడ్పడేలా ఈ సంకలనాన్ని రూపొందించారు.

# భారత ఆవిష్కరణలను వాణిజ్య ఉత్పత్తులుగా మార్చేందుకు పరిశ్రమలు ముందుకు రావాలి

**2047 లక్ష్యాల సాధనకు ప్రభుత్వ--ప్రైవేటు భాగస్వామ్యం కీలకం: డాక్టర్ జితేంద్ర సింగ్**

**న్యూ ఢిల్లీ, అక్టోబర్ 10 (ట్రైనెట్ న్యూస్) :**
శాస్త్రీయ పరిశోధనలను వాణిజ్యపరంగా ఉపయోగపడే ఉత్పత్తులు, వ్యాపారాలుగా మార్చేందుకు పరిశ్రమలు మరింత చురుకుగా ముందుకు రావాలని కేంద్ర శాస్త్ర, సాంకేతిక, భూ విజ్ఞాన శాఖల సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత) డాక్టర్ జితేంద్ర సింగ్ పిలుపునిచ్చారు. 2047 జాతీయ లక్ష్యాలను సాధించేందుకు, వ్యూహాత్మక రంగాల్లో దేశ స్వతంత్ర సామర్థ్యాన్ని బలోపేతం చేసేందుకు ఆవిష్కరణలను వేగవంతం చేసి, సాంకేతిక సామర్థ్యాలను విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు.న్యూ ఢిల్లీలో శనివారం జరిగిన పీహెచ్‌డీ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (పీహెచ్‌డీసీసీఐ) 121వ వార్షిక సమావేశంలో ఆయన ప్రసంగించారు. భారత వృద్ధి, ఆవిష్కరణల ప్రాధాన్యాలపై చర్చించేందుకు పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు, ఇతర భాగస్వాములు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ప్రభుత్వం, పరిశ్రమలు, విద్యాసంస్థలు, పరిశోధనా సంస్థలు, స్టార్టప్‌లు కలిసి పనిచేయాలని మంత్రి సూచించారు. శాస్త్రీయ సామర్థ్యాలను స్వదేశీ సాంకేతికతలుగా, వాణిజ్యపరంగా నిలదొక్కుకునే వ్యాపారాలుగా, ప్రపంచస్థాయిలో పోటీపడగల పరిష్కారాలుగా మార్చాలని పేర్కొన్నారు.ఇతర దేశాల్లో అభివృద్ధి చేసిన సాంకేతికతలను వినియోగించుకునే దశను దాటి, ప్రపంచ అవసరాలకు ఉపయోగపడే స్వదేశీ పరిష్కారాలను రూపొందించే దిశగా భారత్ ముందుకు సాగాలన్నారు. విధాన సంస్కరణల అనంతరం అంతరిక్ష రంగం విస్తరించడం, వ్యూహాత్మక సాంకేతిక రంగాల్లో ప్రైవేటు భాగస్వామ్యం పెరగడం ఇందుకు ఉదాహరణలని చెప్పారు. అనుకూల విధానాలు, పారిశ్రామిక చొరవ శాస్త్రీయ సామర్థ్యాలకు తోడైతే కొత్త అవకాశాలు ఏర్పడతాయన్నారు.జాతీయ క్వాంటం మిషన్ పురోగతిని ప్రస్తావిస్తూ, ఎనిమిదేళ్లలో 2,000 కిలోమీటర్ల మేర క్వాంటం భద్రతతో కూడిన సమాచార ప్రసార వ్యవస్థను




సాధించాలని లక్ష్యంగా పెట్టుకోగా, మూడేళ్లలోనే 1,000 కిలోమీటర్ల మైలురాయిని చేరుకున్నట్లు తెలిపారు. క్వాంటం కమ్యూనికేషన్‌కు వ్యూహాత్మకంగా, భద్రతాపరంగా ఎంతో ప్రాధాన్యం ఉందని పేర్కొన్నారు. అత్యాధునిక సాంకేతిక రంగాల్లో దేశీయ సామర్థ్యాలను అభివృద్ధి చేయాలన్నారు.భారత జీవ ఆర్థిక వ్యవస్థ 2014లో సుమారు 10 బిలియన్ అమెరికన్ డాలర్ల స్థాయి నుంచి ప్రస్తుతం దాదాపు 196 బిలియన్ డాలర్లకు పెరిగిందని మంత్రి తెలిపారు. 2030 నాటికి దీనిని 300 బిలియన్ డాలర్లకు తీసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. బయోటెక్నాలజీ స్టార్టప్‌ల విస్తరణ జీవశాస్త్రాలు, అధునాతన పరిశోధనల్లో ఏర్పడుతున్న అవకాశాలకు నిదర్శనమన్నారు. శాస్త్రీయ ఆవిష్కరణలు కొత్త వ్యాపారాలను సృష్టించడంతోపాటు దేశీయ సామర్థ్యాలను, ఆర్థిక విలువను పెంచగలవని వివరించారు.పరిశోధనా ప్రాజెక్టుల ప్రారంభ దశ నుంచే పరిశ్రమల భాగస్వామ్యం ఉండాలని జితేంద్ర సింగ్ సూచించారు. దీనివల్ల శాస్త్రవేత్తలు మార్కెట్ అవసరాలను అర్థం చేసుకుని, సాంకేతిక అవసరాలను గుర్తించి, వాణిజ్య వినియోగానికి స్పష్టమైన మార్గం ఉన్న పరిష్కారాలను రూపొందించగలరన్నారు. పరిశోధకులను వ్యాపార సంస్థలతో అనుసంధానించడం, పెట్టుబడులకు తోడ్పడటం, భాగస్వామ్యాలను నిర్మించడంలో పీహెచ్‌డీసీసీఐ వంటి పారిశ్రామిక సంఘాలు కీలక పాత్ర పోషించగలవని చెప్పారు. ప్రయోగశాలల్లోని ఆవిష్కరణలను నమూనాలుగా, అనంతరం మార్కెట్‌కు సిద్ధమైన ఉత్పత్తులుగా మార్చేందుకు ఈ సహకారం అవసరమన్నారు.ప్రభుత్వ పరిశోధన, అభివృద్ధి, ఆవిష్కరణల (ఆర్‌డీఐ) కార్యక్రమాన్ని ప్రస్తావిస్తూ, శాస్త్రీయ పరిశోధన ఫలితాలను వాణిజ్య వినియోగంలోకి వేగంగా తీసుకురావడానికి ప్రైవేటు రంగం పరిశోధన--అభివృద్ధిలో మరింత భాగస్వామ్యం కావాలన్నారు. శాస్త్రీయ ప్రతిభ సుస్థిర వ్యాపారాలకు, అంతర్జాతీయంగా పోటీపడగల ఉత్పత్తులకు దారితీసే వ్యవస్థను నిర్మించాలని పరిశ్రమలను కోరారు.కృత్రిమ మేధ, డేటా మౌలిక సదుపాయాలు, అధునాతన తయారీ రంగాల్లో భారత లక్ష్యాల సాధనకు స్వదేశీ సాంకేతికతలు, నమ్మకమైన ఇంధన సరఫరా కీలకమని మంత్రి పేర్కొన్నారు. వ్యూహాత్మక, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాల్లో దేశీయ సామర్థ్యాలతోపాటు పరిశ్రమలు, శాస్త్రీయ సంస్థల మధ్య బలమైన సహకారం సాంకేతిక స్వావలంబనకు అవసరమన్నారు.
కొత్త ఆలోచనలు, వేగవంతమైన అమలు, విజయవంతమైన ఆవిష్కరణలను విస్తరించే సామర్థ్యంపైనే భారత్ తదుపరి పురోగతి ఆధారపడి ఉంటుందని జితేంద్ర సింగ్ తెలిపారు. ప్రభుత్వం, పరిశ్రమలు, విద్యాసంస్థలు, స్టార్టప్‌ల మధ్య పటిష్ఠ భాగస్వామ్యాలు ఆవిష్కరణల వాణిజ్యీకరణను వేగవంతం చేసి, 2047 లక్ష్యాలకు అవసరమైన సాంకేతిక సామర్థ్యాలను నిర్మించేందుకు దోహదపడతాయని చెప్పారు.

# యువ సంగం ద్వారా అస్సాం సాంస్కృతిక వారసత్వాన్ని తెలుసుకున్న తెలంగాణ బృందం

**అస్సాం గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్యతో యువ ప్రతినిధుల ముఖాముఖి**



**న్యూ ఢిల్లీ, అక్టోబర్ 10 (ట్రైనెట్ న్యూస్) :**
'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' కార్యక్రమంలో భాగంగా కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఉన్నత విద్యా విభాగం నిర్వహిస్తున్న యువ సంగం ఏడో విడతలో తెలంగాణ యువ ప్రతినిధుల బృందం అస్సాం సమృద్ధమైన సాంస్కృతిక వారసత్వం, సంప్రదాయాలను తెలుసుకుంది.భారత యువత మధ్య సాంస్కృతిక, భావోద్వేగ బంధాలను బలోపేతం చేయడం ఈ కార్యక్రమం లక్ష్యం. జంటలుగా అనుసంధానించిన 20 రాష్ట్రాలు, ఉన్నత విద్యాసంస్థల ద్వారా నిర్వహించే పరస్పర సందర్శనల్లో యువత వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల వారసత్వం, సంప్రదాయాలు, విద్యారంగ పరిస్థితులు, అభివృద్ధి విజయాలను తెలుసుకుంటారు.కర్ణాటక కేంద్రీయ విశ్వవిద్యాలయం నేతృత్వంలోని తెలంగాణ బృందం అక్టోబర్ 4న గువాహటికి చేరుకుంది. బృందానికి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) గువాహటి ఘన స్వాగతం పలికింది.అక్టోబర్ 5న యువ ప్రతినిధులు యోగా సాధనతో తమ రోజును ప్రారంభించారు. ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, సానుకూల దృక్పథాన్ని పెంపొందించే ఈ కార్యక్రమం ద్వారా భారతీయ సంప్రదాయ విజ్ఞానం, సాంస్కృతిక వారసత్వంలోని ముఖ్యమైన అంశాన్ని అనుభవించే అవకాశం లభించింది.అదే రోజు బృందం అస్సాం గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్యతో ముఖాముఖి చర్చలో పాల్గొంది. అస్సాం వారసత్వం, సంప్రదాయాలు, సాంస్కృతిక ప్రాధాన్యంపై యువ ప్రతినిధులు అవగాహన పొందారు. దేశవ్యాప్తంగా యువత మధ్య సంబంధాలను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ఈ సమావేశం చాటింది.భారతదేశ వైవిధ్యాన్ని అనుభవించడం, సొంత రాష్ట్రానికి వెలుపల ఉన్న సమాజాలతో మమేకం కావడం, దేశ ఉమ్మడి సాంస్కృతిక వారసత్వంపై అవగాహన పెంపొందించుకోవడం వంటి యువ సంగం లక్ష్యాలకు తెలంగాణ--అస్సాం పరస్పర సందర్శన దోహదపడింది.ఇలాంటి కార్యక్రమాలు యువతకు కొత్త విషయాలను తెలుసుకునేందుకు, పరస్పర సంబంధాలను ఏర్పరచుకునేందుకు, చిరస్మరణీయ అనుభవాలను పొందేందుకు అవకాశాలు కల్పిస్తున్నాయి. 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' ఆశయాన్ని ముందుకు తీసుకెళ్తూ భిన్నత్వంలో ఏకత్వాన్ని బలోపేతం చేస్తున్నాయి.

# దేవ్‌ఘర్‌లో సైన్య సంపర్క్ మేళాను సందర్శించిన ఉపరాష్ట్రపతి

**మాజీ సైనికులు, వీర నారీల సంక్షేమానికి దేశం అండగా నిలవాలి: సి.పి. రాధాకృష్ణన్**

**న్యూ ఢిల్లీ, అక్టోబర్ 10 (ట్రైనెట్ న్యూస్) :**
భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ శనివారం ఝార్ఖండ్‌లోని దేవ్‌ఘర్‌లో నిర్వహించిన 'సైన్య సంపర్క్ మేళా--సదైవ్ ఆప్‌కే సాథ్' కార్యక్రమాన్ని సందర్శించారు. సంతాల్ పరగణా ప్రాంతంలోని మాజీ సైనికులు, వీర నారీలు, వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులకు సంక్షేమ సేవలు, సమస్యల పరిష్కార




సదుపాయాలు అందించేందుకు భారత సైన్యం, దేవ్‌ఘర్ జిల్లా యంత్రాంగం సంయుక్తంగా ఈ మేళాను నిర్వహించాయి.
ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ, సైనికులు ఎల్లప్పుడూ దేశానికి అండగా నిలిచారని, దేశం కూడా వారికి, వారి కుటుంబాలకు నిరంతరం అండగా ఉండాలని పేర్కొన్నారు. మాజీ సైనికులు, వీర నారీల సంక్షేమానికి జాతీయ స్థాయిలో నిబద్ధత కొనసాగాలని పిలుపునిచ్చారు.
సైనిక సేవ, త్యాగాల విషయంలో ఝార్ఖండ్‌కు గర్వించదగిన సంప్రదాయం ఉందని రాధాకృష్ణన్ కొనియాడారు.

# సంగీత ప్రపంచంలో చరిత్ర సృష్టించిన సాలూరి రాజేశ్వరరావు: జస్టిస్ భవానీ ప్రసాద్

**గాయకుడు ప్రవీణ్ కుమార్ కొప్పోలుకు సాలూరి ప్రతిభా పురస్కారం**

**హైదరాబాద్, అక్టోబర్ 10 (ట్రైనెట్ న్యూస్) :**
సామాన్యుల నుంచి పండితుల వరకు అందరినీ మైమరపించే పాటలను అందించిన ప్రముఖ సంగీత దర్శకుడు సాలూరి రాజేశ్వరరావు సంగీత ప్రపంచంలో చరిత్ర సృష్టించారని హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ భవానీ ప్రసాద్ అన్నారు.సాలూరి రాజేశ్వరరావు 104వ



జయంతి సందర్భంగా సాంస్కృతిక సంస్థ రసమయి ఆధ్వర్యంలో శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదికపై సాలూరి ప్రతిభా పురస్కార ప్రదానోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జస్టిస్ భవానీ ప్రసాద్ ప్రముఖ గాయకుడు ప్రవీణ్ కుమార్ కొప్పోలుకు పురస్కారాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రవీణ్‌కు అసాధారణమైన గాత్రం ఉందని, పద్యాలు, పాటలను అలవోకగా ఆలపించే సామర్థ్యం కలిగిన గాయకుడని అభినందించారు. నేటి సినిమా పాటల్లో అధిక శబ్దాలు, నృత్యాల్లో సర్కస్ విన్యాసాలను పోలిన ప్రదర్శనలు ఉంటున్నాయని విమర్శించారు. శాస్త్రీయ కళల పరిరక్షణకు ప్రభుత్వాలు ప్రణాళికలు రూపొందించాలని కోరారు.
శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ఆచార్య కొలకలూరి ఇనాక్ మాట్లాడుతూ, పాటలో తాను లీనమై, శ్రోతలనూ లీనం చేయగల శక్తి ప్రవీణ్ కుమార్‌కు ఉందని కొనియాడారు.స్వాగత ప్రసంగం చేసిన డాక్టర్ రాము మాట్లాడుతూ, సాలూరి రాజేశ్వరరావు తనను పుత్రసమానుడిగా ఆదరించారని తెలిపారు. ఆయన సంగీత దర్శకత్వంలో తాను వంద గీతాలు రాసినట్లు పేర్కొన్నారు.తొలుత గాయకులు రమణారెడ్డి, రేవతి రమణ సాలూరి రాజేశ్వరరావు స్వరపరిచిన సినిమా పాటలను మధురంగా ఆలపించారు. ఆశాలత కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

త్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
ఆదివారం అక్టోబర్ 11, 2026
www.trinetnews.com

# సర్ కు మద్దతు గా విశ్రాంత ఐఏఎస్, ఐఎఫ్ఎస్ అధికారులు

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 10:**
భారత ఎన్నికల సంఘం (ఈసీఐ ) ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్ ) ప్రక్రియకు మద్దతుగా 124 మంది మాజీ ఐఏఎస్, ఐఎఫ్ఎస్ అధికారులు బహిరంగ లేఖను విడుదల చేశారు. ఎన్నికల్లో అక్రమాలు, ఓట్ల చోరీ జరిగాయంటూ చేసే ఆరోపణలకు విశ్వసనీయమైన ఆధారాలు ఉండాలని వారు స్పష్టం చేశారు. నిరాధార ఆరోపణలు ప్రజాస్వామ్య సంస్థలపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని దెబ్బతీస్తాయని పేర్కొన్నారు. ఓటర్ల జాబితాల్లో అవకతవకలు జరిగాయంటూ ఇండియా కూటమి నేతలు, కాక్రోచ్ జనతా పార్టీ ఆరోపిస్తున్న వేళ విశ్రాంత ఐఏఎస్, ఐఎఫ్ఎస్ అధికారులు లేఖ రాయడం సంచలనంగా మారింది.
ఈ సందర్భంగా తాము ఏ రాజకీయ పార్టీకి చెందినవాళ్లం కాదని మాజీ అధికారులు లేఖలో పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణ, ఓటర్ల జాబితాల రూపకల్పన, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రత వంటి అంశాల్లో తమకు ప్రత్యక్ష అనుభవం ఉందని వివరించారు. గతంలో బూత్‌ల ఆక్రమణ, బ్యాలెట్ బాక్సుల చోరీ, ఓటర్లను ఓటు వేయకుండా అడ్డుకోవడం వంటి అక్రమాలు జరిగేవని గుర్తుచేశారు. ప్రస్తుతం ఎన్నికల నిర్వహణలో పలు భద్రతా చర్యలు అమలవుతున్నాయని విశ్రాంత అధికారులు పేర్కొన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో పోటీ చేసిన అభ్యర్థుల ఏజెంట్లు ఓట్ల లెక్కింపును పర్యవేక్షిస్తారని వివరించారు. ఈవీఎంలను అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలో సీల్ చేసి, పర్యవేక్షణకు వీలుగా భద్రపరుస్తారని తెలిపారు. అలాగే, వీవీప్యాట్ స్లిప్పులను ఈవీఎంల లెక్కలతో సరిపోల్చే విధానం కూడా ఉందన్నారు. ఈ సందర్భంగా 2025 బిహార్ అసెంబ్లీ ఎన్నికలను ఉదాహరణగా పేర్కొన్నారు. ఆ రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా ఒక్క చోట కూడా రీపోలింగ్ అవసరం లేకుండా ఎన్నికలు పూర్తయ్యాయని, 1951 తర్వాత అత్యధిక ఓటింగ్ శాతం నమోదైందని తెలిపారు. మహిళా ఓటర్లు రికార్డు స్థాయిలో పాల్గొన్నారని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణలో అమలవుతున్న పర్యవేక్షణ, భద్రతా చర్యల వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలకు సంబంధించి కుట్ర జరిగినట్లు నిరూపించే ఆధారాలు లేవని విశ్రాంత అధికారులు పేర్కొన్నారు. ఎన్నికల అక్రమాలపై ఆరోపణలు చేసేవారు అందుకు తగిన ఆధారాలను ప్రజల ముందుంచాలని కోరారు. కాగా, ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా చేపట్టిన నిరసనల్లో పాల్గొనేందుకు ప్రయత్నించిన పలువురు ప్రతిపక్ష నేతలను నేడు ఢిల్లీలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిలో నలుగురు మాజీ ముఖ్యమంత్రులు కూడా ఉన్నారు. ఇలాంటి సమయంలో విశ్రాంత ఐఏఎస్, ఐఎఫ్ఎస్ అధికారుల లేఖ చర్చనీయాంశమైంది.

## రక్షణ రంగంలో స్వావలంబనతో పాటు అంతర్జాతీయ సహకారం కీలకం

**తరంగ్ శక్తి--2026లో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్**



**న్యూ ఢిల్లీ, అక్టోబరు 10 (ట్రైనెట్ న్యూస్):**
ఆధునిక యుద్ధ సవాళ్లను ఎదుర్కొనేందుకు రక్షణ రంగంలో స్వావలంబన, సాంకేతిక ఆవిష్కరణలు, అంతర్జాతీయ భాగస్వామ్యాలు కీలకమని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. రాజస్థాన్‌లోని జోధ్‌పూర్ వైమానిక స్థావరంలో శనివారం నిర్వహించిన 'తరంగ్ శక్తి--2026' బహుళ దేశాల వైమానిక విన్యాసాల్లో పాల్గొన్న సిబ్బందిని ఉద్దేశించి ఆయన ప్రసంగించారు."దేశాలు వేరు.. విమానాలు వేరు.. అనుభవాలు వేరు.. కానీ ఆకాశం ఒక్కటే. ఇదే తరంగ్ శక్తి సందేశం" అని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. భవిష్యత్తులో సైనిక శక్తిని నిర్దేశించేది పరిస్థితులను గుర్తించడం, అర్థం చేసుకోవడం, నిర్ణయాలు తీసుకోవడం, చర్యలు చేపట్టడంలో చూపే వేగమేనని తెలిపారు. రాబోయే కాలంలో రక్షణ సంబంధాలు ఆయుధ వ్యవస్థలకే పరిమితం కాకుండా సాంకేతికత, పరస్పర విశ్వాసంపై ఆధారపడతాయని అన్నారు.
భారత వైమానిక దళం ఆధ్వర్యంలో సెప్టెంబరు 26 నుంచి అక్టోబరు 12 వరకు జరుగుతున్న ఈ రెండో విడత విన్యాసాల్లో ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఫ్రాన్స్, జర్మనీ, శ్రీలంక, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, అమెరికా వైమానిక దళాలు పాల్గొంటున్నాయి. మరో 32 దేశాలు పరిశీలకులుగా హాజరయ్యాయి.
విన్యాసాలను విజయవంతంగా నిర్వహిస్తున్న భారత వైమానిక దళాన్ని, సంబంధిత సంస్థలు, సిబ్బందిని రక్షణ మంత్రి అభినందించారు. వివిధ దేశాల భాగస్వామ్యం వృత్తిపరమైన అవగాహనను, కార్యాచరణ సహకారాన్ని బలోపేతం చేసిందన్నారు. పాల్గొన్న బృందాలు విలువైన అనుభవాలతో పాటు భారత సామర్థ్యాలు, దృక్పథంపై మరింత అవగాహనతో స్వదేశాలకు తిరిగి వెళ్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కోల్‌కతాలో అధునాతన గస్తీ నౌక 'శ్రేయస్' జలప్రవేశం

**స్వదేశీ నౌకా నిర్మాణంలో మరో కీలక మైలురాయి**

**న్యూ ఢిల్లీ, అక్టోబర్ 10 (ట్రైనెట్ న్యూస్) :**



తదుపరి తరం సముద్ర గస్తీ నౌక 'శ్రేయస్' (యార్డ్ 3040) శనివారం కోల్‌కతాలోని గార్డెన్ రీచ్ షిప్‌బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్ (జీఆర్ఎస్ఈ)లో జలప్రవేశం చేసింది. నౌకాదళ ఉపాధిపతి వైస్ అడ్మిరల్ అజయ్ కొచ్చర్ సమక్షంలో రేమన్ కొచ్చర్ ఈ నౌకను జలప్రవేశం చేయించారు.
భారత నౌకాదళ సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో నౌకాదళం, రక్షణ మంత్రిత్వ శాఖ, జీఆర్ఎస్ఈ ఉన్నతాధికారులు, పరిశ్రమల భాగస్వాములు పాల్గొన్నారు.
తదుపరి తరం సముద్ర గస్తీ నౌకల (ఎన్‌జీఓపీవీ) నిర్మాణం గోవాలోని గోవా షిప్‌యార్డ్ లిమిటెడ్ (జీఎస్ఎల్), కోల్‌కతాలోని జీఆర్ఎస్ఈలో ఏకకాలంలో కొనసాగుతోంది. స్వదేశీయంగా రూపకల్పన చేసి నిర్మిస్తున్న ఈ నౌకలు ప్రస్తుతం ఉన్న సముద్ర గస్తీ నౌకలకు అదనపు బలాన్ని అందించనున్నాయి.
సముద్ర నిఘా, గాలింపు--రక్షణ చర్యలు, సముద్రంలోని ఆస్తులు, స్థావరాల పరిరక్షణ, మానవతా సహాయం, విపత్తు సహాయక చర్యలు, సముద్రపు దొంగల నిరోధం వంటి విభిన్న విధులను ఈ నౌకలు నిర్వహించనున్నాయి.
భారతదేశ సమృద్ధమైన వారసత్వాన్ని ప్రతిబింబించేలా ఈ నౌకలకు పేర్లు నిర్ణయిస్తున్నారు. సంస్కృతంలో 'శ్రేష్ఠమైనది' లేదా 'అత్యుత్తమమైనది' అనే అర్థాన్నిచ్చే 'శ్రేయస్' పేరును ఈ నౌకకు పెట్టారు.
'శ్రేయస్' జలప్రవేశం స్వదేశీ నౌకా నిర్మాణంలో భారత నౌకాదళం సాధించిన మరో కీలక మైలురాయిగా నిలిచింది. కేంద్ర ప్రభుత్వ 'ఆత్మనిర్భర్ భారత్', 'మేక్ ఇన్ ఇండియా' లక్ష్యాలకు అనుగుణంగా ఈ నౌక నిర్మాణం చేపట్టారు.

## తేజ్‌పూర్‌లో ముగిసిన రక్షణ విలేకరుల శిక్షణ కోర్సు

**న్యూ ఢిల్లీ, అక్టోబర్ 10 (ట్రైనెట్ న్యూస్) :**



24 మంది జర్నలిస్టులు పాల్గొన్న మూడు వారాల రక్షణ విలేకరుల శిక్షణ కోర్సు తేజ్‌పూర్‌లో ముగిసింది. నౌకాదళం, వాయుసేన, సైన్యానికి సంబంధించిన శిక్షణ దశలను పూర్తి చేసిన అనంతరం ముగింపు కార్యక్రమం నిర్వహించారు.
త్రివిధ దళాల పాత్రలు, సామర్థ్యాలు, విధులు నిర్వహించే పరిస్థితులపై జర్నలిస్టులకు అవగాహన కల్పించారు. వివరణాత్మక సమావేశాలు, క్షేత్రస్థాయి సందర్శనలు, సైనిక సిబ్బందితో ముఖాముఖి చర్చల ద్వారా సాయుధ దళాల పనితీరు, రక్షణ రంగ వార్తల సేకరణలో పాటించాల్సిన బాధ్యతలను వివరించారు.
ఈ కార్యక్రమం సాయుధ దళాలు, మీడియా మధ్య పరస్పర అవగాహనను మరింత బలోపేతం చేసింది. సైనిక కార్యకలాపాలకు సంబంధించిన సున్నితమైన అంశాలు, జాతీయ భద్రతను దృష్టిలో ఉంచుకుంటూ ప్రజల్లో అవగాహన పెంపొందించాలనే ఉమ్మడి నిబద్ధతను చాటింది.
గజరాజ్ కార్ప్స్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్ లెఫ్టినెంట్ జనరల్ నీరజ్ శుక్లా ముగింపు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. రక్షణ మంత్రిత్వ శాఖ అదనపు డైరెక్టర్ జనరల్ (మీడియా అండ్ కమ్యూనికేషన్) విజయ్ కుమార్‌తోపాటు ప్రజాసంబంధాల డైరెక్టరేట్ అధికారులు పాల్గొన్నారు.

# నవ్వించిన నైవేద్యం



**అనంతపురం, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 10:**
సినీ రచయిత యం.వి.ఎస్. హరనాథ రావు, వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పిస్తూ.. జయా ఆర్ట్స్ హైదరాబాద్, లలిత కళా పరిషత్ అనంతపురం సంయుక్త నిర్వహణలో నైవేద్యం నాటికను ప్రదర్శించారు. ఆకలితో ఉన్న పేదవాడికి పిడికెడు మెతుకులు కూడా పెట్టించలేని మానవత్వం, దానిని ఆపలేని దైవత్వం మధ్య నడిచే కథాంశంతో ప్రేక్షకులను అలరించింది. అందరినీ కడుపుబ్బా నవ్వించి, అనంతరం ఆలోచింప జేసింది. ఇప్పటివరకు 45 నాటికలకు దర్శకత్వం వహించిన శ్రీజ 46 వ నాటికగా తనకు తనకు ఎంతో ఇష్టమైన ఈ నాటికకు దర్శకత్వం వహించడం సంతోషంగా ఉండడమే కాదు, హరనాథ రావు కి నివాళి అర్పించడమే అన్నారు.లలిత కళా పరిషత్ సెక్రటరీ గాజుల పద్మజ ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి, నాటిక ప్రదర్శనను విజయవంతం చేశారు. సినీనటులు, రంగస్థల దర్శకులు వెంకట్ గోవాడ ఈ కార్యక్రమానికి అతిధిగా హాజరయ్యారు. అనంతరం దర్శకురాలు శ్రీజ సాదినేనిని ఘనంగా సత్కరించారు.

## మైనర్ బాలిక కిడ్నాప్ కేసును ఛేదించిన పోలీసులు

**8 మంది అరెస్ట్**
**6 మొబైల్ ఫోన్లు, ఒక ఆటో స్వాధీనం**




**హైదరాబాద్, (ట్రైనెట్ న్యూస్) అక్టోబర్ 10:**
మైనర్ బాలికను కిడ్నాప్ చేసి వ్యభిచార గృహానికి విక్రయించిన దారుణ ఘటనలో 8 మంది నిందితులను టోలిచౌకి పోలీసులు అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 6 మొబైల్ ఫోన్లు, ఒక ఆటోను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు. గోల్కొండ ఏసీపీ సయ్యద్ ఫయాజ్ వివరాలను వెల్లడించారు.
సెప్టెంబర్ 2న ఆటో డ్రైవర్ షేక్ ఆతిఫ్ (ఏ-1) టోలిచౌకిలో ఓ మైనర్ బాలికను ఆటోలో అపహరించి అత్తాపూర్ వద్ద సనా (ఏ-4), సమ్రీన్ (ఏ-5)లకు అప్పగించాడు.
వారు బాలికకు వసతి భోజనం కల్పిస్తామని ఆశచూపి అత్తాపూర్ పిల్లర్ నంబర్ 200 సమీపంలో వ్యభిచార గృహం నడుపుతున్న సబియా బేగం (ఏ-2)కు రూ.30,000కు విక్రయించారు. ఆ డబ్బును ఆతిఫ్, సనా, సమ్రీన్ పంచుకున్నారు. అయితే సబియా బేగం బాలికతో బలవంతంగా వ్యభిచారం చేయించగా, ఆమె భర్త హాజీమియా (ఏ-3), విటులను తీసుకురావడంలో నదీమ్ (ఏ-6), కైఫుద్దీన్ (ఏ-7), అలీ బిన్ అక్రమ్ (ఏ-8) సహకరించారు.
అక్టోబర్ 5న బాలిక అక్కడ నుండి తప్పించుకుని ఇంటికి చేరుకుని కుటుంబ సభ్యులకు చెప్పడంతో, బాధితురాలి ఫిర్యాదు మేరకు టోలిచౌకి పోలీసులు ఫోక్సో, ఐటిపిఏ కేసులు నమోదు చేశారు.
గోల్కొండ జోన్ డీసీపీ జె. రాఘవేందర్ రెడ్డి, టోలిచౌకి ఏసీపీ సయ్యద్ ఫియాజ్ ఆదేశాల మేరకు ఇన్స్పెక్టర్ ఎల్. రమేష్ నాయక్ బృందం దర్యాప్తు చేపట్టి 24 గంటల్లోనే ఎనిమిది మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 6 మొబైల్ ఫోన్లు, ఒక ఆటోను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు
తెలిపారు.

## విడుదల చేయకపోతే నిరాహారదీక్ష లేదా పాదయాత్ర చేపడతా

**కేంద్రానికి సోనం వాంగ్‌చుక్ హెచ్చరిక**



**న్యూ ఢిల్లీ, అక్టోబర్ 10 (ట్రైనెట్ న్యూస్) :**
ఢిల్లీలో పోలీసులు అదుపులోకి తీసుకున్న నాయకులు, నిరసనకారులను 24 గంటల్లో విడుదల చేయాలని పర్యావరణ ఉద్యమకారుడు సోనం వాంగ్‌చుక్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తాను నిరాహారదీక్ష లేదా పాదయాత్ర చేపడతానని హెచ్చరించారు.
ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా కోరుతూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నిరసనలకు పిలుపునిచ్చింది. నిరసనకు అనుమతి లేదని పేర్కొంటూ పోలీసులు పాల్గొన్న నాయకులు, విద్యార్థులను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈ చర్యలను వాంగ్‌చుక్ ఖండిస్తూ, పరిస్థితి ప్రకటించని ఎమర్జెన్సీని తలపిస్తోందని వ్యాఖ్యానించారు.
మమతా బెనర్జీ, అరవింద్ కేజ్రీవాల్, పినరయి విజయన్, మాణిక్ సర్కార్ తదితర నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తనకు తెలిసిందని వాంగ్‌చుక్ పేర్కొన్నారు. వారి నిర్బంధాన్ని తీవ్రంగా తప్పుబట్టారు.
నిరసనకు పలువురు రాజకీయ నాయకులు మద్దతు ప్రకటించడం సంతోషాన్ని కలిగించిందని ఆయన అన్నారు. అయితే వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారని తెలిసి ఆందోళన చెందానని తెలిపారు. వారందరినీ మరుసటి రోజులోగా విడుదల చేయాలని, లేకపోతే నిరాహారదీక్ష లేదా పాదయాత్ర చేపడతానని స్పష్టం చేశారు.

## అక్టోబరు 11 నుంచి 20వ తేదీ వరకు తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు

**తిరుమల,ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 10:**
తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో అక్టోబరు 11 నుంచి 20వ తేదీ వరకు నవరాత్రి ఉత్సవాలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా ప్రతిరోజూ మధ్యాహ్నం 3 నుండి 4.30 గంటల వరకు ఆలయంలోని శ్రీకృష్ణస్వామి ముఖ మండపంలో శ్రీ పద్మావతి అమ్మవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహిస్తారు. ఇందులో భాగంగా పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్లు, ఇతర పండ్ల రసాలతో విశేషంగా అభిషేకం చేస్తారు. అదేవిధంగా సాయంత్రం ఊంజల్‌సేవ నిర్వహిస్తారు.
అక్టోబరు 20వ తేదీ విజయదశమినాడు శ్రీపద్మావతి అమ్మవారు రాత్రి 7.45 గంటలకు విశేషమైన గజ వాహనంపై ఊరేగి భక్తులకు దర్శనమిస్తారు.
ఆర్జిత సేవలు రద్దు
నవరాత్రి ఉత్సవాల కారణంగా ఈ 10 రోజుల పాటు కల్యాణోత్సవంను రద్దు చేయడమైనది. అదేవిధంగా, అక్టోబరు 16న లక్ష్మీపూజ సేవలు రద్దయ్యాయి.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక.. ఆడబిడ్డల ఆత్మీయ వేడుక.. బతుకమ్మ పండుగ!

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్ , అక్టోబర్ 10:**



తెలంగాణ ఆడబిడ్డల అతిపెద్ద పండుగ, సింగిడి రంగుల పూల సంబరం బతుకమ్మ పండుగ ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమవుతున్న శుభ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారు మహిళలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.
తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని చాటుతూ, ప్రకృతి అందాలను పూలలో కొలువుదీర్చే ఈ పూల పండుగ ప్రతి ఇంటా ఆనందాలను, ప్రతి గుండెలో సంతోషాలను నింపాలని ఆకాంక్షించారు. గౌరమ్మ తల్లి ఆశీస్సులతో ఆడబిడ్డలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ముఖ్యమంత్రి మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

## 8వ వార్డులో వీధి కుక్కల పట్టివేత

ప్రజల భద్రతే లక్ష్యం.. చిన్నారుల రక్షణకు ప్రత్యేక చర్యలు..!



**అక్టోబర్ 10 (ట్రైనెట్ న్యూస్)**
పరిగి మున్సిపాల్ 8వ వార్డులో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు,మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్ పర్సన్ సూచనలతో
8వ వార్డు కౌన్సిలర్ హబీబున్నీసా అయ్యూబ్ ఆధ్వర్యంలో వీధి కుక్కలను పట్టించే కార్యక్రమం నిర్వహించారు.ఇటీవల వీధి కుక్కల దాడులతో చిన్నపిల్లలు, ప్రజలు భయాందోళనలకు గురవుతున్న నేపథ్యంలో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈచర్యలు చేపట్టారు.ముఖ్యంగా చిన్నారులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా, ప్రజలకు భద్రత కల్పించేందుకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది అని కౌన్సిలర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు వడ్డే అంజి, వడ్డే రాజు, కాశీఫ్, ముజమెల్, శంకర్, ఉమర్ వీరమని,మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## సరైన ధరలో అందరికీ అందుబాటులో కుబాట (ఖబఎఖ్యు)

**టి.మల్లికార్జున రావు సేల్స్ మేనేజర్**



**అక్టోబర్ 10 (ట్రైనెట్ న్యూస్)**
అందరికీ అందుబాటులో సరైన ధరలో కుబాట వెహికల్స్ ఉన్నాయని సేల్స్ మేనేజర్ టి.మల్లికార్జున రావు అన్నారు.పరిగి పట్టణంలోని శనివారం బీజాపూర్ నేషనల్ హైవే కొడంగల్ రోడ్డులో కృష్ణవేణి స్కూల్,హెచ్.పి పెట్రోల్ పంప్ సమీపంలో కస్టమర్లకు డెమో నిర్వహించినారు. అనంతరం వారు మాట్లాడుతూ...కుబాట (ఎబఎఖ్యు) కంపెనీకి చెందిన మినీ ఎక్స్ లెటర్ వాహనము 1 టన్ను నుండి ఐదు టన్నుల కెపాసిటీ ఉన్నాయని,జె 75 హెచ్.పి మిషన్ నెంబర్ నాలుగవ ఇంజన్ ఫర్ఫెక్ట్ క్యాబ్ గా ఉంటుందని అన్నారు.ప్రతి సంవత్సరం డబుల్ డిజిట్ వాహనాలు చాలా మొత్తంలో అమ్మడం జరుగుతుందని మా కంపెనీ వెహికల్స్ ని కస్టమర్లు నమ్మకంతో కొనడం జరుగుతుందని తెలిపారు. బి.ఎల్.ఎక్స్ 75 ఈ వాహనాలు తీసుకున్న కస్టమర్లు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.యు 30 వెహికల్ గంటకు 2నుండి రెండున్నర లీటర్ల ఇంధనం వాడడం జరుగుతుందని తెలిపారు. బ్రాకెట్ కోడ్ ద్వారా మున్సిపాలిటీ, కొత్త వెంచర్ ప్లాట్లు, రియల్ ఎస్టేట్ రంగంలో పనిచేస్తుందని అన్నారు. కస్టమర్లకు ఎలాంటి సందేహాలు ఉన్నా ఈ o91 77022 22541 నంబరుకు సంప్రదించగలరని కోరారు.మాకు అన్ని విధాల మార్కెట్ లో సహకరిస్తున్న కస్టమర్లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు.

## బేరి కుటుంబ సభ్యులతో పితృదేవతలకు పూజలు చేసిన బేరి రామచందర్ యాదవ్

**అక్టోబర్ 10 (ట్రైనెట్ న్యూస్)**



శేరిలింగంపల్లి గచ్చిబౌలి నల్లగండ్ల నేతాజీ నగర్ కాలనీలో బేరి రామచందర్ యాదవ్ నివాసంలో పెత్తర్ల అమావాస్య సందర్భంగా పెద్దలకు పితృదేవతలకు పూజించారు.మన పెద్దలు తాతలు ముత్తాతలు తల్లిదండ్రులు,అత్తమామలు మనవాళ్లు స్వర్గస్తులైన వారికి పూజించుకోవడం మన బాధ్యత మన కర్తవ్యం వారి వల్లనే మనం ఈ లోకానికి వచ్చినాము వారిని గౌరవిస్తూ వారిని పూజిస్తూ ప్రతిరోజు భగవంతుని కంటే ముందు మన మనని కన్నా తల్లిదండ్రులను పూజించాలి వారిని గౌరవించాలి అదే మన ధర్మం మన పూర్వీకులను మనము ఎప్పుడూ మర్చిపోకూడదు అని అన్నారు.సనాతన ధర్మంలో మన అమ్మానాన్నలను మన పూర్వీకులను పూజిస్తూ వారి యొక్క ఆశీర్వాదాలను మనము పొందాలి రాబోయే తరాలకు మన పెద్దలు పాటించిన ఆచారాలను సంప్రదాయాలను కుటుంబాలను అమ్మానాన్న అన్నదమ్ములు తాత ముత్తాతలు మన బంధువులను కుటుంబ సభ్యులను ఐక్యమత్యంతో ఉండాలని ఒకరినొకరు గౌరవించుకోవాలని మన భారతదేశంలో సనాతన ధర్మంలో రామాయణం తండ్రి మాట జవదాటని శ్రీరామచంద్రుడు ధర్మం కోసం యుద్ధం చేసిన శ్రీకృష్ణుడు వారిని ఆదర్శంగా తీసుకొని మన బంధాలను బంధుత్వాలను గౌరవిద్దాం పెత్తర్ల అమావాస్య సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేసిన బేరి రామచందర్ యాదవ్ బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు.

## ఘనంగా పిఏసిఎస్ వైస్ చైర్మన్ జన్మదిన వేడుకలు



**అక్టోబర్ 10 (ట్రైనెట్ న్యూస్)**
పరిగి మండలం పి.ఏ.సి.ఎస్ వైస్ చైర్మన్ బద్రి గారి రాజ పుల్లారెడ్డి పుట్టినరోజు సందర్భంగా వారిని పరిగి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి.వెంకట్ రాములు,కాంగ్రెస్ పార్టీ నాయకులు బాదాం శ్రీనివాస్,నావాజ్, గడిసింగాపూర్ గ్రామ సర్పంచ్ అలవేలు నర్సింహులు,ఉప సర్పంచ్ మహిపాల్,మాజీ ఉప సర్పంచ్ ప్రభు,వార్డు సభ్యులు యాదయ్య, శ్రీనివాస్,రామచంద్రయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు జైపాల్ రెడ్డి, మాసాని శ్రీనివాస్, తదితరులు కలిసి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి నివాసం లో జన్మదిన వేడుకలను ఘనంగా జరిపించారు.

## అంతర్జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు

**తెలంగాణ సప్రదాయ పండుగగా బతుకమ్మ ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్న అక్క చెల్లెలు**





**అక్టోబర్ 10 (ట్రైనెట్ న్యూస్)**
మెదక్ జిల్లా చేగుంట మండలం అనంతసాగర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మరియు అంతర్జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని ఈరోజు ఎంగిలిపూల బతుకమ్మని నిలుపుకొని ప్రతిభావంతులైన బాలికలకు సన్మానం తధానంతరం సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ సాంప్రదాయమైన బతుకమ్మను ఈ తొమ్మిది రోజులు తొమ్మిది రకాలుగా పూజిస్తారు తెలంగాణ మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో గునుగు తంగేడు పువ్వులతో అమ్మవారిని పూజించడం జరుగుతుంది మరియు ఆడవారి ఆత్మగౌరవానికి బతుకమ్మ సాంప్రదాయం ఒక నిదర్శనంగా నిలుస్తుంది రంగురంగుల పువ్వులతో గౌరమ్మను బతుకమ్మ రూపంలో కోలవడం జరుగుతుంది బతుకమ్మ ఉత్సవాలలో మహిళలు భక్తిశ్రద్ధలతో పూజించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు పాలక సభ్యులు పాల్గొని ఆటపాటలతో అమ్మవారిని గ్రామ చెరువులో నిమర్జనం చేయడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీధర్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు అంగన్వాడి టీచర్ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు

## పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

**మారేడ్ పల్లి తహసిల్దార్ మహమ్మద్ అసద్ ఉల్లా ఖాన్**

**అక్టోబర్ 10 (ట్రైనెట్ న్యూస్)**




తెలంగాణ శాసన మండలి మహబూబ్ నగర్ -రంగారెడ్డి -- హైదరాబాద్ పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికలకు అర్హత కలిగిన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి, మారేడుపల్లి తహసిల్దార్ మహమ్మద్ అసద్ ఉల్లా ఖాన్ విజ్ఞప్తి చేశారు. అర్హత కలిగిన పట్టభద్రులు ఫారం- 18 మారేడుపల్లి ఎమ్మార్వో కార్యాలయంలో అందుబాటులో ఉందని దాన్ని తీసుకొని నిర్ణీత గడువులోపు దరఖాస్తులను స మర్పించాలని కోరారు. అదేవిధంగా ఆన్లైన్లో కూడా దరఖాస్తు చే సుకునే అవకాశం ఉందన్నారు. అర్హులైన పట్ట భద్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని నిర్ణీత గడువులో తమ పేర్లను ఓటరు జాబితా లో నమోదు చేసుకోవాలని కోరారు.

## ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు

**సేవా రత్న అవార్డు గ్రహీత,బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ వెన్న**



**ఈశ్వరప్ప**

**అక్టోబర్ 10 (ట్రైనెట్ న్యూస్)**
మిత్రులు,బంధువులు,శ్రేయోభిలాషులకు, అభిమానులకు,రాజకీయ నాయకులకు,ప్రజాప్రతినిధులకు,కార్యకర్తలకు హృదయ పూర్వక ధన్యవాదాలు అని సేవ రత్న అవార్డు గ్రహీత డాక్టర్ వెన్న ఈశ్వరప్ప అన్నారు.అక్టోబర్ 4న నా పుట్టినరోజు సందర్భంగా ప్రత్యక్షంగా విచ్చేసి ఆశీర్వదించిన ఆత్మీయులందరికీ సోషల్ మీడియా ద్వారా, వివిధ పత్రికల ద్వారా పార్టీలకతీతంగా, ఆత్మీయంగా, ప్రేమతో, అభిమానంతో నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మిత్రులు, బంధువులు, శ్రేయోభిలాషులు, కార్యకర్తలు, పెద్దలకు, రాజకీయ నాయకులకు, ప్రజాప్రతినిధులకు, ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, సహచరులకు, వివిధ కులసంఘ నాయకులకు, వివిధ యువజన సంఘ సభ్యులకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, కుటుంబ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు.పుట్టినరోజు ఉత్సవాలు అద్భుతంగా జరుగుటకు స్వచ్ఛందంగా అభిమానంతో విశేషంగా తరలివచ్చి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను అని తెలిపారు.మీరు చూపిన ప్రేమ, ఆశీస్సులు, ఆదరణ నాకు మరింత బాధ్యతను పెంచాయి.మీ అభిమానమే నా బలం, మీ ఆశీస్సులే నా ప్రేరణ, ఇలాగే మీ అందరి ప్రేమాభిమానాలు ఎల్లప్పుడూ నాపై ఉండాలని కోరారు.

## ములుగు జిల్లాలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు

**వాడవాడలా పూల పండుగ సందడి**





**అక్టోబర్ 10 (ట్రైనెట్ న్యూస్)**
ములుగు జిల్లాలో బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. జిల్లాలోని పట్టణాలు, మండల కేంద్రాలు, గ్రామాల్లో మహిళలు వాడవాడలా బతుకమ్మలను పేర్చి ఉత్సాహంగా వేడుకలు నిర్వహిస్తున్నారు. రంగురంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ కోలాటాలతో సందడి చేస్తున్నారు.
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. చిన్నా పెద్దా తేడా లేకుండా మహిళలు, యువతులు సంప్రదాయ దుస్తులు ధరించి వేడుకల్లో పాల్గొంటున్నారు. గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొనగా, బతుకమ్మ పాటలు, ఆటలతో పరిసరాలు సందడిగా మారాయి.
ప్రకృతిని పూజిస్తూ, పూలతో ఆడపడుచులు జరుపుకునే బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మగౌరవానికి, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తోంది.

## మంద భవాని అధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ పండుగ సంబరాలు మంద భవాని జగన్



**అక్టోబర్ 10 (ట్రైనెట్ న్యూస్)**
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని అంబర్ నగర్‌లో మహిళలు ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. మంద భవాని జగన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మలను అందంగా అలంకరించి, సంప్రదాయబద్ధంగా పండుగను జరుపుకున్నారు. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో సందడి చేశారు.తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను అందరూ కలిసి జరుపుకోవడం ఆనందాన్ని కలిగించింది.
ఈ కార్యక్రమంలో మంద రాజేశ్వరి, రాజమణి ,పావని, మంగ,రాజమణి, వేముల శ్వేత, లాలు, గాయత్రి, మమత, భాయ్, సుధారాణి, స్నేహిత , వేముల అశ్విత తదితరులు పాల్గొన్నారు.

## శరన్నవరాత్రి ఉత్సవ మండపాలను పరిశీలించిన మల్కాజిగిరి సీఐ విజయ్ కుమార్



**అక్టోబర్ 10 (ట్రైనెట్ న్యూస్)**
మల్కాజిగిరి: దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సంతోష్ నగర్ అంబాభవాని ఆలయం వద్ద ఏర్పాటు చేసిన నవరాత్రి ఉత్సవ మండపాలను మల్కాజిగిరి సీఐ విజయ్ కుమార్, ఎస్ఐ శ్రీనివాసులు పరిశీలించారు. ఈ సందర్భంగా మండపాల వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# సౌర వెలుగుతో తెలంగాణ -- ప్రతి ఇంటి పైకప్పుపై సోలార్

- పీఎం సూర్య ఘర్ పథకంతో రూ.78,000 వరకు కేంద్ర సబ్సిడీ -- రూఫ్‌టాప్ సోలార్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎ+తూాణజూ విజ్ఞప్తి

**హైదరాబాద్, అక్టోబర్ 10:**
గృహ వినియోగదారులు తమ ఇళ్లపై రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకుని విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించుకోవడంతో పాటు, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని తెలంగాణ రాష్ట్ర దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ లిమిటెడ్ (ఎ+తూాణజూ) ప్రజలకు విజ్ఞప్తి చేసింది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం సూర్య ఘర్: ముఫ్త్ బిజిలీ యోజన (గావీ నాబతీఖు +ష్ఘుతీ: వీబట్ దీఱయశ్రీఱ౯శీయిఖు -- నామీ+వీద్) ద్వారా అర్హులైన గృహ వినియోగదారులకు కేంద్ర ఆర్థిక సహాయం (జఖీూ) అందుబాటులో ఉందని తెలిపింది. సౌర విద్యుత్ వినియోగాన్ని పెంపొందించడం ద్వారా స్వచ్ఛమైన ఇంధన వినియోగానికి ప్రోత్సాహం లభించడంతో పాటు, విద్యుత్ ఖర్చులను తగ్గించుకునే అవకాశం ఉంటుందని పేర్కొంది.

3 కిలోవాట్ల సోలార్ వ్యవస్థకు రూ.78,000 వరకు సబ్సిడీ
పీఎం సూర్య ఘర్ పథకం కింద అర్హులైన గృహ వినియోగదారులు 3 కిలోవాట్ల (ూఔజూ) సామర్థ్యం గల రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేసుకుంటే గరిష్ఠంగా రూ.78,000 వరకు కేంద్ర సబ్సిడీ పొందవచ్చు. మొదటి 2 కిలోవాట్ల సామర్థ్యానికి కిలోవాట్‌కు రూ.30,000 చొప్పున, తదుపరి 1 కిలోవాట్‌కు రూ.18,000 చొప్పున ఆర్థిక సహాయం అందుతుంది. 3 కిలోవాట్లకు మించిన సామర్థ్యంపై అదనపు కేంద్ర సబ్సిడీ ఉండదు. సబ్సిడీ పొందేందుకు పథకానికి సంబంధించిన అర్హతలు, సాంకేతిక ప్రమాణాలు పాటించాలి.

అపార్ట్‌మెంట్లు, కాలనీలకూ సౌర విద్యుత్ ప్రోత్సాహం

గ్రూప్ హౌసింగ్ సొసైటీలు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు (+ూ/=ఔూ) ఉమ్మడి సౌకర్యాలు, ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ వంటి అవసరాల కోసం ఏర్పాటు చేసే రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థలకు కూడా నిబంధనల ప్రకారం ఆర్థిక సహాయం అందుబాటులో ఉంది. ఈ విభాగంలో కిలోవాట్‌కు రూ.18,000 చొప్పున, గరిష్ఠంగా 500 కిలోవాట్ల సామర్థ్యం వరకు, ఒక్కో ఇంటికి 3 కిలోవాట్ల పరిమితికి అనుగుణంగా



సహాయం అందుతుంది. పథకం కింద సబ్సిడీ పొందాలంటే దేశీయంగా తయారైన సోలార్ సెల్స్‌తో రూపొందించిన మాడ్యూల్స్ (ఋశీఎవర్‌అఎ జశీత్‌వత్ =వనబఱతీవఎవత్ -- ఱజ=) వినియోగించడం సహా నిర్దేశిత నిబంధనలను పాటించాలి.

ఆన్‌లైన్‌లో సులభంగా దరఖాస్తు చేసుకోండి
వినియోగదారులు పీఎం సూర్య ఘర్ అధికారిక వెబ్‌సైట్ ష్ట్రజూం://జూఎంబతీఖుస్త్రష్ఘుతీ.స్త్రశీజ.ఱఅ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. ముందుగా మొబైల్ నంబర్, విద్యుత్ కనెక్షన్ వివరాలతో పోర్టల్‌లో నమోదు చేసుకుని, సంబంధిత విద్యుత్ పంపిణీ సంస్థను ఎంపిక చేసి దరఖాస్తు సమర్పించాలి. అవసరమైన అనుమతులు పొందిన తర్వాత పథకంలో నమోదైన విక్రేత ద్వారా సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేయించుకోవాలి. అనంతరం నెట్ మీటరింగ్, తనిఖీ, కమిషనింగ్ ప్రక్రియలను పూర్తి చేసి అవసరమైన వివరాలను పోర్టల్‌లో సమర్పించాలి. అర్హత నిర్ధారణతో పాటు నిర్దేశిత ప్రక్రియ పూర్తయిన తర్వాత సబ్సిడీ నిబంధనల ప్రకారం లబ్ధిదారుడి బ్యాంకు ఖాతాలో జమ అవుతుంది.

వినియోగదారుల సౌకర్యార్థం ఎ+తూాణజూ ప్రత్యేక చర్యలు
రూఫ్‌టాప్ సోలార్ ఏర్పాటును మరింత సులభతరం చేసేందుకు ఎ+తూాణజూ తన పోర్టల్‌ను పీఎం సూర్య ఘర్ పోర్టల్ 2.0తో అనుసంధానించింది. 10 కిలోవాట్ల వరకు సామర్థ్యం గల వ్యవస్థలకు సాంకేతిక సాధ్యతా అధ్యయనం నుంచి మినహాయింపు, నిబంధనలకు అనుగుణంగా ఆటోమేటిక్ లోడ్ పెంపు వంటి సౌకర్యాలను అమలు చేసింది. సోలార్ వ్యవస్థల త్వరిత ఏర్పాటుకు తనిఖీ ప్రక్రియను సరళీకరించడంతో పాటు, లోడ్ పెంపు ఛార్జీలను తదుపరి విద్యుత్ బిల్లుల ద్వారా వసూలు చేసే వెసులుబాటు కల్పించింది. నెట్ మీటరింగ్ ఒప్పందంతో సహా నిర్దేశిత పత్రాల సమర్పణలో వర్తించే మినహాయింపులను అమలు చేస్తోంది. 10 కిలోవాట్ల వరకు వ్యవస్థలకు సంబంధించి, 2026 జూన్ 22 నుంచి 2027 మార్చి 31 వరకు నమోదైన దరఖాస్తులకు వర్తించే నిబంధనల ప్రకారం దరఖాస్తు ఫీజు మినహాయింపు కూడా అందుబాటులో ఉంది. పథకం అమలులో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు సోలార్ విక్రేతలు, ఎ+=జుణజూ, =జుజ అధికారులతో ప్రతి నెలా మొదటి బుధవారం సమావేశాలు నిర్వహిస్తోంది.

సేవా సేతు శిబిరాలతో ప్రజలకు అవగాహన
పథకం ప్రయోజనాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించేందుకు ఎ+తూాణజూ అక్టోబర్ 2, 3, 4 తేదీల్లో డివిజన్ స్థాయిలో సేవా సేతు శిబిరాలను నిర్వహించింది. ఈ శిబిరాల్లో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, మొబైల్ యాప్ వినియోగంపై ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించడంతో పాటు, ఇప్పటికే రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థలు ఏర్పాటు చేసుకున్న వినియోగదారులు తమ అనుభవాలను పంచుకున్నారు. పథకానికి సంబంధించిన సందేహాలను నివృత్తి చేస్తూ స్థానిక మీడియా, పత్రికలు, సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేపట్టింది. ప్రజలు దరఖాస్తు ప్రక్రియను సులభంగా అర్థం చేసుకుని పథక ప్రయోజనాలను పొందేలా అవగాహన కార్యక్రమాలను నిర్వహించింది.

20.33 లక్షల గృహాలకు రూఫ్‌టాప్ సోలార్ -- తెలంగాణ ప్రభుత్వ కార్యక్రమం
రాష్ట్రంలో పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని విస్తరించేందుకు తెలంగాణ ప్రభుత్వం యుటిలిటీ లెడ్ అగ్రిగేషన్ (ఖూూ) విధానంలో 20.33 లక్షల గృహాలకు మొత్తం 4,066 మెగావాట్ల సామర్థ్యంతో రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థలను ఏర్పాటు చేయడానికి 2025 నవంబర్ 15న ఆమోదం తెలిపింది. ఈ కార్యక్రమానికి ఎ+=జుణజూ అమలు సంస్థగా వ్యవహరిస్తోంది. గృహ జ్యోతి పథకాన్ని పీఎం సూర్య ఘర్‌తో అనుసంధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎ+తూాణజూ పరిధిలోని 10,11,533 గృహాలకు సంబంధించి 2,023 మెగావాట్ల సామర్థ్యాన్ని లక్ష్యంగా నిర్దేశించారు. మొదటి విడతలో 20,175 సోలార్ ఇన్‌స్టాలేషన్లకు కేంద్ర నూతన, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ (వీచీ=జు) సూత్రప్రాయ అనుమతి ఇచ్చింది.

గ్రామాల సోలారైజేషన్‌కు రూ.943.47 కోట్ల మంజూరు
గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛమైన ఇంధన వినియోగాన్ని పెంపొందించేందుకు తెలంగాణ ప్రభుత్వం జీ.ఓ.ఆర్టీ. నెం.23, తేదీ 09.05.2025, జీ.ఓ.ఆర్టీ. నెం.49, తేదీ 17.11.2025 ద్వారా రూ.943.47 కోట్ల పరిపాలనా మంజూరు ఇచ్చింది. ఈ కార్యక్రమంలో 80 గ్రామాల్లోని 40,349 గృహాలకు సుమారు 81 మెగావాట్ల సామర్థ్యంతో సోలార్ సదుపాయాలు కల్పించనున్నారు. ఇందులో ఎ+తూాణజూ పరిధిలోని 43 గ్రామాల్లో 14,898 గృహాలు ఉన్నాయి. అదేవిధంగా 16,805 వ్యవసాయ పంపుసెట్లకు సుమారు 126 మెగావాట్ల సామర్థ్యంతో సోలార్ సదుపాయం కల్పించే కార్యక్రమం చేపట్టారు. వీటిలో ఎ+తూాణజూ పరిధిలో 8,964 వ్యవసాయ పంపుసెట్లు ఉన్నాయి.

ఎ+తూాణజూ పరిధిలో సౌర విద్యుత్ కార్యక్రమాల పురోగతి
2026 అక్టోబర్ 9 నాటికి ఎ+తూాణజూ పరిధిలో నెట్ మీటరింగ్ విభాగంలో 30,259 నమోదు కాగా, 29,777 వ్యవస్థలు ఏర్పాటు చేసి 640.852 మెగావాట్ల సామర్థ్యాన్ని సాధించారు. పీఎం సూర్య ఘర్ పథకం కింద 44,662 నమోదు కాగా, 29,816 వ్యవస్థలు ఏర్పాటు చేసి 125.613 మెగావాట్ల సామర్థ్యాన్ని సాధించారు. మోడల్ సోలార్ విలేజ్ కార్యక్రమంలో 4,335 నమోదు కాగా, 3,190 వ్యవస్థలు ఏర్పాటు చేసి 6.407 మెగావాట్ల సామర్థ్యం నమోదైంది. పీఎం కుసుమ్ కాంపోనెంట్-ూూ కింద 720 విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు (ఢూూం) కుదరగా, 35 వ్యవస్థలు ఏర్పాటు చేసి 59 మెగావాట్ల సామర్థ్యం నమోదైంది.
ఈ వివరాల ప్రకారం, పేర్కొన్న విభాగాలన్నింటిలో కలిపి 79,976 నమోదులు, 62,818 ఇన్‌స్టాలేషన్లు, 831.872 మెగావాట్ల సామర్థ్యం నమోదైనట్లు ఎ+తూాణజూ గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

సౌర విద్యుత్‌తో విద్యుత్ పొదుపు -- పర్యావరణ పరిరక్షణ
రూఫ్‌టాప్ సోలార్ ద్వారా గృహ వినియోగదారులు తమ విద్యుత్ అవసరాల్లో కొంత భాగాన్ని సొంతంగా ఉత్పత్తి చేసుకోవచ్చు. దీనివల్ల గ్రిడ్ నుంచి తీసుకునే విద్యుత్ పరిమాణాన్ని తగ్గించుకునే అవకాశం ఉంటుంది. వినియోగానికి మించి ఉత్పత్తి అయిన విద్యుత్‌ను గ్రిడ్‌కు అందించినప్పుడు, వర్తించే నిబంధనలు, నెట్ మీటరింగ్ విధానం ప్రకారం ప్రయోజనాలు పొందవచ్చు. సౌర విద్యుత్ వినియోగం ద్వారా సంప్రదాయ ఇంధన వనరులపై ఆధారపడటాన్ని తగ్గించడంతో పాటు, స్వచ్ఛమైన ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడవచ్చు.

ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆలోచనలకు అనుగుణంగా హరిత ఇంధన విస్తరణ
ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్రంలో పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని విస్తరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. గృహ వినియోగదారులు రూఫ్‌టాప్ సోలార్‌ను స్వీకరించడం ద్వారా విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించుకోవడంతో పాటు, స్వచ్ఛమైన ఇంధన వినియోగంలో భాగస్వాములు కావచ్చని ఎ+తూాణజూ పేర్కొంది
ఎ+తూాణజూ సీఎండీ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ అర్హులైన గృహ వినియోగదారులు పీఎం సూర్య ఘర్ పథకం కింద అందుబాటులో ఉన్న కేంద్ర సబ్సిడీ ప్రయోజనాలను సద్వినియోగం చేసుకుని తమ ఇళ్లపై రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలి. పథకంపై అవగాహన కల్పించడంతో పాటు, దరఖాస్తు ప్రక్రియను సులభతరం చేసేందుకు ఎ+తూాణజూ నిరంతరం చర్యలు తీసుకుంటోంది. విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించుకుంటూ, స్వచ్ఛమైన ఇంధన వినియోగాన్ని పెంపొందించడంలో ప్రతి గృహ వినియోగదారుడు భాగస్వామి కావాలి" అని ఎ+తూాణ-జూ సీఎండీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ పిలుపునిచ్చారు.

ప్రజలకు ఎ+తూాణజూ విజ్ఞప్తి
అర్హులైన గృహ వినియోగదారులు పీఎం సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకుని రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలని ఎ+తూాణజూ విజ్ఞప్తి చేస్తోంది. ఆసక్తి గల వినియోగదారులు ష్ట్రజూం://జూఎంబతీఖుస్త్రష్ఘుతీ.స్త్రశీజ.ఱఅ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. మరిన్ని వివరాలు, మార్గదర్శకత్వం కోసం సమీపంలోని విద్యుత్ సెక్షన్ లేదా డివిజన్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చు.
సౌర విద్యుత్‌ను స్వీకరించండి -- విద్యుత్ ఖర్చులను తగ్గించుకోండి -- హరిత తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములు కండి.

## ఖాదీ 5ఖ రన్‌ను విజయవంతంగా నిర్వహించిన నిఫ్ట్ హైదరాబాద్ --- 150 మంది విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది ఉత్సాహభరిత భాగస్వామ్యం

- 'ఖాదీలో కదలండి -- భారతదేశాన్ని ముందుకు నడిపించండి' నినాదంతో భారతీయ వస్త్ర వారసత్వం, యువత, సమకాలీన ఫ్యాషన్‌కు ప్రోత్సాహం

**హైదరాబాద్, 10 అక్టోబర్**
నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ (నిఫ్ట్), హైదరాబాద్, నాబార్డ్ (చీూదీూ=ఐ), మై భారత్ (వీఎ దీష్ఘుతీఫ్) సంస్థల సహకారంతో నిర్వహించిన 'ఖాదీ 5ఖ రన్ -- "వీశీజవ ఱఅ ఖష్ఘుఎఱ, వీశీజవ ×అఎఱఖు"' కార్యక్రమం 10 అక్టోబర్ 2026న విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నిఫ్ట్‌కు చెందిన 150 మంది విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని, భారతీయ వస్త్ర వారసత్వాన్ని గౌరవిస్తూ ఖాదీ ప్రాధాన్యతను సమకాలీన సమాజంలో విస్తృతంగా ప్రచారం చేశారు.
విద్యార్థుల నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమం, భారత స్వాతంత్ర్య ఉద్యమంతో చారిత్రకంగా అనుబంధం కలిగిన ఖాదీని నేటి యువత జీవనశైలిలో భాగంగా ప్రోత్సహించడమే లక్ష్యంగా నిర్వహించబడింది. ఫ్యాషన్, డిజైన్, సంప్రదాయ హస్తకళలను అనుసంధానిస్తూ నిర్వహించిన ఈ 5 కిలోమీటర్ల పరుగు, ఖాదీని ఆధునిక జీవనశైలికి అనుగుణంగా ఎలా మలచుకోవచ్చో చాటిచెప్పింది. ప్రత్యేకంగా రూపొందించిన ఖాదీ రన్నింగ్ వెస్ట్లు ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.
నిఫ్ట్ హైదరాబాద్ ప్రాంగణంలో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం పాల్గొనేవారి సమావేశం, జుంబా మరియు వార్మప్ సెషన్ నిర్వహించారు. నిఫ్ట్ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ డా. మాలిని ఐ. స్వాగత ప్రసంగం చేశారు. అనంతరం నిఫ్ట్ గేట్ నంబర్ 3 వద్ద జెండా ఊపి పరుగు కార్యక్రమాన్ని






ప్రారంభించారు. పాల్గొనేవారు నిర్ణీత మార్గంలో 5ఖ పరుగును పూర్తి చేసి తిరిగి నిఫ్ట్ ప్రాంగణానికి చేరుకున్నారు. అనంతరం సమూహ ఛాయాచిత్రంతో కార్యక్రమం ముగిసింది.
ఈ కార్యక్రమంలో నిఫ్ట్ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ డా. మాలిని దివాకళ, జాయింట్ డైరెక్టర్ పృథ్వీరాజ్ మాల్, ఫ్యాషన్ టెక్నాలజీ విభాగం క్యాంపస్ కోఆర్డినేటర్ మరియు ఈవెంట్ కోఆర్డినేటర్ తాడేపల్లి శ్రీవాణి, నాబార్డ్ జనరల్ మేనేజర్ శ్రీమతి రామలక్ష్మి పెనుగొండ, నాబార్డ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీ నగేష్ కోట్లవార్ పాల్గొన్నారు.
నిఫ్ట్ విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది కలిపి 150 మంది పాల్గొనడం ద్వారా భారతీయ సంప్రదాయ హస్తకళలను పరిరక్షించడంలో, వాటిపై యువతలో అవగాహన పెంపొందించడంలో విద్యాసంస్థల పాత్ర ప్రాధాన్యత సంతరించుకుంది. నిఫ్ట్ హైదరాబాద్, నాబార్డ్ మరియు మై భారత్ సంస్థల సహకారం ద్వారా భారతీయ వస్త్ర వారసత్వం, యువత భాగస్వామ్యం, సమకాలీన డిజైన్‌ల మధ్య అనుసంధానం మరింత బలపడింది.
"వీశీజవ ఱఅ ఖష్ఘుఎఱ, వీశీజవ ×అఎఱఖు" అనే నినాదం ఈ కార్యక్రమ ప్రధాన సందేశాన్ని ప్రతిబింబించింది. ఖాదీ కేవలం గత చరిత్రకు ప్రతీక మాత్రమే కాదని, మారుతున్న తరాలకు అనుగుణంగా అభివృద్ధి చెందగల సజీవ సంప్రదాయమని ఈ కార్యక్రమం చాటిచెప్పింది. ఫ్యాషన్ విద్య ద్వారా భారతీయ సంప్రదాయ నైపుణ్యాలు, సాంస్కృతిక గుర్తింపు, ఆధునిక డిజైన్‌లను అనుసంధానించవచ్చని నిఫ్ట్ హైదరాబాద్ ఈ కార్యక్రమం ద్వారా తెలియజేసింది.
ఖాదీ 5ఖ రన్ విజయవంతంగా నిర్వహించబడటం ద్వారా భారతీయ వారసత్వం, ఫ్యాషన్, సమాజ భాగస్వామ్యాన్ని ఒకే వేదికపైకి తీసుకువచ్చి, యువతలో ఖాదీ పట్ల నూతన ఆసక్తిని పెంపొందించే దిశగా నిఫ్ట్ హైదరాబాద్ మరో ముందడుగు వేసింది.

నిఫ్ట్ హైదరాబాద్ గురించి
నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ (నిఫ్ట్), హైదరాబాద్, భారతదేశంలోని ప్రముఖ ఫ్యాషన్ విద్యాసంస్థల నెట్‌వర్క్‌లో భాగంగా ఫ్యాషన్ విద్య, డిజైన్, ఆవిష్కరణలు మరియు అనుబంధ సృజనాత్మక రంగాల అభివృద్ధికి కృషి చేస్తోంది.

## అమ్మ నాన్న లేని బాలికకు అండగా నిలిచిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు

- బాలిక మనస్విని యోగ క్షేమాలు అడిగి.. ఉన్నత విద్యకు భరోసానిచ్చిన మంత్రి...
- డాక్టర్ అవుతానన్న బాలిక లక్ష్యాన్ని, పట్టుదలను మెచ్చుకున్న మంత్రి
- "కోమటి రెడ్డి ప్రతీక్ ఫౌండేషన్" ద్వారా బాలిక కోరుకున్న డాక్టర్ విద్య చదివిస్తానని మంత్రి హామీ
- ప్రస్తుతం ఖర్చుల నిమిత్తం 50వేల ఆర్థికసాయం అందించిన మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గారు



**హైదరాబాద్: అక్టోబర్ 10**
తల్లిదండ్రులను కోల్పోయి ఇబ్బందిపడుతున్న నిరుపేద బాలికకు తాను అండగా ఉంటానని,ఉన్నత చదువులకు అయ్యే ఖర్చునంతా భరిస్తానని
రాష్ట్ర రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మరోసారి తన మంచి మనసు చాటుకున్నారు.
ఉమ్మడి నల్గొండ జిల్లా, కట్టంగూర్ మండలం, చండూర్ గ్రామానికి చెందిన రాజగోపాల మనస్విని అనే బాలికకు తల్లితండ్రులు ఇద్దరూ లేకపోవడంతో, ప్రస్తుతం ఆమె పెద్దమ్మ వద్ద ఉంటూ చదువుకుంటోంది.
స్థానిక నాయకుల ద్వారా...
శనివారం హైదరాబాద్‌లో మంత్రిని కలిసిన సదరు బాలిక,కుటుంబ సభ్యులు అమ్మాయి ఎదుర్కొంటున్న ఇబ్బందులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.
ఈసందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి బాలికతో ఎంతో ఆప్యాయంగా మాట్లాడి, ఆమె యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.
"ప్రస్తుతం ఏం చదువుతున్నావు? భవిష్యత్తులో ఏం కావాలనుకుంటున్నావు?" అని మంత్రి ప్రశ్నించగా...తాను ప్రస్తుతం 10వ తరగతి చదువుతున్నానని, భవిష్యత్తులో బాగా చదువుకొని 'డాక్టర్' కావాలనేది తన లక్ష్యమని బాలిక మనస్విని తెలిపింది.
ఆ బాలిక లక్ష్యాన్ని, పట్టుదలను మెచ్చుకున్న మంత్రి.. 'ప్రతీక్ ఫౌండేషన్' ద్వారా ఆమె ఉన్నత విద్యకు కావాల్సిన పూర్తి సహాయాన్ని అందజేస్తామని హామీ ఇచ్చారు.బాలిక భవిష్యత్తుకి అన్ని విధాలా అండగా ఉంటానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు.
మంత్రి వెంట ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,తదితరులు ఉన్నారు.

# ఎంఎస్ఎంఈల కోసం 'సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్'

- సమస్యల పరిష్కారానికి నెలకోసారి "ఎంఎస్ఎంఈ గ్రీవెన్స్ డే"
- నగరంలోని పారిశ్రామిక వాడల అభివృద్ధికి చర్యలు
- "ఎల్ యూబీ ఎంఎస్ఎంఈ సౌత్ ఇండియా సమ్మిట్"లో మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్ అక్టోబర్ 10**
రాష్ట్రంలోని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల(ఎంఎస్ఎంఈ)ను మరింత బలోపేతం చేసేందుకు ప్రత్యేకంగా 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వెల్లడించారు. ఈ కేంద్రం ద్వారా "మేడ్ ఇన్ తెలంగాణ" బ్రాండ్ విశ్వవ్యాప్తమయ్యేలా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, మార్కెట్ అవకాశాలు, పెట్టుబడుల అనుసంధానం తదితర అంశాల్లో ఎంఎస్ఎంఈలకు మార్గ నిర్దేశం చేస్తామన్నారు. లఘు ఉద్యోగ్ భారతి(తెలంగాణ) ఆధ్వర్యంలో బంజారాహిల్స్ లోని తాజ్ డెక్కన్ లో శనివారం నిర్వహించిన "ఎల్ యూబీ ఎంఎస్ఎంఈ సౌత్ ఇండియా సమ్మిట్"ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ఎంఎస్ఎంఈలు లక్షలాది కుటుంబాలకు జీవనోపాధి కల్పిస్తూ పారిశ్రామికాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ఈ రంగం అభివృద్ధికి తమ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు.



దేశంలోనే తొలిసారిగా ఎంఎస్ఎంఈ పాలసీని తీసుకొచ్చిన ఘనత తెలంగాణకే దక్కిందన్నారు. క్షేత్రస్థాయిలో ఎంఎస్ఎంఈలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటికి ఆచరణాత్మక పరిష్కారాలు చూపించేందుకు నెలకోసారి ప్రత్యేకంగా గ్రీవెన్స్ డే ను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. హైదరాబాద్‌తో పాటు శివారు ప్రాంతాల్లోని పారిశ్రామిక వాడల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. తెలంగాణ ఎంఎస్ఎంఈ ఉత్పత్తులను జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానం చేసేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామన్నారు. మారుతున్న మార్కెట్ అవసరాలకు అనుగుణంగా నాణ్యత, సాంకేతికత, నైపుణ్యాభివృద్ధి, ఉత్పత్తి సామర్థ్యం పెంపుపై ఎంఎస్ఎంఈలు దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ బీఐ ఎండీ రామ్మోహన్ రావు, లఘు ఉద్యోగ్ భారతి(తెలంగాణ) ప్రతినిధులు వై.వెంకటేశ్వర్లు, కె.నరేంద్రనాథ్ దత్, ఓం అనూజ్ ఖదేల్వాల్ తదితరులు పాల్గొన్నారు.

## మెదక్‌లో దారుణం.. తల్లిపై డీజిల్ పోసి నిప్పంటించిన కుమారుడు



టేక్మాల్: మెదక్ జిల్లా టేక్మాల్ మండలం ఎల్లుపేట్‌లో దారుణం చోటు చేసుకుంది. మంత్రాలు చేస్తోందనే అనుమానంతో తల్లి సాయమ్మ(40)పై కన్న కొడుకే దాడి చేశాడు. ఆమెపై డీజిల్ పోసి నిప్పంటించాడు. కాలిన గాయాలతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. నిందితుడు 18ఏళ్ల దుర్గేశ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# ఘనంగా సిస్టా ఇంటర్నేషనల్ ప్రీ స్కూల్ తొలి వార్షికోత్సవ వేడుకలు

- రాజీవ్ కనకాల, వితికా షేరు, మోటివేషనల్ స్పీకర్ ప్రదీప్ కొండిపర్తి హాజరు



**సైబరాబాద్ అక్టోబర్ 10**
మణికొండ సిస్టా ఇంటర్నేషనల్ ప్రీ స్కూల్ తొలి వార్షికోత్సవ వేడుకలు మణికొండలో శనివారం రోజు వైభవంగా జరిగాయి. గత ఏడాది అక్టోబర్‌లో ప్రారంభమైన ఈ ప్రీ స్కూల్, చిన్నారులకు నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ, సృజనాత్మకత, చక్కని నడవడికను అలవర్చే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఈ సందర్భంగా నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలకు సినీ ప్రముఖులు, విద్యావేత్తలు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై సందడి చేశారు.
సిస్టా ఇంటర్నేషనల్ ప్రీ స్కూల్ చైర్మన్ లోహిత్ సిస్టా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు ప్రముఖ నటుడు రాజీవ్ కనకాల, నటి వితికా షేరు, మోటివేషనల్ స్పీకర్ ప్రదీప్ కొండిపర్తి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. చిన్నారుల ప్రతిభను ప్రతిబింబించేలా రూపొందించిన కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.
ఈ సందర్భంగా మోటివేషనల్ స్పీకర్ ప్రదీప్ కొండిపర్తి మాట్లాడుతూ, సిస్టా ఇంటర్నేషనల్ ప్రీ స్కూల్ తొలి వార్షికోత్సవంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. చైర్మన్ లోహిత్ సిస్టాకు విద్యారంగంపై స్పష్టమైన దృక్పథం, ముందుచూపు ఉన్నాయని ప్రశంసించారు. చిన్నారులకు విద్యతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణను నేర్పించే విద్యాసంస్థను ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.
నటుడు రాజీవ్ కనకాల మాట్లాడుతూ, సిస్టా స్కూల్ యాజమాన్యంతో తనకు మంచి అనుబంధం ఉందన్నారు. చిన్నారులకు అందించాల్సిన విద్య, నేర్పించాల్సిన అంశాలపై తన అభిప్రాయాలను పంచుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి వచ్చానని తెలిపారు. అయితే, స్కూల్ ప్రదర్శించిన ఆడియో-విజువల్ ప్రజెంటేషన్ చూసిన తర్వాత, తాను చెప్పాలనుకున్న అనేక అంశాలు ఇప్పటికే పాఠ్యప్రణాళికలో భాగంగా ఉండటం ఆశ్చర్యం కలిగించిందన్నారు. సిస్టా ఇంటర్నేషనల్ ప్రీ స్కూల్ రాబోయే 25 సంవత్సరాల్లో మరిన్ని విజయాలు సాధించి, ఎంతోమంది చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేయాలని ఆకాంక్షించారు.
నటి వితికా షేరు మాట్లాడుతూ, స్కూల్‌లో చిన్నారులను చూడటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో పాఠశాల విద్య ఎంతో కీలకమని పేర్కొన్నారు. తాను ఈ స్థాయికి చేరుకోవడంలో తన తల్లి అందించిన ప్రోత్సాహం, చిన్నప్పటి నుంచి తీసుకున్న జాగ్రత్తలు ముఖ్యపాత్ర పోషించాయని తెలిపారు. చిన్నారుల ఎదుగుదలలో ప్రీ స్కూల్ విద్యకు ఎంతో ప్రాధాన్యం ఉందని చెబుతూ, సిస్టా ఇంటర్నేషనల్ ప్రీ స్కూల్‌పై తన అభిమానాన్ని వ్యక్తం చేశారు.
సిస్టా ఇంటర్నేషనల్ ప్రీ స్కూల్ చైర్మన్ లోహిత్ సిస్టా మాట్లాడుతూ, తన చిన్ననాటి అనుభవాలే ఈ స్కూల్ ఏర్పాటుకు ప్రేరణగా నిలిచాయని తెలిపారు. తాను చదువుకునే రోజుల్లో తనకు నచ్చిన విధానంలో విద్యను అభ్యసించే అవకాశం ఉంటే బాగుండేదని భావించేవాడినని చెప్పారు. చిన్నారులకు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా, వారి ఆసక్తులు, అభిరుచులకు తగిన విధంగా ప్రీ స్కూల్ స్థాయి నుంచే నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో ఈ సంస్థను ప్రారంభించినట్లు వివరించారు. ఇతర వ్యాపారాలతో పాటు ఈ విద్యాసంస్థ తనకు ఎంతో భావోద్వేగ అనుబంధాన్ని కలిగించిందని, తొలి వార్షికోత్సవాన్ని ఇంత ఘనంగా నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు.
కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ మోఘోష్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ప్రముఖ వ్యాఖ్యాత నిహారిక కార్యక్రమాన్ని ఆసక్తికరంగా నిర్వహించారు. కూచిపూడి నృత్య నిర్వాహకురాలు శోభ గోపు ఆధ్వర్యంలో కౌస్తుభ కూచిపూడి బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్యం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. చిన్నారుల ఉత్సాహం, సాంస్కృతిక ప్రదర్శనలు, అతిథుల సందేశాలతో సిస్టా ఇంటర్నేషనల్ ప్రీ స్కూల్ తొలి వార్షికోత్సవ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ముగిశాయి.

# సంక్షేమ పథకాలే కాంగ్రెస్ విజయానికి బలం

- ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించాలి
- సర్వోత్తమ్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి..
- కాంగ్రెస్ శ్రేణులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపు

**హైదరాబాద్ అక్టోబర్ 10**
ఖమ్మం--నల్గొండ--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించేందుకు పార్టీ శ్రేణులంతా సమష్టిగా కృషి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టి, అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయించాలని సూచించారు. ఖమ్మం పట్టణంలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.
ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మెజారిటీ సాధించాలంటే పక్కా కార్యాచరణతో ముందుకు సాగాలని భట్టి విక్రమార్క అన్నారు. జిల్లా స్థాయి సమావేశం అనంతరం ఐదు శాసనసభ నియోజకవర్గాల్లో సమావేశాలు నిర్వహించాలని, ఆ తర్వాత మండల, గ్రామస్థాయిల్లో సమావేశాలు ఏర్పాటు చేసి పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ప్రతి శాసనసభ నియోజకవర్గానికి సీనియర్ నాయకుడిని ఇన్‌ఛార్జిగా నియమించి, వారి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. గతంలో ఓటరుగా నమోదైన వారు సైతం ప్రస్తుత ఎన్నికల ప్రక్రియకు అనుగుణంగా మళ్లీ నమోదు చేసుకోవాల్సి ఉంటుందని వివరించారు. కాంగ్రెస్ కుటుంబాల్లోని పట్టభద్రులను గుర్తించి, వారంతా ఓటర్లుగా నమోదయ్యేలా చూడాలని చెప్పారు. అనంతరం తటస్థ ఓటర్లను, ప్రభుత్వ సంక్షేమ పథకాల పట్ల సానుకూలంగా ఉన్న ఇతర వర్గాల పట్టభద్రులను కలిసి పార్టీ అభ్యర్థికి మద్దతు కూడగట్టాలని సూచించారు.

**3.42 కోట్ల మందికి సన్నబియ్యం పంపిణీ**
కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్న ప్రయోజనాలను ఇంటింటికీ వివరించాలని భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. రాష్ట్రంలో సుమారు కోటి 15 లక్షల కుటుంబాలు ఉండగా, దాదాపు కోటి 6 లక్షల కుటుంబాలకు చెందిన 3 కోట్ల 42 లక్షల మందికి ప్రతి నెలా ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. బహిరంగ మార్కెట్‌లో అధిక ధరకు లభించే సన్నబియ్యాన్ని పేదలకు ఉచితంగా అందించడం ద్వారా ప్రభుత్వం వారికి అండగా నిలుస్తోందన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొంటూ, సుమారు 72 లక్షల మంది రైతులకు రైతు భరోసా ఆర్థిక సహాయం అందించామన్నారు. గృహజ్యోతి పథకం కింద సుమారు 53 లక్షల మందికి నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని సుమారు 30 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ పథకాల వల్ల కుటుంబాలపై విద్యుత్ బిల్లుల భారం తగ్గుతోందని చెప్పారు. సామాజిక భద్రతలో భాగంగా సుమారు 43 లక్షల మందికి చేయూత పింఛన్లు అందిస్తున్నామని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రాష్ట్రంలోని కోటి 6 లక్షల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ. 10 లక్షల వరకు వైద్య చికిత్స పొందే అవకాశం కల్పిస్తున్నామని వివరించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్రమైన అనారోగ్య సమస్యలతో ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఈ పథకం అండగా నిలుస్తోందన్నారు. విద్యార్థుల చదువుకు ఆర్థిక ఇబ్బందులు ఆటంకం కాకూడదనే ఉద్దేశంతో సుమారు 12.5 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను నేరుగా వారి ఖాతాల్లో జమ చేసే విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న సుమారు 27 లక్షల మంది విద్యార్థులకు ఉదయం అల్పాహారంతో పాటు ఒక గ్లాసు పాలు అందించే కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం విజయవంతంగా నిర్వహిస్తుందని వివరించారు.

**ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం**
రాష్ట్రంలో ఇల్లు లేని పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పెద్ద ఎత్తున అమలు చేస్తున్నామని చెప్పారు. తొలి దశలో 4.5 లక్షల ఇళ్లకు ఒక్కో ఇంటికి రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించే కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. రెండో దశలో మరో 2.5 లక్షల ఇళ్లను మంజూరు చేసే దిశగా, ఒక్కో నియోజకవర్గానికి 2,000 ఇళ్ల చొప్పున ముందుకు సాగుతున్నామని వివరించారు. హైదరాబాద్‌లోనూ పేదలకు లక్ష ఇళ్ల నిర్మాణం చేపడుతున్నామని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం 40 వేలకోట్ల రూపాయలు వెచ్చిస్తున్నదని చెప్పారు.

**ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రతే లక్ష్యం**
ఇందిరమ్మ జయంతి సందర్భంగా నవంబర్ 19న ఇందిరమ్మ బీమా పథకాన్ని ప్రారంభించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. కుటుంబానికి ఆదాయాన్ని సమకూర్చే పెద్ద వ్యక్తి ప్రమాదవశాత్తు మరణిస్తే, ఆ కుటుంబానికి రూ. 5 లక్షల బీమా సాయం అందించేలా ఈ పథకాన్ని రూపొందిస్తున్నామని వివరించారు. కులం, మతం, ప్రాంతం వంటి భేదాలు లేకుండా తెలంగాణలోని కుటుంబాలకు భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.
ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలను కరపత్రాల రూపంలో రూపొందించి ప్రతి ఇంటికీ అందించాలని భట్టి విక్రమార్క పార్టీ నాయకులకు సూచించారు.

**కాంగ్రెస్‌కు అంకితమైన కుటుంబం నుంచి సర్వోత్తమ్ రెడ్డి**
రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీతో సుదీర్ఘ అనుబంధం ఉందని పేర్కొన్నారు. రాంరెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర్ రెడ్డి వంటి నాయకుల కుటుంబం పార్టీకి అవసరమైన ప్రతి సందర్భంలో అండగా నిలిచిందన్నారు. కాంగ్రెస్ కోసం నిబద్ధతతో పనిచేసిన ఈ కుటుంబాన్ని పార్టీ ఎప్పటికీ మరిచిపోదని చెప్పారు. సర్వోత్తమ్ రెడ్డిని కేవలం ఒక అభ్యర్థిగా కాకుండా కాంగ్రెస్ పార్టీ ప్రతినిధిగా భావించి ఆయన విజయం కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఓటరు నమోదు నుంచి ఎన్నికల్లో ఓటు వేసే వరకు ప్రతి దశలోనూ అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీకి బలమైన పునాది ఉన్న ప్రాంతమని పేర్కొంటూ, అదే ఐక్యతను పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో చాటాలని, రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్ మట్ట రాగమయి కోరం కనకయ్యలు ప్రసంగించారు. ఈ సమావేశానికి డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ అధ్యక్షత వహించారు.

# బల్మూరి వెంకట్ కాయ కచోరీ లీడర్ అని

**హైదరాబాద్ అక్టోబర్ 10**
కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ చిరుమళ్ళ రాకేష్ కుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ఎప్పుడూ వ్యక్తిగత దూషణలకు పాల్పడలేదనీ గుర్తు చేశారు కొంతమంది ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారుబల్మూరి వెంకట్ కాయ కచోరీ లీడర్ అని బల్మూరి వెంకట్ ఎం.బి.బి.ఎస్ పదేళ్ళు చదివారుబల్మూరి వెంకట్ కు కాయ కచోరీని గాంధీ భవన్ కు పంపిస్తున్నాంలిఅని పేర్కొన్నారు బల్మూరి వెంకట్ మొదటి భార్యకు ద్రోహం చేశారుబల్మూరి వెంకట్ తన భార్యకు రెడ్ హ్యాండెడ్ గా దొరికారనీ కేటీఆర్ పై మాట్లాడటానికి బల్మూరి వెంకట్ ఎవడనీ వ్యాఖ్యలు చేశారు హుజూరాబాద్ లో రేవంత్ రెడ్డి,బల్మూరి వెంకట్ బీజేపీని గెలిపించారు9వ తేదీన మేము దుబాయ్ పోవాలనీ బల్మూరి వెంకట్ కు ఎమ్మెల్సీ పదవి ఎలా వచ్చిందనీ ఎవరెవరికి బల్మూరి వెంకట్ సూట్ కేసులు మోశారో తెలుసురేవంత్ రెడ్డి 50 లక్షలతో ప్రభుత్వాన్ని కూల్చడానికి ప్రయత్నం చేస్తూ పట్టుబడ్డారన్నారు రెండవ సారి పర్మిషన్ లేకుండా ఇంటిపై డ్రోన్ ఎగురవేసి పట్టుబడ్డారనీ రాహుల్ గాంధీ డ్రగ్స్ తీసుకుని బారికేడ్లపై ఎక్కారులిమేము తిట్టాలంటే రేవంత్ రెడ్డిని,రాహుల్ గాంధీని తిడతామనీ తెలిపారు లిపెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ పెర్ఫార్మన్స్ 11 శాతం ఉందనీ లిఎంపీ ల్యాడ్స్ ఖర్చు పెట్టడం గడ్డం వంశీకి చేతకావడం లేదనీ గడ్డం వెంకటస్వామిని గౌరవించింది కేసీఆర్ట్యాంక్ బండ్ పై కాకా విగ్రహాన్ని కేసీఆర్ పెట్టారనీ గుర్తు చేశారు గడ్డం వంశీకృష్ణను పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎవరూ రానివ్వరనీ మూడేళ్లలో మెడికల్ బోర్డు పెట్టడం గడ్డం వంశీ కృష్ణకు చేతకావడం లేదుబల్మూరి వెంకట్ కు కాయ కచోరీ ఎల్పీ ఆఫీస్ కు,విప్ ఆఫీస్ కు,ఇంటికి పంపిస్తామన్నారు ..డ్రగ్స్ గురించి మాట్లాడుతున్నాడు రేవంత్ ఉస్మానియా యూనివర్సిటీ



కి వెయ్యి కోట్లిస్తానని ఎగొట్టారు ఓయూలో గంజాయి మొక్కలు సాగవుతున్నందుకు రేవంత్ విద్యామంత్రిగా సిగ్గు పడాలనీ నైనీ కోల్ బ్లాక్ గురించి గడ్డం వంశీ కృష్ణ భట్టి అంకుల్ ను ఎందుకు అడగడం లేదు కే టీ ఆర్ ను అంకుల్ అంటున్న వంశీ కంకులు తీస్తాం అని మండిపడ్డారు ...బీ ఆర్ ఎస్ నేత గౌతమ్ ప్రసాద్ మాట్లాడుతూ పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ హెయిర్ ట్రాన్స్ ప్లాంటేషన్ గురించి మాట్లాడటానికి ఎంపీ అయ్యారా...?గడ్డం వంశీ కృష్ణను ఎంపీగా పెద్దపల్లి ప్రజలు గెలిపించింది అందుకేనా...?పెదపల్లి పార్లమెంట్ పరిధిలో 4,200 కోట్ల రైల్వే ప్రాజెక్టు పనులు పెండింగ్ లో ఉన్నాయనీ అన్నారు పెద్దపల్లి ఎంపీగా గడ్డం వంశీకృష్ణ చేసింది ఏంటి..?నీ అయ్య రాష్ట్రానికి కార్మిక శాఖ మంత్రిగా ఉండి ఏం పీకుతున్నారులిపూటకో పార్టీ మారడం గడ్డం వివేక్ వెంకటస్వామి ఫ్యామిలీకి అలవాటు అని తనుగుల చెక్ డ్యామ్ పేల్చివేస్తే గడ్డం వంశీకృష్ణ ఏం చేశారు గడ్డం వంశీకృష్ణ వెంట్రుక కృష్ణగా మారారన్నారు

# ఫలక్ నుమా ఖాళీ మాతా మందిరం వద్ద భక్తులకు సరైన వసతులు కల్పించాలి

- వేలాది మంది భక్తులు వచ్చే చోట కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయటం ప్రభుత్వం బాధ్యత
- తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత
- ఫలక్ నుమా ఖాళీ మాతా ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేసిన టీఆర్ఎస్ చీఫ్



**హైదరాబాద్ : అక్టోబర్ 10**
పాతబస్తీలోని ఫలక్ నుమా ఖాళీ మాతా ఆలయంలో భక్తులకు కనీస సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్నారని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం వేలాదిగా భక్తులు వచ్చే ఆలయంలో కనీస సౌకర్యాలు కల్పించకపోవటం విచారకరమన్నారు. శుక్రవారం ఫలక్ నుమా ఖాళీ మాతా మందిరాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. పాతబస్తీలోని ఖాళీ మాతా ఆలయమంటే హైదరాబాద్ ప్రజలకు ఎంతో నమ్మకమని, భక్తులకు కొంగు బంగారమని చెప్పారు. అలాంటి ఆలయంలో భక్తులకు కనీస సౌకర్యాలు లేవని చెప్పారు. ఆలయం వద్ద సరైన రోడ్డు మార్గం లేదని, మహిళలకు వాష్ రూమ్ లు కూడా లేని పరిస్థితి ఉందన్నారు. చుట్టు రైల్వే ల్యాండ్స్, పక్కనే స్మశానం ఉండటంతో రోడ్డు వేసే పరిస్థితి కూడా లేదన్నారు. ఎండోమెంట్ డిపార్ట్ మెంట్, అదే విధంగా రైల్వే అధికారులతో మాట్లాడి ఇక్కడ రోడ్లు వేసేలా, ఆలయంలో వసతులు కల్పించే విధంగా తన వంతు ప్రయత్నం చేస్తానని చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే కూడా ఈ విషయంలో చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.

**బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు**
అటు.. నేటి నుంచి బతుకమ్మ పండుగ ప్రారంభం కానున్న సందర్భంగా తెలంగాణ ప్రజందరికీ కవిత బతుకమ్మ శుభాకాంక్షలు తెలుపుతూ ఎక్స్ లో ట్వీట్ చేశారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను తెలంగాణ ఆడబిడ్డందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక అన్నారు. నాడు తెలంగాణ రాష్ట్ర సాధనకు బతుకమ్మను సాంస్కృతిక వారధిగా మలుచుకున్న మనమంతా..ఇప్పుడు సకల జనుల వికాసం, బహుజన తెలంగాణ సాధన కోసం బతుకమ్మలో గౌరమ్మలా ఒదిగి కలిసి పనిచేద్దామన్నారు.

# కూకట్‌పల్లి నియోజకవర్గ మైనారిటీ వైస్ చైర్మన్ ఎం.డి. నయీమ్‌కు ఘన సన్మానం

కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ వైస్ చైర్మన్‌గా నియమితులైన ఎం.డి. నయీమ్ శనివారం రోజు లికూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, ట్రాజజ వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు.
ఈ సందర్భంగా శ్రీ హేమ దుర్గా భవన్‌లోని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బండి రమేష్ ఎం.డి. నయీమ్ కి శాలువా కప్పి, స్వీట్లు అందించి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.
ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మైనారిటీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు, పార్టీకి మంచి సేవలు అందించాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, రమేష్, తుము సంతోష్, మోసిన్, నజీర్, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పూల పండుగకు పులకించిన గంగుల నివాసం



**సంప్రదాయాల సోయగం.. సంస్కృతి వైభవం**
**అంగరంగ వైభవంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు**

**కరీంనగర్: అక్టోబర్ 10**
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సంబరాలు మాజీ మంత్రి, కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ నివాసంలో అంబరాన్నంటాయి. పూలను దైవస్వరూపంగా భావించి ప్రకృతిని ఆరాధించే తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయ పండుగ ఎంగిలిపూల బతుకమ్మను గంగుల కుటుంబ సభ్యులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మల నడుమ సంప్రదాయ పాటలు, ఆటలతో ఇంటి ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది.వివిధ రకాల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను ఇంటి వాకిట్లో కొలువుదీర్చి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు రకాల నైవేద్యాలను సమర్పించి బతుకమ్మకు భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం సంప్రదాయ బతుకమ్మ పాటలు ఆలపిస్తూ, లయబద్ధంగా చప్పట్లు కొడుతూ బతుకమ్మ చుట్టూ ఆడిపాడారు. తరతరాలుగా వస్తున్న తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను గుర్తుచేసుకుంటూ కుటుంబ సభ్యులంతా ఒకచోట చేరి వేడుకల్లో పాల్గొన్నారు.ఈ వేడుకల్లో గంగుల కమలాకర్ సతీమణి గంగుల రజిత, గంగుల కుటుంబీకులు.. శారద, గీత, సునీత తోపాటు ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
బిజినెస్
తెలుగు దిన పత్రిక

ఆదివారం అక్టోబర్ 11, 2026

www.trinetnews.com

# వేయి స్తంభాల ఆలయంలో వైభవంగా బతుకమ్మ వేడుకలు

**•బతుకమ్మ పోటీల్లో విజేతలకు ఎమ్మెల్యే నాయిని బహుమతుల ప్రదానం**



హనుమకొండలోని చారిత్రక రుద్రేశ్వర స్వామి దేవాలయం (వేయి స్తంభాల గుడి) ప్రాంగణంలో పరాభవ నామ సంవత్సర బతుకమ్మ వేడుకలు శనివారం మహా వైభవంగా ప్రారంభమయ్యాయి. గత 50 సంవత్సరాలుగా ఆలయ ప్రాంగణంలో కులమతాలకు అతీతంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ వేడుకలను నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది కూడా వేలాది మంది మహిళలు తరలివచ్చి తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఆటపాటలతో సందడి చేశారు. తంగేడు, గునుగు తదితర రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు, వాటిపై అలంకరించిన గౌరమ్మలతో ఆలయ ప్రాంగణం పూలవనంలా మారింది. మహిళలు నూతన వస్త్రాలు, బంగారు ఆభరణాలతో అలంకరించుకుని జానపద గీతాలు ఆలపిస్తూ, కోలాటాలు ఆడుతూ, చప్పట్లు కొడుతూ ఉత్సాహంగా బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. 'ఒక్కేసి పువ్వేసి చందమామ' వంటి సంప్రదాయ బతుకమ్మ పాటలతో వేయి స్తంభాల ఆలయ పరిసరాలు మార్మోగాయి. విద్యుత్ దీపాల కాంతులతో దేవాలయ ప్రాంగణం దేదీప్యమానంగా వెలిగిపోగా, శిల్పకళా సౌందర్యం మధ్య బతుకమ్మ సంబరాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నగర పాలక సంస్థ, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో గత పదేళ్లుగా రాదే శ్యామ్ సాహితీ సంస్థ ఆధ్వర్యంలో బతుకమ్మ పాటల పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది కూడా మహిళలు పోటీల్లో పాల్గొని తమ గానంతో ప్రేక్షకులను అలరించారు. రాదే శ్యామ్ సాహితీ సంస్థ గౌరవ అధ్యక్షుడు గంగు ఉపేంద్ర శర్మ నేతృత్వంలో నిర్వహించిన ఈ పోటీల్లో విజేతలకు హనుమకొండ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఆయన సతీమణి నీలిమ బహుమతులు అందజేశారు. పోటీల్లో ప్రథమ బహుమతిని పంచనేని సుమ, ద్వితీయ బహుమతిని కట్టా సౌజన్య, తృతీయ బహుమతిని అంబటి గాయత్రి అందుకున్నారు. ఇతర ప్రతిభ కనబరిచిన మహిళలకు కన్సొలేషన్ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగలో మహిళలు తండోపతండాలుగా తరలివచ్చి ఉత్సాహంగా పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. మన పూర్వీకుల నుంచి వస్తున్న సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో బతుకమ్మ వేడుకలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొంటూ, పాల్గొన్న మహిళలందరికీ ధన్యవాదాలు తెలిపారు. మహిళలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కార్యనిర్వహణ అధికారి ధరణికోట అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మంచినీటి సౌకర్యం కల్పించడంతో పాటు ప్రసాద పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాదే శ్యామ్ సాహితీ సంస్థ ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమాచారి, ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు పల్లం రమేష్, తౌటిరెడ్డి రవీందర్ రెడ్డి, బక్కి సతీష్, మాజీ కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పుప్పాల ప్రభాకర్, బోడా డిన్నా, దేవాదాయ శాఖ సిబ్బంది, పలువురు కాంగ్రెస్ నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను తక్షణమే తొలగించాలి

**టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి డిమాండ్**



కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను తక్షణమే పదవి నుంచి తొలగించాలని టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ప్రజలు చేస్తున్న ఆందోళనలను అణచివేయడానికి అరెస్టులు, ఇతర నిర్బంధ చర్యలకు పాల్పడటం సరైన విధానం కాదని ఆయన అన్నారు. ప్రజల నిరసనలను అణచివేయాలని ప్రయత్నించినంత మాత్రాన ప్రజల అసంతృప్తిని ఆపలేరని పేర్కొన్నారు. ప్రజల ఓట్లను తొలగించే అధికారం ఎవరిచ్చారని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా దాదాపు 20 కోట్ల ఓట్లను తొలగించారన్న ఆరోపణలపై సమగ్ర వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి ఓటు హక్కు కీలకమని, అర్హులైన ఓటర్ల ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌పై ఉందని అన్నారు. ఓటర్ల జాబితాలో మార్పుల పేరుతో అర్హులైన పౌరుల ఓటు హక్కుకు నష్టం కలిగించకూడదని పేర్కొన్నారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయని, ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు విశ్వాసం కలిగించేలా సంబంధిత అధికారులు వ్యవహరించాలని శీతల రోషపతి అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు, ఎన్నికల నిర్వహణపై ప్రజల్లో వ్యక్తమవుతున్న అసంతృప్తిని ప్రభుత్వం గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో వెంకన్న, రాజేష్, నాగరాజు, నాగమణి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

ఇట్లు,
టీఎన్‌టీయూసీ, హుజూర్‌నగర్

# కాంట్రాక్టు ఉద్యోగుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

**•14,600 మంది కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి**

**•డాక్టర్ షేక్ మహబూబ్ వలి డిమాండ్**





మార్కాపురం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్) వద్ద గత నాలుగు రోజులుగా తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి సంఘీభావం తెలిపారు. నిరసన చేస్తున్న ఉద్యోగులను పరామర్శించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ పరిధిలో పనిచేస్తున్న సుమారు 14,600 మంది కాంట్రాక్టు ఉద్యోగులను తక్షణమే క్రమబద్ధీకరించాలని డాక్టర్ షేక్ మహబూబ్ వలి కోరారు. స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టులు, ఇతర పారామెడికల్ సిబ్బంది ఎన్నో సంవత్సరాలుగా వైద్య సేవలు అందిస్తున్నప్పటికీ, వారికి ఉద్యోగ భద్రత లేకపోవడం దురదృష్టకరమన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగులకు 100 శాతం గ్రాస్ వేతనాన్ని వెంటనే పునరుద్ధరించాలని, పారామెడికల్ పోస్టుల భర్తీకి రెగ్యులర్ నియామక నోటిఫికేషన్లు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

గత 10 నుంచి 16 సంవత్సరాలుగా ఉద్యోగులు ప్రజలకు నిరంతరంగా వైద్య సేవలు అందిస్తున్నారని, ముఖ్యంగా కోవిడ్-19 సమయంలో ప్రాణాలకు తెగించి ప్రజల ప్రాణాలను కాపాడేందుకు విశేష సేవలందించారని ఆయన గుర్తుచేశారు. అయినప్పటికీ వారికి ఉద్యోగ భద్రత కల్పించకపోవడం, వారి సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమని అన్నారు.

నల్ల రిబ్బన్లు ధరించి వినూత్న రీతిలో నిరసన తెలుపుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్య రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల సేవలను ప్రభుత్వం గుర్తించి, వారి న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని కోరారు.

కాంట్రాక్టు ఉద్యోగులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ వారి పక్షాన నిలుస్తుందని డాక్టర్ షేక్ మహబూబ్ వలి స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగులకు పూర్తి వేతనాలు అందేలా, ఉద్యోగ భద్రత కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ ఇమ్రాన్, కాంగ్రెస్ నాయకులు పఠాన్ రసూల్ ఖాన్, జజ్జల జి. గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పల్లెనా పూల పండుగల వేడుకలు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో బతుకమ్మ వేడుకలు ఘనంగా మొదలయ్యాయి. దీనిలో భాగంగా పినపాక మండల కేంద్రంలోని రామాలయం నందు జరిగిన బతుకమ్మ వేడుకల్లో గ్రామంలోని మహిళలు రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలు పలువురిని ఆకట్టుకున్నాయి. మండల వ్యాప్తంగా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగతో పల్లెలన్నీ పూల పరిమళాలతో పులకించిపోతున్నాయి. మండలంలోని వివిధ గ్రామాల్లో మహిళలు, యువతులు ఉత్సాహంగా పండుగ సంబరాల్లో పాల్గొంటున్నారు.

వివిధ రకాల రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను అలంకరించి, సంప్రదాయ దుస్తులు ధరించి మహిళలు వేడుకలకు సిద్ధమవుతున్నారు. గ్రామాల్లోని ప్రధాన కూడళ్లు, దేవాలయాల పరిసరాలు, వీధుల్లో బతుకమ్మల సందడి కనిపిస్తోంది. మహిళలు ఒకచోట చేరి బతుకమ్మ పాటలు పాడుతూ, సంప్రదాయ నృత్యాలతో పండుగకు మరింత శోభను తీసుకొస్తున్నారు. మండలంలోని గ్రామాల్లో బతుకమ్మ వేడుకలు ప్రారంభం కావడంతో పండుగ వాతావరణం నెలకొంది. రానున్న రోజుల్లో వేడుకలు మరింత ఉత్సాహంగా సాగనున్నాయి. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి మహిళలు బతుకమ్మ సంబరాలను ఆనందంగా జరుపుకుంటున్నారు. తెలంగాణ సంస్కృతి వైభవాన్ని చాటిచెప్పే ఈ పూల పండుగతో పినపాక మండలం పల్లెపల్లెలో సందడి నెలకొంది.

# తిమ్మాపూర్‌లో అబ్బురపరిచిన నాలుగు అడుగుల సొరకాయ!

**•జగిత్యాల జిల్లాలో వింత కాయ.. ఆసక్తిగా తిలకించిన గ్రామస్తులు**



సాధారణంగా సొరకాయలు ఒకటి నుంచి ఒకటిన్నర లేదా రెండు ఫీట్ల పొడవు మాత్రమే పెరుగుతుంటాయి. కానీ, జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం తిమ్మాపూర్ గ్రామంలో ఏకంగా నాలుగు ఫీట్లకు పైగా పొడవు పెరిగిన సొరకాయ అందరినీ అబ్బురపరిచింది. గ్రామానికి చెందిన మోతే ప్రదీప్ ఇంటి వద్ద పెరటి తోటలోని పందిరికి ఈ భారీ సొరకాయ కాయడంతో స్థానికంగా ఆసక్తికరంగా మారింది. సాధారణ సొరకాయలతో పోలిస్తే అసాధారణ పొడవుతో పెరిగిన ఈ కాయను చూసేందుకు రైతులు, గ్రామస్తులు ఆసక్తి చూపించారు. తమ ఇళ్లలోనూ కూరగాయలు పండించే వారు సైతం ఈ సొరకాయను ఆసక్తిగా తిలకిస్తూ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మోతే ప్రదీప్ మాట్లాడుతూ.. ఎలాంటి రసాయన మందులు వినియోగించకుండా, ఇంటి వద్ద ఉన్న పెరటి తోటలోనే సొరకాయ మొక్కను పెంచినట్లు తెలిపారు. సహజ పద్ధతుల్లో పెంచిన మొక్కకు పందిరిపై నాలుగు అడుగులకు పైగా పొడవున్న సొరకాయ కాయడం ఆనందంగా ఉందన్నారు. ఇంటి పెరట్లోనే సాగు చేసిన కూరగాయ మొక్కకు ఇంతటి భారీ కాయ రావడం విశేషమని గ్రామస్తులు పేర్కొన్నారు.

# పుట్టినరోజు సందర్భంగా స్వచ్ఛందంగా రక్తదానం,






జైపూర్ మండలంలోని బెజ్జాల గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త బద్రి హరీష్ తన పుట్టినరోజు సందర్భంగా శనివారం రోజున మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలోని ఐ ఆర్ సి ఎస్, రక్త నిధి కేంద్రంలో పదవసారి రక్తదానాన్ని స్వచ్ఛందంగా చేయడం జరిగింది, ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త బద్రి హరీష్ మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేయడం తనకెంతో ఆనందంగా ఉందని, రక్తదానం చేయడం వల్ల ఎన్నో ప్రాణాలను కాపాడవచ్చునని, ప్రతి ఒక్కరు రక్తదానానికి ముందుకు రావాలని అన్నారు, అనంతరం మంచిర్యాల జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో తల సేమియా, సికిల్ సెల్, పిల్లలకు, తల్లిదండ్రులకు పండ్ల పంపిణీ చేపట్టారు, ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి, రాజశేఖర్, పాల్గొన్నారు

# ఎస్సారెస్పీ నుంచి కాకతీయ ప్రధాన కాలువకు సాగునీటి విడుదల

**•సహకరించిన జువ్వాడి నర్సింగరావుకు కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు**



శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (ఎస్సారెస్పీ) నుంచి కాకతీయ ప్రధాన కాలువకు సాగునీటిని విడుదల చేయించడంలో సహకరించిన తెలంగాణ రాష్ట్ర వెల్మ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావుకు కోరుట్ల నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి లిగౌరవ శ్రీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గారు, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నేడు ఎల్‌ఎండీ ఎగువన ఉన్న కాకతీయ ప్రధాన కాలువ ఆయకట్టు పరిధికి సాగునీటి అవసరాల నిమిత్తం ౹2,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.

ఈ నీటి విడుదలతో ఆయకట్టు పరిధిలోని రైతులకు సాగునీటి అవసరాలు తీరేందుకు దోహదపడనుంది. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని సాగునీటి విడుదలకు సహకరించిన జువ్వాడి నర్సింగరావుకు కాంగ్రెస్ నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ సందర్భంగా మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జెట్టి లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముక్కెర సతీష్ కుమార్ తదితరులు జువ్వాడి నర్సింగరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# వరుస దొంగతనాలకు చెక్ 4 సభ్యుల అంతర్ జిల్లా ముఠా అరెస్ట్

**రూ.21 లక్షలకు పైగా చోరీ సొత్తు స్వాధీనం**




జిల్లాలో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న వరుస చోరీల కేసులను నల్గొండ పోలీసులు చేధించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాలతో నాంపల్లి సర్కిల్ పరిధిలో చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో మర్రిగూడ, చింతపల్లి పోలీసులు నలుగురు అంతర్ జిల్లా దొంగలను అరెస్ట్ చేశారు.

వారి నుండి 11 తులాల బంగారం, 1.5 కిలోల వెండి, 2 బైకులు, 5 మొబైల్ ఫోన్లు మొత్తం రూ. 21.05 లక్షల విలువైన సొత్తు స్వాధీనం చేసుకున్నారు.

నిందితులు

1. బొల్లెమోని అంజి స్వామి (29) – వనపర్తి
2. శివకుమార్ శివయ్య (23) – బోరబండ, హైదరాబాద్
3. సంపంగి రాజు రాము (30) – వనపర్తి
4. గోపి అరుణ్ కుమార్ (23) – మహబూబ్ నగర్

విచారణలో నిందితులు సంచలన విషయాలు చెప్పారు. పగటి పూట తాళం వేసి ఉన్న ఇళ్లను గుర్తించి, తాళాలు పగలగొట్టి చోరీలకు పాల్పడేవారు. జల్సాలకు, అప్పులు తీర్చడానికి, విలాసవంతంగా బతకడానికి 2019 నుండి 2025 వరకు వనపర్తి, నాగర్ కర్నూల్, నల్గొండ జిల్లాలోని మర్రిగూడ, చింతపల్లి, గుర్రంపోడ్, దేవరకొండ, కనగల్, సకిరేకల్ సహా 9 చోట్ల చోరీలు చేసినట్లు ఒప్పుకున్నారు.

ఈ కేసును చేధించిన మర్రిగూడ ఎస్ ఐ బి . రాంబాబు, చింతపల్లి ఎస్ ఐ ఎం . రామ్మూర్తి మరియు సిబ్బందిని దేవరకొండ డి ఎస్పీ ఎం .వీ . శ్రీనివాసరావు అభినందించారు.

ప్రజలకు పోలీసుల సూచన ఇళ్లకు తాళం వేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని డి ఎస్పీ సూచించారు

# మాచర్ల నియోజకవర్గం నిర్వహక దళ్ సభ్యుడిగా గంధం మల్లయ్య ఎన్నిక



స్థానిక సంస్థల ఎన్నికల్లో నర్సరావుపేట పార్లమెంట్, మాచర్ల నియోజకవర్గం నిర్వహక దళ్ సభ్యుడిగా వెల్దుర్తి మండల జనసేన పార్టీ అధ్యక్షులు గంధం మల్లయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు వెల్దుర్తి మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి బాలబోయిన లక్ష్మయ్య మరియు పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎమ్మెల్సీ రమాదేవికి శుభాకాంక్షలు తెలిపిన బీసీ నాయకులు చల్ల రోశయ్య



ఎమ్మెల్సీ రమాదేవిని శనివారం తిరుపతిలో కడప జిల్లా బిసి సంఘ ఉపాధ్యక్షులు తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు చల్ల రోశయ్య మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమాదేవి మాట్లాడుతూ వద్దెర సామాజిక వర్గం ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకుని వస్తే పరిష్కరించడానికి కృషి

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
సినిమా
తెలుగు దిన పత్రిక
ఆదివారం అక్టోబర్ 11, 2026
www.trinetnews.com

## కించపరచడానికి బదులు.. ప్రోత్సహించండి: ఆది సాయికుమార్ చురకలు



వైఫల్యాలు ఎదురైనంత మాత్రాన కెరీర్ ముగిసిపోయినట్లు కాదన్నారు నటుడు ఆది సాయికుమార్. ప్రతి హీరోకు ఒడుదొడుకులు ఉంటాయన్నారు. తాజాగా ఓ నెటిజన్ పెట్టిన పోస్ట్‌కు ఆయన స్పందించారు. కొందరు హీరోలకు కనీసం యూటూబర్లకు ఉన్న ఫాలోయింగ్ కూడా ఉండదని ఓ నెటిజన్ పోస్ట్ పెట్టారు. దానికి ఆది సాయికుమర్ ఘాటుగా రిప్లై ఇచ్చారు."ఇండస్ట్రీలో ప్రతి హీరో ప్రయాణం వెనక ఒక కథ ఉంటుంది. వారి విజయం కోసం ఎంతో శ్రమ చేసి ఉంటారు. మా నాన్న కూడా ఎన్నో ఏళ్లు కష్టాలు పడ్డారు. రవితేజ ఎన్నో ఎదుర్కొని ఈ స్థాయికి వచ్చారు. అన్ని కష్టాలు ఎదుర్కొన్నంత మాత్రాన వాళ్ల కెరీర్‌లు ముగిసిపోయినట్లు కాదు కదా.. అందరూ ఒడుదొడుకులు ఎదుర్కొంటారు. అలాంటి వాళ్లను కించపరిచే బదులు వాళ్లను ప్రోత్సహించండి. సినీ జీవితంలో జయాపజయాలు సహజం. ఇలా నెగెటివ్ పోస్ట్‌ల వల్లే సోషల్ మీడియా సినిమాను సెలబ్రేట్ చేసుకునే వేదికగా కాకుండా.. అభిమానుల మధ్య యుద్ధాలకు వేదికగా మారుతోంది. ప్రతి ఒక్కరినీ గౌరవించడం నేర్చుకోండి" అని ఆది సాయికుమార్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.

## థియేటర్లలో నవ్వుల సంబరాలు




"థియేటర్లకు నవ్వుల సంబరాల్ని తీసుకొచ్చాడు 'కామ్రేడ్ కళ్యాణ్'. పిల్లలు, పెద్దలు అందరూ కలిసి సినిమాని ఆస్వాదిస్తుండడం ఎంతో తృప్తినిస్తోంది" అన్నారు శ్రీవిష్ణు. ఆయన కథానాయకుడిగా... జానకిరామ్ మారెళ్ల దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రమే - 'కామ్రేడ్ కళ్యాణ్'. మహిమా నంబియార్ కథానాయిక. వెంకటకృష్ణ కర్నాటి, సీతా కర్నాటి నిర్మాతలు. శుక్రవారమే ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం మంచి ఆదరణని సొంతం చేసుకొంటోంది. ఈ సందర్భంగా చిత్రబృందం విజయోత్సవాల్ని నిర్వహించింది. శ్రీవిష్ణు మాట్లాడుతూ "ఇదొక మాస్ కామెడీ చిత్రం. ఇప్పటివరకూ నేను లవ్ కామెడీ చిత్రాల్నే చేశా. తొలిసారి ఈ జానర్‌ని ఎంచుకోవడంతో ప్రేక్షకులు ఎలా స్వీకరిస్తారో అనుకున్నా. అద్భుతమైన స్పందన లభిస్తోంది. థియేటర్లలో నవ్వులే నవ్వులు. ఇది పక్కా దసరా పండగ సినిమా. థియేటర్లలో జరుగుతున్న సంబరాల్ని చూస్తుంటే ఆనందంగా ఉంది" అన్నారు. "మా కామ్రేడ్ కళ్యాణ్ జన జీవన స్రవంతిలో కలిసిపోయి కామెడీ కళ్యాణ్‌గా మారిపోయాడు. నేను ఏ హీరోతో కలిసి తొలిసారి సినిమా చేసినా ఘన విజయం దక్కుతోంది. అదే సెంటిమెంట్ మరోసారి పునరావృతం కావడం ఆనందంగా ఉంది" అన్నారు చిత్ర సమర్పకుడు, రచయిత కోన వెంకట్. ఈ కార్యక్రమంలో నిర్మాతలు, దర్శకుడు పాల్గొన్నారు.

## '96'లో జాను పాత్రకు తొలి ఛాయిస్ ఆమే.. క్లారిటీ ఇచ్చిన దర్శకుడు



కోలీవుడ్ నటుడు విజయ్ సేతుపతి , నటి త్రిష ప్రధాన పాత్రల్లో నటించిన బ్లాక్‌బస్టర్ రొమాంటిక్ డ్రామా '96' . ప్రేమ్‌కుమార్ దర్శకత్వం వహించారు. ఈ మూవీ తమిళనాడులో అక్టోబర్ 9న రీ-రిలీజ్ అయ్యి థియేటర్లలో సందడి చేస్తోంది. అయితే, ఈ సినిమాలో 'జాను' పాత్రకు ముందుగా నటి జ్యోతిక ను సంప్రదించారంటూ గతంలో వార్తలు వచ్చాయి. తాజాగా దర్శకుడు ప్రేమ్ కుమార్ ఈ వదంతులను కొట్టిపారేశారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన.. అది అవాస్తవమన్నారు. "జాను పాత్రకు నా ఫస్ట్ ఛాయిస్ త్రిషే. అయితే, అప్పట్లో ఆమె వరుస సినిమాలతో బిజీగా ఉండడం వల్ల డేట్స్ కుదరలేదు. వేరే హీరోయిన్‌ను తీసుకోవాలని ఒత్తిడి పెరిగింది. కానీ, చివరకు త్రిష తన షెడ్యూల్ మార్చుకోవడంతో అంతా కుదిరింది. సినిమాలోని పాత్రలను ప్రేక్షకులకు కళ్లకు కట్టినట్లు చూపించాలి. అందుకే నేను కొందరు నటీనటులను మనసులో పెట్టుకుని కథలు రాస్తుంటా. ఈ స్క్రిప్ట్ రాసేటప్పుడే నేను విజయ్, త్రిషని ఇందులో నటీనటులుగా ఊహించుకున్నా. అలాగే ఇటీవల 'మెయ్యళగన్' (తెలుగులో 'సత్యం సుందరం') కథ రాస్తున్నప్పుడు నా మైండ్‌లో రజనీకాంత్, కమల్ హాసన్ ఉన్నారు" అని ఆయన వెల్లడించారు. ఈ సినిమాకు ప్రేక్షకుల నుంచి వస్తున్న ఆదరణ చూస్తుంటే ఆశ్చర్యంగా ఉంటుందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. "సినిమా విడుదలై ఎన్నేళ్ల గడిచినా, ప్రతి వార్షికోత్సవానికి పోస్టర్ పెడితే విశేష స్పందన వస్తుంది. 2015 డిసెంబరులో చెన్నైలో భారీ వరదలు వచ్చినప్పుడు ఈ కథ రాశాను. కథలే నన్ను ఎంచుకుంటాయని బలంగా నమ్ముతా. ఒక్కోసారి కథ పుట్టినా అది పట్టాలెక్కడానికి సమయం పడుతుంది. 2002లో వచ్చిన ఒక ఐడియాతో ఇటీవల ఓ స్క్రిప్ట్ పూర్తి చేశాను. త్వరలోనే ఆ సినిమా షూటింగ్ మొదలుపెడతాను" అని ప్రేమ్ కుమార్ తెలిపారు. ఇక '96' చిత్రాన్ని తెలుగులో 'జాను' పేరుతో తెరకెక్కించిన విషయం తెలిసిందే.



## ఫౌజీ.. విడుదల తేదీ చెప్పేస్తారా?

కథానాయకుడు ప్రభాస్ ప్రస్తుతం 'ఫౌజీ'ని ముగించే పనిలో ఉన్నారు. హను రాఘవపూడి తెరకెక్కిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఇమాన్వి కథానాయిక. మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్, జయప్రద తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా నుంచి ఈ నెల 23న ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా ఓ గ్లింప్స్ బయటకొచ్చే అవకాశముందని సమాచారం. అంతేకాదు ఈ ప్రచార చిత్రంతోనే విడుదల తేదీపైనా స్పష్టత రావొచ్చనే సంకేతాలందుతున్నాయి. నిజానికి ఈ సినిమా డిసెంబరులోనే తెరపైకి రావాల్సి ఉండగా.. చిత్రీకరణ ఆలస్యమవడం వల్ల వాయిదా వేసిన సంగతి తెలిసిందే. దీంతో ఇప్పుడీ చిత్రాన్ని మార్చి మూడో వారంలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ప్రచారం ఊపందుకుంది. మరి అన్నీ అనుకున్నట్లు ఈ సినిమా మార్చిలోనే తెరపైకి వస్తే.. 'స్పిరిట్' రాక మరింత ఆలస్యమయ్యే అవకాశముందని తెలుస్తోంది.

## గ్రామీ అవార్డుల బరిలో 'ధురంధర్' సౌండ్ ట్రాక్..



బాలీవుడ్ హీరో రణ్‌వీర్ సింగ్ నటించిన బ్లాక్‌బస్టర్ యాక్షన్ చిత్రం 'ధురంధర్: ది రివెంజ్' . బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించిన ఈ సినిమా ఆల్బమ్ ఇప్పుడు 2027 గ్రామీ అవార్డుల బరిలో నిలిచింది. మొత్తం 8 విభాగాల్లో అవార్డుల పరిశీలనకు పంపినట్లు నిర్మాణ సంస్థ 'బీ62 స్టూడియోస్' అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టింది. ఈ సినిమాకు శాశ్వత్ సచ్‌దేవ్ సంగీతం అందించారు. విజువల్ మీడియాకు సంబంధించి ఉత్తమ సౌండ్‌ట్రాక్‌గా 'ధురంధర్' ఆల్బమ్‌ని పోటీకి పంపారు. అలాగే పలు పాటలను వేర్వేరు విభాగాల్లో గ్రామీ పరిశీలనకు పంపించారు.

?బెస్ట్ సాంగ్ (విజువల్ మీడియా): 'ఫిర్ సే' (అర్జిత్ సింగ్)

?బెస్ట్ ఏషియన్ పాప్: 'ఆరీ ఆరీ'

బెస్ట్ గ్లోబల్ మ్యూజిక్: 'జాన్ సే గుజర్‌తే హై', 'కన్హయ్య'

?బెస్ట్ పాప్ ద్యుయో/గ్రూప్: 'జైయే సజనా'

?బెస్ట్ ర్యాప్: 'డెస్టినీ-మన్ అట్కేయా'

?బెస్ట్ డ్యాన్స్/ఎలక్ట్రానిక్ రికార్డింగ్: 'వారీ జావాన్'

?బెస్ట్ రీమిక్స్‌డ్ రికార్డింగ్: 'హమ్ ప్యార్ కర్నే వాలే'

ఆదిత్య ధర్ దర్శకత్వంలో వచ్చిన 'ధురంధర్' ఫ్రాంచైజీ భారతీయ సినిమా చరిత్రలోనే భారీ విజయం సాధించిన చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. 2025 డిసెంబరులో వచ్చిన మొదటి భాగం 'ధురంధర్' ప్రపంచవ్యాప్తంగా రూ.1,300 కోట్లు రాబట్టింది. ఆ తర్వాత 2026 మార్చిలో వచ్చిన సీక్వెల్ 'ధురంధర్: ది రివెంజ్' రూ.1,800 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. దీంతో ఈ సిరీస్ వసూళ్లు రూ.3 వేల కోట్లు దాటాయి . ఈ చిత్రాల్లో అక్షయ్ ఖన్నా, సంజయ్ దత్, మాధవన్, అర్జున్ రాంపాల్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.



## అప్పటివరకూ నా సినిమాలకు టికెట్ ధర పెంచనవసరం లేదు: విజయ్ దేవరకొండ

తన సినిమాలకు టికెట్ ధరల పెంపు అవసరం లేదని కథానాయకుడు విజయ్ దేవరకొండ అన్నారు. ఈ వ్యవహారం తన పరిధిలో ఉన్నంత వరకూ పెంపు లేకుండా చూస్తానని తెలిపారు. ఆయన రాహుల్ సాంకృత్యన్ దర్శకత్వంలో రూపొందిన పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'రణబాలి'. రష్మిక కథానాయిక. దసరా కానుకగా అక్టోబరు 16న ఈ మూవీ విడుదల కానుంది. ఈ సందర్భంగా శనివారం ఆయన మీడియాతో ముచ్చటించారు."నా సినిమాలకు టికెట్ ధరల పెంపు వద్దని నేను చేసే సినిమా నిర్మాతలకు చెబుతుంటాను. అందుకు ఒక కారణం ఉంది. నేను కాలేజ్ చదువుకునే రోజుల్లో మా నాన్న రోజూ నాకు రూ.10 ఇచ్చేవారు. దాన్ని దాచుకుని, వారమయ్యాక ఐమ్యాక్స్‌లో సినిమా చూడటానికి వెళ్లేవాడిని. ఒకసారి టికెట్ ధరను రూ.100కు పెంచేశారు. ఇలా ఎలా పెంచేస్తారని చాలా బాధపడ్డా. నేను హీరో అయ్యాక నా సినిమాలకు టికెట్ ధరల పెంపుపై నిర్మాతలతో చర్చ జరిగితే వద్దని. నాకొచ్చే లాభాల్లో వాటా తీసుకోమని చెబుతా. ఒకవేళ రాజమౌళి సర్‌తో సినిమా చేస్తే తప్ప, ఇది తప్పకుండా కొనసాగేలా చూస్తా" అని అన్నారు.తనకు బయోపిక్‌లలో నటించడం ఆసక్తి అని విజయ్ ఈ సందర్భంగా చెప్పారు. 'నాకు బయోపిక్‌లలో నటించడమంటే చాలా ఆసక్తి. నేను ఎప్పటి నుంచో సత్యసాయిబాబా బయోపిక్ చేయాలనుకున్నా. కానీ, చేయలేకపోయాను. అందుకు కారణం ఆయనలో ఉన్న స్వచ్ఛత, సున్నితత్వం నాలో లేదు. అందుకే చేయలేదు. నాకు సరిపోయే వేరే బయోపిక్‌లు తప్పకుండా చేస్తా. 'పెళ్లి చూపులు' తర్వాత చాలా సౌకర్యవంతంగా నేను చేసిన సినిమా 'రణబాలి'. ఇప్పటికే రెండు, మూడుసార్లు సినిమా చూశా. సోమవారానికి సెన్సార్ కూడా పూర్తవుతుందని అనుకుంటున్నా" అని విజయ్ ఈ సందర్భంగా తెలిపారు.

## ఎగిలి వారంగాలేసి.. ఇల్లలికి పూదిచ్చి!



'భోగి' సినిమాతో ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నారు కథానాయకుడు శర్వానంద్. ఆయన.. అనుపమ పరమేశ్వరన్ జంటగా నటించిన ఈ చిత్రాన్ని సంపత్ నంది తెరకెక్కించారు. కె.కె రాధామోహన్ నిర్మించారు. డింపుల్ హయాతి కీలక పాత్ర పోషించారు. ఈ సినిమా నవంబరు 12న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే శుక్రవారం ఈ చిత్ర తొలి గీతాన్ని విడుదల చేశారు. "ఎగిలి వారంగాలేసి.. ఇల్లలికి పూదిచ్చి" అంటూ సాగిన ఈ పాటలో 1960ల నాటి తెలంగాణ పల్లె జీవనాన్ని.. ఆ ప్రాంత సంస్కృతి, సంప్రదాయాల్ని.. కుల వృత్తుల్ని.. గ్రామస్థుల జీవితాలపై పెత్తనం చెలాయించే స్థానిక భూస్వాముల ప్రభావాన్ని మనసులకు హత్తుకునేలా చూపించారు. ఈ జానపద గీతానికి భీమ్స్ సిసిరోలియో స్వరాలు సమకూర్చగా.. చంద్రబోస్ సాహిత్యమందించారు. నల్గొండ గద్దర్ నర్సన్న, నర్సిరెడ్డి, కందుకూరి శంకర్ బాబు, రేలారే గోపాల్ ఆలపించారు. ఈ పాటలో సులోచనగా అనుపమ పల్లెటూరి పాత్రలో ఎంతో సహజంగా కనిపించగా..గంగన్నగా శర్వా రా రస్టిక్ లుక్‌లో ఆకట్టుకున్నారు. ప్రస్తుతం ఈ చిత్ర నిర్మాణానంతర పనులు ముగింపు దశలో ఉన్నట్లు చిత్ర వర్గాలు తెలిపాయి.

## ప్రేమ రాకతో అంతా తలకిందులే



కోర్ట్..' లాంటి విజయం తర్వాత కథానాయకుడు నాని నిర్మాణ సంస్థ నుంచి వస్తున్న కొత్త సినిమా 'అలియాస్ రుక్మిణీ'. నితిన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రాన్ని మురళీకాంత్ దేవసోత్ తెరకెక్కిస్తున్నారు. నాని సమర్పణలో దీప్తి గంటా నిర్మిస్తున్నారు. సాయికుమార్, హర్షవర్ధన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాని డిసెంబరు 4న విడుదల చేయనున్నట్లు శుక్రవారం అధికారికంగా ప్రకటించారు. ఈ మేరకు విడుదల తేదీతో కూడిన కొత్త పోస్టర్‌ను నెట్టింట పంచుకున్నారు. నితిన్ ఈ సినిమాలో కృష్ణ అనే పాత్రలో అలరించనున్నారు. ప్రశాంతంగా సాగుతున్న తన జీవితంలో కొన్ని నిజాల్ని బయట పెట్టకపోవడమే మంచిదనే పరిస్థితులు ఎదురవుతాయి. సరిగ్గా అప్పుడే తన జీవితంలోకి ప్రేమ ప్రవేశించగా.. అనుకోకుండా ఓ రహస్యం బయటపడి పరిస్థితులన్నింటినీ తలకిందులు చేస్తుంది. మరి ఆ తర్వాత ఏమైంది? తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
ఆరోగ్యం
తెలుగు దిన పత్రిక

ఆదివారం అక్టోబర్ 11, 2026

www.trinetnews.com

## వల్లభాపురం శ్రీ పశుపతినాథ్ ఆలయంలో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

- **తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా**
- **మహిళల ఆటపాటలు గౌరమ్మకు ప్రత్యేక పూజలు**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని వల్లభాపురం గ్రామంలో శ్రీ పశుపతినాథ్ దేవస్థానం శివాలయం ఆవరణలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను మహిళలు, గ్రామస్తులు కలిసి అత్యంత భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతిపై ప్రేమకు, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని ఆలయ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, వివిధ రకాల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి ఒకచోట ఏర్పాటు చేశారు. అనంతరం బతుకమ్మ చుట్టూ చేరి చప్పట్లు కొడుతూ సంప్రదాయ బతుకమ్మ పాటలు ఆలపించారు. 'చిత్తు చిత్తుల బొమ్మ.. శివుని ముద్దుల గుమ్మ' వంటి పాటలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. మహిళల కోలాహలం, ఆటపాటలు, భక్తి గీతాలతో వేడుకలు సందడిగా సాగాయి. చిన్నారులు, మహిళలు, గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ సంబరాలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగలో ప్రకృతిని పూజించడం, పూలకు



ప్రాధాన్యతనివ్వడం విశేషమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. పూలతో బతుకమ్మను అలంకరించి గౌరమ్మను కొలవడం ద్వారా కుటుంబాల్లో సుఖసంతోషాలు, సిరిసంపదలు వెల్లివిరియాలని మహిళలు భక్తితో ప్రార్థించారు. తరతరాలుగా వస్తున్న బతుకమ్మ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, భావితరాలకు తెలంగాణ సంస్కృతి గొప్పతనాన్ని తెలియజేసేలా వేడుకలను నిర్వహించారు. బతుకమ్మ ఆటపాటల అనంతరం మహిళలు ఒకరికొకరు పసుపు, కుంకుమలు అందించుకొని ఆత్మీయంగా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గౌరమ్మ ఆశీస్సులతో మహిళలంతా నిత్య సుమంగళులుగా, సౌభాగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. వర్షాలు సకాలంలో కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, రైతులు సంతోషంగా ఉండాలని, పాడిపంటలతో గ్రామాలు కళకళలాడాలని అమ్మవారిని వేడుకున్నారు. ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని గౌరమ్మకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ వేడుకలతో వల్లభాపురం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనడంతో పాటు మహిళల మధ్య ఐక్యత, ఆత్మీయత వెల్లివిరిశాయి. సంప్రదాయ పండుగలను ఆలయ



ప్రాంగణంలో సామూహికంగా నిర్వహించడం ద్వారా గ్రామంలో భక్తిభావం, సాంస్కృతిక చైతన్యం మరింత పెరుగుతాయని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో శ్రీ పశుపతినాథ్ దేవస్థానం ఆలయ అర్చకులు శివశ్రీ సదానిరంజన్ సిద్ధాంతి, ఆలయ కమిటీ చైర్మన్ గంజి భవనా ఋషి, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడులో ఘనంగా భారీ బతుకమ్మ వేడుకలు.. మహిళలకు ప్రత్యేక ఆహ్వానం

- **నియోజకవర్గ వ్యాప్తంగా మహిళలతో సంబరాలు..**
- **ప్రత్యేక అతిథిగా కోమటిరెడ్డి లక్ష్మీ హాజరు**

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మునుగోడు నియోజకవర్గంలో భారీ బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అక్టోబర్ 11 ఆదివారం సాయంత్రం 5 గంటలకు మునుగోడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో నియోజకవర్గ వ్యాప్తంగా మహిళలతో ఈ బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్ శ్రీమతి కోమటిరెడ్డి లక్ష్మీ గారు ప్రత్యేక అతిథిగా హాజరుకానున్నారు.

బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి ఐక్యతకు ప్రకృతిని ఆరాధించే సంప్రదాయానికి ప్రతీకగా నిలుస్తుంది. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ మహిళలు సామూహికంగా జరుపుకునే ఈ పండుగను




మునుగోడు నియోజకవర్గంలో మరింత వైభవంగా నిర్వహించేందుకు నిర్వాహకులు సన్నాహాలు చేస్తున్నారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ సంబరాల్లో భాగస్వాములు కావాలని కోరుతున్నారు.

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి అభిమానులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు వారి కుటుంబ సభ్యులకు ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానం పలికారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలు గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు యువతతో పాటు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అభిమానులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఈ వేడుకలకు తప్పనిసరిగా హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. మహిళల భాగస్వామ్యంతో బతుకమ్మ వేడుకలను విజయవంతం చేయడంతో పాటు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల గొప్పతనాన్ని చాటి చెప్పేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్వాహకులు ఆకాంక్షిస్తున్నారు. పండుగ వాతావరణంలో మహిళలంతా ఒకచోట చేరి ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మ సంబరాలను జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

కావున మునుగోడు నియోజకవర్గంలోని అన్ని మండలాలు గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి అభిమానులు వారి కుటుంబ సభ్యులు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ భారీ బతుకమ్మ వేడుకలను విజయవంతం చేయాలని నిర్వాహకులు ప్రత్యేకంగా కోరుతున్నారు

## తాబేళ్ళు చేపల వేటలో చెరువులో మునిగి యువకుడి మృతి..

- **మృతదేహం వెలికితీసిన**
- **17వ బెటాలియన్ ఎస్‌డీఆర్‌ఎఫ్ సిబ్బందికి ప్రశంసలు.**
- **వెంకటాపూర్లో విషాదం**

చేపలు, తాబేళ్లు పట్టేందుకు స్నేహితులతో కలిసి చెరువులోకి వెళ్లిన ఓ యువకుడు నీటమునిగి ప్రాణాలు కోల్పోయిన విషాదకర ఘటన ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామ శివారులో జరిగింది.

వెంకటాపురం గ్రామానికి చెందిన మోతే ఎల్లయ్య, ఎల్లవ్వ దంపతుల కుమారుడు మోతే కిరణ్.. స్నేహితులతో కలిసి చెరువులోకి దిగాడు. ఈ క్రమంలో లోతైన ప్రాంతానికి వెళ్లి నీటమునిగాడు. నిన్న గాలింపు చేపట్టినా ఆచూకీ లభించలేదు. శనివారం ఉదయం మోతె కిరణ్ మృతదేహాన్ని సిఐఓ వెంకటేష్ ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో స్థానిక పోలీసులు 17వ ఐఆర్ పోలీస్ బెటాలియన్ కమాండెంట్ పి సి జె పి చటర్జీ అసిస్టెంట్ సిఎంటి రాందాస్ ఇంచార్జ్ శ్రీనివాస్



హఇంచార్జ్ ఆర్ ఎస్ ఐ శేఖర్ ఆదేశాల మేరకు సర్దాపూర్ 17వ బెటాలియన్ డి.ఎస్.పి రాందాస్ ఆధ్వర్యంలో ఎస్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది, చాకచక్యంగా వెలికితీశారు.

గంటల వ్యవధిలోనే ఆపరేషన్ పూర్తి. చేసి ఎస్డిఆర్ఫ్ బృందం సాహసానికి అధికారులు అభినందనలు తెలిపారు, క్లిష్టమైన సమయంలో వేగంగా స్పందించి, ఎంతో బాధ్యతాయుతంగా రెస్క్యూ ఆపరేషన్ పూర్తి చేసిన డి.ఎస్.పి రాందాస్ ఆర్ఎస్ఐ శేఖర్ బృందం పనితీరును ఉన్నతాధికారులు కొనియాడారు. విధి నిర్వహణలో సిబ్బంది ప్రదర్శించిన అంకితభావాన్ని ప్రశంసిస్తూ, ఇలాంటి సంసిద్ధత ఎంతో ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఈ విషయం



తెలుసుకున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ ఓ వెంకటేష్ హుటాహుటిన హైదరాబాద్ నుండి ఎస్సై రమేష్ స్టేషన్ నుండి ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

కిరణ్‌కు భార్య, ముగ్గురు చిన్నపిల్లలు ఉన్నారు. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న కిరణ్ మృతితో భార్యాపిల్లలు కన్నీరుమున్నీరవుతున్నారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదం అలుముకుంది

## మంత్రి జూపల్లి ని, ఎమ్మెల్యే కసిరెడ్డిని కలిసి శరన్నవరాత్రోత్సవ వేడుకలకు ఆహ్వానించిన

- **మార్కండేయ యువజన సంఘం నాయకులు**

ఆమనగల్లు పట్టణంలోని శ్రీరాజరాజేశ్వర సమేత శివ భక్త మార్కండేయ దేవాలయంలో జరిగే రాజరాజేశ్వరి దేవి శరన్నవరాత్రోత్సవ ఆహ్వాన కరపత్రికను మంత్రి జూపల్లి కృష్ణారావును, కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డిని, అదేవిధంగా తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డిని హైదరాబాదులో వారి వారి గృహములలో మర్యాదపూర్వకముగా కలిసి మార్కండేయ దేవాలయంలో పది రోజులపాటు అంగరంగ వైభవంగా జరిగే పూజా కార్యక్రమాలను వారికి వివరించి అనంతరం



యువజన సంఘం నాయకులు వారిని ప్రత్యేక



ఆహ్వానితులుగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంగలి శ్రీధర్, గుద్దేటి మహేష్, రాజ్ కుమార్,గుర్రం దినేష్, మార్కండేయ యువజన సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదల భూమిని కాపాడాలి.. పెట్రోల్ బంక్ నిర్మాణాన్ని నిలిపివేయాలి

- **439 పంచరాయి భూమిని నిరుపేదలకే కేటాయించాలి**

హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 439లో ఉన్న పంచరాయి భూమిని నిరుపేదలకే కేటాయించాలని డిమాండ్ చేస్తూ పంచరాయి భూమి సంరక్షణ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఎల్లాపూర్ రైల్వే స్టేషన్‌లో నిరసన చేపట్టారు. సంఘం అధ్యక్షుడు కామేరా లక్ష్మణ్ ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించారు. 260 మంది పేదల జీవనోపాధికి ముప్పు ఈ సందర్భంగా కామేరా లక్ష్మణ్ మాట్లాడుతూ.. పంచరాయి భూమిని సాగు చేసుకుంటూ సుమారు 260 మంది నిరుపేద కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పెట్రోల్ బంక్ ఏర్పాటుకు ఈ భూమిని కేటాయించడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. భూమిని కోల్పోతే పేద కుటుంబాల జీవనాధారం దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు భూమి కేటాయింపు అంశాన్ని పరిశీలించి నిరుపేదల ప్రయోజనాలను కాపాడాలని కోరారు. పంచరాయి భూమిని



కాపాడి దానిపై ఆధారపడి జీవిస్తున్న 260 మంది లబ్ధిదారులకు న్యాయం చేయాలని సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ నిరసనలో సంఘం ఉపాధ్యక్షురాలు జూపాక రాజేశ్వరి ప్రధాన కార్యదర్శి గడ్డం సంధ్య గడ్డం పూలమ్మ గడ్డం సులోచన కమిటీ సభ్యులు అక్కు సాంబయ్య గుంటి నారాయణ జాజల రాములు పాల్గొన్నారు. వీరికి మద్దతుగా రేణుకుంట్ల సాంబయ్య పింగిలి సదానందం రాధమ్మ, సమ్మయ్య తదితరులు నిరసనలో పాల్గొన్నారు.

## వైద్య సిబ్బంది వేతన బకాయిలపై యూనియన్ పోరుబాట

- **అక్టోబర్ 13 నుంచి ఆందోళనకు సిద్ధం.. పెండింగ్ జీతాలు విడుదల చేయాలని డిమాండ్**
- **నాచారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా**

వైద్య రంగంలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగుల వేతన బకాయిలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. నెలల తరబడి జీతాలు అందక ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యను పరిష్కరించడంలో అధికారులు తక్షణమే స్పందించాలని యూనియన్ కోరింది. యూనియన్ ప్రతినిధులు విడుదల చేసిన లేఖ ప్రకారం, వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు రెండు నుంచి నాలుగు నెలల వరకు వేతనాలు పెండింగ్‌లో ఉన్నట్లు పేర్కొన్నారు. ఉద్యోగులు నిరంతరం విధులు నిర్వహిస్తున్నప్పటికీ, వారికి సకాలంలో జీతాలు అందకపోవడం వల్ల కుటుంబ పోషణ, రోజువారీ ఖర్చుల విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై సెప్టెంబర్ 24న జరిగిన యూనియన్ సమావేశంలో చర్చించి, పెండింగ్ వేతనాల చెల్లింపుపై సంబంధిత అధికారులను కోరాలని నిర్ణయించినట్లు లేఖలో పేర్కొన్నారు. అయినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో తదుపరి కార్యాచరణకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు.



TELANGANA MEDICAL CONTRACT EMPLOYEES & WORKERS UNION
(Regd. H-52, Affiliated To AITUC)

| President : MD. YOUSUF | Working President : M. LAXMI BAI | General Secretary : M. NARSIMHA | Dy. General Secretary : HASEENA BEGUM |
| --- | --- | --- | --- |

తేది: 08.10.2026

అక్టోబర్ 13, 2026 నుంచి ధర్నా లేదా సమ్మె చేపట్టనున్నట్లు యూనియన్ లేఖ ద్వారా అధికారులకు ముందస్తు సమాచారం ఇచ్చింది. ఉద్యోగుల సమస్యలను గుర్తించి, పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలని, ఇకపై ప్రతి నెలా నిర్ణీత సమయంలో వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది.

## బతుకమ్మ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలి

- **మాజి జడ్పిటిసి కండె హరిప్రసాద్.**

ఆమనగల్లు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా, ఆడబిడ్డల ఆత్మగౌరవానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆమనగల్లు మాజి జడ్పిటిసి కండె హరిప్రసాద్. ఆకాంక్షించారు. బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణ మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

పూలను అందంగా పేర్చి, ప్రకృతిని ఆరాధిస్తూ తెలంగాణ ఆడపడుచులు జరుపుకునే బతుకమ్మ పండుగ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. బతుకమ్మ సంబరాలు ప్రతి ఇంటా సంతోషాలను నింపాలని, మహిళల జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. బతుకమ్మ పండుగ వైభవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పడంతో పాటు, మన సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకుంటూ రాబోయే తరాలకు వారసత్వంగా అందించాలని కండె హరిప్రసాద్. పిలుపునిచ్చారు.



## మురళి కార్తీక్ కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ ఈటల




- **మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన మల్కాజిగిరి ఎంపీ**

కుషాయిగూడ సమీపంలో ఈ నెల 6వ తేదీ రాత్రి 11:45 గంటల సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో బండ్లగూడ రామలింగేశ్వర కాలనీకి చెందిన పబ్బోజు మురళి కార్తీక్ మృతి చెందారు.

ఈ నేపథ్యంలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ మృతుడి నివాసానికి వెళ్లి, ఆయన తండ్రి విజయేందర్‌తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, వారికి మనోధైర్యాన్ని అందించారు.

ఈ కార్యక్రమంలో నాగారం మాజీ చైర్మన్ చంద్రారెడ్డి, వెంకట్ రెడ్డి, కీసర అధ్యక్షుడు బాలరాజ్, దమ్మాయిగూడ అధ్యక్షుడు నరేష్, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్ తదితర బీజేపీ నాయకులు పాల్గొని మృతుడి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

మురళి కార్తీక్ ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ విషాద సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని నాయకులు ఆకాంక్షించారు.

# హుజూర్‌నగర్, నేరేడుచర్ల మున్సిపాలిటీల్లో ప్రతి వార్డుకు రూ.5 లక్షల నిధులు

**పట్టణాలు, గ్రామాల సమగ్ర అభివృద్ధే నా బాధ్యత -- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పనిచేసి ప్రజా సమస్యలను పరిష్కరించాలి**

**వచ్చే వర్షాకాలం వరకు సాగర్ నీటిని పొదుపుగా వినియోగించుకోవాలి**

**రబీలో తక్కువ నీటితో పండే పంటలను సాగు చేయాలని రైతులకు సూచన**



హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 10: హుజూర్‌నగర్, నేరేడుచర్ల మున్సిపాలిటీల పరిధిలోని ప్రతి వార్డు అభివృద్ధికి రూ.5 లక్షల చొప్పున నిధులు కేటాయించనున్నట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. శనివారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో హుజూర్‌నగర్, నేరేడుచర్ల మున్సిపల్ పాలకవర్గాల సభ్యులు , ముఖ్య నాయకులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీల అభివృద్ధి, వార్డుల వారీగా ప్రజా సమస్యలు, మౌలిక వసతుల కల్పన, సాగునీటి పరిస్థితులు తదితర అంశాలపై సమీక్షించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మున్సిపాలిటీలకు ప్రత్యేక నిధులు ప్రస్తుతం అందుబాటులో లేనప్పటికీ, ప్రతి వార్డులో అత్యవసర అభివృద్ధి పనులు చేపట్టేందుకు రూ.5 లక్షల చొప్పున నిధులు కేటాయించనున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీల అంతర్గత నిధుల కేటాయింపులో పరిమితులు ఉన్నప్పటికీ, అభివృద్ధి పనులకు నిధుల కొరత అడ్డంకిగా మారకుండా కృషి చేస్తానన్నారు.

**ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్నా**

రాష్ట్రస్థాయిలో, జాతీయస్థాయిలో పనిచేసే అవకాశం తనకు లభించిందని, ఆ బాధ్యతలకు తగిన విధంగా ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఎంతటి బాధ్యతల్లో ఉన్నప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉండేది తానేనని స్పష్టం చేశారు.

వరుసగా ఏడుసార్లు ప్రజాప్రతినిధిగా ఎన్నికైనప్పటికీ హైదరాబాద్‌లో అద్దె ఇంట్లోనే నివసిస్తున్నానని, వ్యక్తిగత ప్రయోజనాల కంటే ప్రజాసేవకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నానని తెలిపారు.

తనకున్న సమయాన్ని పూర్తిగా ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి, తనకు అప్పగించిన శాఖల సమర్థ నిర్వహణ కోసం వినియోగిస్తున్నానన్నారు. ఒక్క గంట కూడా సెలవు తీసుకోకుండా ప్రజల కోసమే తపిస్తున్నానని చెప్పారు.

**ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పనిచేయాలి**

మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు తమ తమ స్థాయిలో బాధ్యతాయుతంగా పనిచేయాలని మంత్రి సూచించారు. ప్రతి ఒక్కరూ తమ పాత్రను సమర్థంగా నిర్వహిస్తూ క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.

# ప్రతిపక్షాలు అతిగా ప్రవర్తిస్తున్నాయి

**మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు**



హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 10 : సీఈసీ రాజీనామా, 'సర్' ప్రక్రియ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆందోళనలపై మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు స్పందించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... ప్రతిపక్షాలు అతిగా ప్రవర్తిస్తున్నాయంటూ ఫైర్ అయ్యారు. రాజ్యాంగబద్ధ సంస్థను రాజకీయాలతో ముడిపెట్టడం, వ్యక్తిగత విమర్శలు సరికాదన్నారు. నిరాధార ఆరోపణలతో సీఈసీ, ప్రధాని రాజీనామా చేయాలనే డిమాండ్ సమంజసం కాదని చెప్పుకొచ్చారు. ఓట్లు మూకుమ్మడిగా తొలగించారనేది అపోహ మాత్రమే అని స్పష్టం చేశారు. గెలిస్తే తమ ఘనత అని.. ఓడిపోతే ఈవీఎమ్‌లను నిందించడం హాస్యాస్పదమంటూ వెంకయ్య నాయుడు వ్యాఖ్యానించారు.

ప్రపంచంలోకెల్లా అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత్ అని వెంకయ్య అన్నారు. దేశాన్ని కించపరిచే ప్రయత్నం చేయొద్దన్నారు. ఇప్పటికే కొన్ని పాశ్చాత్య పశ్చిమ దేశాలు.. భారత్ ఎదుగుదలను చూసి ఓర్వలేకపోతున్నాయని తెలిపారు. 'మన దేశంలో జరిగే వ్యవస్థను మనమే అవహేళన చేయడం మంచికాదు' అని అన్నారు. సీఈసీ నియామకంలో సీజేఐ ఉండటం సరైంది కాదన్నారు. ఓట్లను ఏఐ ద్వారా తొలగించేస్తున్నారని ఆరోపణలు చేస్తున్నారని.. అసలు ఏఐని ఉపయోగించడం లేదని స్పష్టం చేశారు.

భారతదేశం దివాళా తీసిందని.. దేశంలోని ప్రధాన ప్రతిపక్ష నాయకుడు ఆరోపించారని మాజీ ఉపరాష్ట్రపతి అన్నారు. ఆ వ్యాఖ్యలతో కోపంతో పాటు ఆవేదన వ్యక్తం చేసినట్లు చెప్పారు. అయితే మరుసటి రోజే ప్రపంచంలోకల్లా అతి వేగంగా ముందుకు వెళ్తున్న ఆర్థిక వ్యవస్థ భారతదేశం అంటూ అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ ప్రకటన ఇచ్చిందని అన్నారు. ఈ ఖ్యాతి కేవలం ప్రధాని మోదీది మాత్రమే కాదని ప్రజలదని వెంకయ్య నాయుడు పేర్కొన్నారు.

# ఐపీయూ నూతన అధ్యక్షుడిగా మిల్టన్ డిక్ ఎన్నిక అరుషాలో ముగిసిన 153వ అంతర్ పార్లమెంటరీ యూనియన్ సభ



న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 10: టాంజానియాలోని అరుషాలో నిర్వహించిన 153వ అంతర్ పార్లమెంటరీ యూనియన్ (ఐపీయూ) సభ అక్టోబరు 9న ముగిసింది. చివరి రోజు జరిగిన ఐపీయూ పాలక మండలి సమావేశంలో రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నేతృత్వంలోని భారత పార్లమెంటరీ ప్రతినిధి బృందం పాల్గొంది. సమావేశంలో ఐపీయూ అధ్యక్ష ఎన్నికతోపాటు ప్రత్యేక సమావేశాల నివేదికలు, మిగిలిన అజెండా అంశాలను చర్చించారు.

ఐపీయూ అధ్యక్ష ఎన్నికలో భారత్‌కు కేటాయించిన మూడు ఓట్లను హరివంశ్, లోక్‌సభ సభ్యులు అనురాగ్ సింగ్ ఠాకూర్, కమల్‌జీత్ సెహ్రావత్ వినియోగించుకున్నారు. రహస్య బ్యాలెట్ ద్వారా జరిగిన ఎన్నికలో ఆస్ట్రేలియా ప్రతినిధుల సభ స్పీకర్ మిల్టన్ డిక్ తదుపరి ఐపీయూ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఫలితం ప్రకటించిన అనంతరం హరివంశ్, భారత ప్రతినిధి బృంద సభ్యులు మిల్టన్ డిక్‌ను ప్రత్యక్షంగా అభినందించి, ఆయన పదవీకాలం విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు. అనంతరం లోక్‌సభ స్పీకర్ పంపిన అభినందన లేఖను రాజ్యసభ సభ్యుడు డాక్టర్ సస్మిత్ పాత్రా ఆయనకు అందజేశారు.

పాలక మండలి సమావేశం అనంతరం జరిగిన సభలో అరుషా ప్రకటనను ఆమోదించారు. దివ్యాంగుల హక్కులు, సాధికారతను ప్రోత్సహించేందుకు పార్లమెంటరీ వ్యూహాల ద్వారా అందరికీ సమ్మిళిత సామాజిక అభివృద్ధి సాధించాలనే తీర్మానానికి కూడా ఆమోదం తెలిపారు. హిమాలయ ప్రాంతంతోపాటు ఇతర దుర్బల ప్రాంతాల్లో వాతావరణ సంబంధిత విపత్తులను ఎదుర్కొనేందుకు, విపత్తులను తట్టుకునే సామర్థ్యాన్ని బలోపేతం చేసేందుకు అత్యవసర పార్లమెంటరీ చర్యలు చేపట్టాలనే తీర్మానాన్ని స్వీకరించారు.

అనంతరం టాంజానియా జాతీయ అసెంబ్లీ స్పీకర్, సభ అధ్యక్షుడు ముస్సా అజ్జాన్ జుంగు సమావేశాలు ముగిసినట్లు ప్రకటించారు. అక్టోబరు 5 నుంచి 9 వరకు జరిగిన ఈ సభలో భారత ప్రతినిధి బృందం చర్చల్లో పాల్గొని, తీర్మానాలు, తుది నిర్ణయాల రూపకల్పనకు సహకరించింది.

# రేపు చెన్నైలో ప్రధాని మోదీ పర్యటన రూ.13 వేల కోట్లకు పైగా అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభం, శంకుస్థాపన పూనమల్లి--వడపళని మెట్రో మార్గం ప్రారంభించనున్న ప్రధాని

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 10: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అక్టోబరు 11న తమిళనాడులోని చెన్నైలో పర్యటించనున్నారు. మెట్రో రైలు, జాతీయ రహదారులు, రైల్వేలు, ఓడరేవులు, పెట్రోలియం, విద్యారంగాలకు సంబంధించి రూ.13 వేల కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించి, మరికొన్నింటిని జాతికి అంకితం చేయనున్నారు.

ఉదయం 11.30 గంటలకు పోరూర్ బైపాస్ మెట్రో స్టేషన్ నుంచి పూనమల్లి బైపాస్ స్టేషన్ వరకు ప్రయాణించి తిరిగి రానున్నారు. మధ్యాహ్నం 12.15 గంటలకు చెన్నైలోని జలకంఠేశ్వర ఆలయంలో దర్శనం, పూజలు నిర్వహించనున్నారు. అనంతరం ఐఐటీ మద్రాస్‌లోని బ్రెయిన్ సెంటర్‌ను సందర్శిస్తారు. మధ్యాహ్నం 1.30 గంటలకు అభివృద్ధి ప్రాజెక్టుల కార్యక్రమంలో, మధ్యాహ్నం 3 గంటలకు జైగోపాల్ గరోడియా హిందూ విద్యాలయ మెట్రిక్యులేషన్ హయ్యర్ సెకండరీ పాఠశాల స్వర్ణోత్సవాల్లో పాల్గొని ప్రసంగించనున్నారు.

చెన్నై మెట్రో రెండో దశలో భాగంగా సుమారు రూ.4,900 కోట్లతో నిర్మించిన పూనమల్లి--వడపళని మార్గాన్ని ప్రధాని ప్రారంభించనున్నారు. ఇందులో 3.7 కిలోమీటర్ల ప్రత్యేక రెండంతస్తుల నిర్మాణంతోపాటు డ్రైవర్‌లెస్ కార్యకలాపాలకు అనువైన అధునాతన సిగ్నలింగ్ వ్యవస్థలు ఉన్నాయి. ఈ మార్గం నగర పశ్చిమ శివారు ప్రాంతాలను నగర కేంద్రంతో అనుసంధానించి, ప్రయాణ సమయాన్ని తగ్గించనుంది.

తమిళనాడులో సుమారు రూ.3,700 కోట్ల విలువైన జాతీయ రహదారి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. ఎన్‌హెచ్--744పై 36 కిలోమీటర్ల వడుగపట్టి--తెర్కువెంగనల్లూరు నాలుగు వరుసల రహదారిని, ఎన్‌హెచ్--744ఏపై 30 కిలోమీటర్ల మదురై రింగ్ రోడ్డును ప్రారంభిస్తారు. నాగపట్టణం--తంజావూరు ఎన్‌హెచ్--83 మార్గంలో నాలుగు వరుసల తిరువారూర్ బైపాస్‌కు శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్టులు రవాణాను మెరుగుపరచడంతోపాటు పట్టణాల్లో ట్రాఫిక్ రద్దీని తగ్గించనున్నాయి.

రూ.750 కోట్లకు పైగా విలువైన రైల్వే మౌలిక వసతుల ప్రాజెక్టులను ప్రారంభించి, జాతికి అంకితం చేయనున్నారు. కారైకాల్--పేరళం రైల్వే లైన్, కోయంబత్తూరు పరిసరాల్లో మూడు రైల్వే ఫ్లైఓవర్లు ఇందులో ఉన్నాయి. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద పునరాభివృద్ధి చేసిన పళని, వేలూరు కంటోన్మెంట్, అంబాసముద్రం, పరమక్కుడి, నామక్కల్ రైల్వే స్టేషన్లను కూడా ప్రారంభించనున్నారు.

చెన్నై పోర్టులో సరకు నిల్వ యార్డు, నాలుగు ఎగుమతి--దిగుమతి గోదాములు, ఆధునికీకరించిన క్రూయిజ్ టెర్మినల్, నావికుల క్లబ్‌ను ప్రారంభిస్తారు. వి.ఓ. చిదంబరనార్ పోర్టులో ఎనిమిది అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహించనున్నారు. కామరాజర్ పోర్టులో కోల్ బెర్త్--3ను ప్రారంభించి, కంటెయినర్ టెర్మినల్ విస్తరణకు సంబంధించిన డ్రెడ్జింగ్ పనులకు శంకుస్థాపన చేస్తారు.

చెన్నై పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్‌కు చెందిన మనాలి రిఫైనరీలో సుమారు రూ.1,620 కోట్లతో చేపట్టనున్న గ్రూప్--2, గ్రూప్--3 లూబ్ ఆయిల్ బేస్ స్టాక్స్ ప్రాజెక్టుకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. ఏటా 2.70 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో దేశంలో అత్యుత్తమ నాణ్యతగల లూబ్రికెంట్ల తయారీకి అవసరమైన ముడి పదార్థాలను ఈ ప్రాజెక్టు అందించనుంది.

ఐఐటీ మద్రాస్‌లోని సుధా గోపాలకృష్ణన్ బ్రెయిన్ సెంటర్‌ను ప్రధాని జాతికి అంకితం చేయనున్నారు. గర్భస్థ దశ నుంచి వృద్ధాప్యం వరకు వివిధ వయసులవారి 100కు పైగా మానవ మెదళ్లను కణస్థాయి స్పష్టతతో త్రిమితీయ అట్లాస్‌లుగా రూపొందించే అంతర్జాతీయ శాస్త్రీయ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. మెదడుకు రక్తప్రసరణ నిలిచిపోవడం వల్ల వచ్చే స్ట్రోక్‌పై పరిశోధనలకు ఉపయోగపడే 'సీ--స్ట్రోక్' అట్లాస్‌ను విడుదల చేయనున్నారు. ఇందులో స్ట్రోక్‌కు గురైన మెదడుకు సంబంధించిన వెయ్యికి పైగా వివరణాత్మక సూక్ష్మదర్శిని విభాగ చిత్రాలు ఉన్నాయి.

పర్యటనలో భాగంగా జైగోపాల్ గరోడియా హిందూ విద్యాలయ స్వర్ణోత్సవాల్లో ప్రధాని పాల్గొననున్నారు. విద్య, క్రమశిక్షణ, సాంస్కృతిక విలువలు, విద్యార్థుల సమగ్ర వికాసానికి ఐదు దశాబ్దాలుగా సంస్థ అందిస్తున్న సేవలను ఈ వేడుకలు గుర్తుచేయనున్నాయి.

# ఆసియా క్రీడల పతక విజేతలతో వారణాసిలో సైకిల్ ర్యాలీ రేపు 94వ 'ఫిట్ ఇండియా సండేస్ ఆన్ సైకిల్' కార్యక్రమం

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 10:




యువతలో ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహిస్తూ, మాదకద్రవ్యాల రహిత భారత్ నిర్మాణమే లక్ష్యంగా వారణాసిలో అక్టోబరు 11న 94వ 'ఫిట్ ఇండియా సండేస్ ఆన్ సైకిల్' కార్యక్రమం నిర్వహించనున్నారు. 'వికసిత్ భారత్ కోసం మాదకద్రవ్యాల రహిత యువత' ఇతివృత్తంతో ఉదయం 6 గంటల నుంచి నమో ఘాట్ నుంచి సంపూర్ణానంద సంస్కృత విశ్వవిద్యాలయంలోని దీక్షా మండపం వరకు సైకిల్ ర్యాలీ జరగనుంది.

కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడలు, కార్మిక, ఉపాధి శాఖల మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. యువత, క్రీడాభిమానులు, ఫిట్‌నెస్ ఔత్సాహికులు, ప్రజలతోపాటు 2026 ఐచి--నగోయా ఆసియా క్రీడల్లో పతకాలు సాధించిన భారత క్రీడాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు.

మహిళల 400 మీటర్ల పరుగులో కాంస్యం సాధించిన ప్రాచీ చౌధరి, మహిళల 3000 మీటర్ల స్టీపుల్‌చేజ్, 5000 మీటర్ల పరుగులో రెండు కాంస్య పతకాలు గెలుచుకున్న పారుల్ చౌధరి ర్యాలీలో పాల్గొననున్నారు. మిక్స్‌డ్ 4ఐ400 మీటర్ల రిలేలో రజతం, పురుషుల 4ఐ400 మీటర్ల రిలేలో కాంస్యం సాధించిన జయ్ కుమార్, భారత హాకీ జట్టులో సభ్యుడిగా స్వర్ణ పతకం అందుకున్న రాజ్ కుమార్ పాల్ కూడా హాజరుకానున్నారు. వీరి భాగస్వామ్యం యువతకు క్రమశిక్షణ, పట్టుదల, నిత్య సాధన ప్రాధాన్యాన్ని తెలియజేయనుంది.

నమో ఘాట్‌లో యోగా, జుంబా, సరదా ఆటలు, ఇతర భాగస్వామ్య కార్యక్రమాలను ఏర్పాటు చేయనున్నారు. సైక్లింగ్, నడక, శారీరక వ్యాయామాన్ని రోజువారీ జీవితంలో భాగం చేసుకోవాలని ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు పిలుపునివ్వనున్నారు. మాదకద్రవ్యాల వినియోగాన్ని నిరోధించడంలో కుటుంబాలు, విద్యాసంస్థలు, సమాజం, క్రీడాకారుల సమష్టి భాగస్వామ్యాన్ని ప్రోత్సహించనున్నారు.

కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో భారత సైక్లింగ్ సమాఖ్య, రాహ్‌గిరి ఫౌండేషన్, 'మై భారత్' సహకారంతో ఈ కార్యక్రమం జరుగుతోంది. దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో భారత క్రీడా ప్రాధికార సంస్థ కేంద్రాలు, ఖేలో ఇండియా కేంద్రాల్లోనూ సైక్లింగ్ కార్యక్రమాలు ఏకకాలంలో నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా 6 వేలకు పైగా నమో ఫిట్ ఇండియా క్లబ్‌లు ప్రతి వారం ఈ ఉద్యమంలో భాగస్వామ్యమవుతున్నాయి.

# అటవీ హక్కుల పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి కార్యాచరణ కోల్‌కతాలో ఎనిమిది రాష్ట్రాలతో కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ సమీక్ష




న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబరు 10: అటవీ హక్కుల చట్టం--2006 అమలును వేగవంతం చేసేందుకు జిల్లాలవారీగా కాలపరిమితితో కూడిన కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ రాష్ట్రాలకు సూచించింది. పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం, తిరస్కరించిన దరఖాస్తుల పునఃసమీక్ష, గుర్తించిన హక్కులను రెవెన్యూ, అటవీ రికార్డుల్లో నమోదు చేయడంపై దృష్టి సారించాలని పేర్కొంది. పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాలో అక్టోబరు 9న నిర్వహించిన రెండో ప్రాంతీయ సమీక్ష సదస్సులో పశ్చిమ బెంగాల్, అసోం, త్రిపుర, ఝార్ఖండ్, ఒడిశా, బిహార్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల గిరిజన సంక్షేమ, రెవెన్యూ, అటవీ శాఖల ఉన్నతాధికారులు, గిరిజన పరిశోధనా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్న జిల్లాల కలెక్టర్లు, సబ్ కలెక్టర్లు, ఐటీడీఏ, ఐటీడీపీ ప్రాజెక్టు అధికారులు కూడా హాజరయ్యారు. దేశవ్యాప్తంగా 2026 ఆగస్టు 31 నాటికి 54 లక్షలకు పైగా అటవీ హక్కుల దరఖాస్తులు అందగా, సుమారు 25 లక్షల హక్కు పత్రాలు పంపిణీ చేసినట్లు మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి తెలిపారు. దాదాపు 11 లక్షల దరఖాస్తులు వివిధ దశల్లో పెండింగ్‌లో ఉండగా, 18 లక్షలకు పైగా తిరస్కరణకు గురయ్యాయని వెల్లడించారు. మధ్యప్రదేశ్, ఒడిశా, అసోంలోని కొన్ని జిల్లాల్లో పెండింగ్ అధికంగా ఉన్నట్లు పేర్కొన్నారు. చట్టం, నిబంధనలకు అనుగుణంగా పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించడంతోపాటు తిరస్కరించిన దరఖాస్తులను సమీక్షించాలని సూచించారు. అటవీ ఆధారిత సమాజాల హక్కులు, గౌరవం, ఆకాంక్షలు సమ్మిళిత, సుస్థిర అభివృద్ధికి కేంద్రంగా ఉండాలని గిరిజన వ్యవహారాల శాఖ కార్యదర్శి పేర్కొన్నారు. సామూహిక అటవీ వనరుల హక్కుల గుర్తింపుతోపాటు వాటిని వినియోగించుకునేందుకు గ్రామసభల సామర్థ్యాన్ని పెంపొందించాలని సూచించారు. సామూహిక అటవీ వనరుల నిర్వహణ ప్రణాళికలను రూపొందించి అమలు చేసేందుకు గ్రామసభలకు సహకారం అందించాలని, అటవీ శాఖ నిర్వహణ ప్రణాళికలతో అనుసంధానించే ప్రక్రియలో గ్రామసభల అధికారానికి ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. ప్రత్యేకించి బలహీన గిరిజన సమూహాలైన పీవీటీజీల నివాస ప్రాంత హక్కుల గుర్తింపునకు ఆయా సమూహాలవారీగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. సంప్రదాయ సంస్థలు, సంబంధిత గ్రామసభల భాగస్వామ్యంతో ఈ ప్రక్రియ చేపట్టాలని పేర్కొన్నారు. గుర్తించిన హక్కులను ఖచ్చితమైన మ్యాప్‌లతో రెవెన్యూ, అటవీ రికార్డుల్లో నమోదు చేసి, భూముల ఉత్పాదక వినియోగం, గృహ నిర్మాణం, జీవనోపాధి పథకాలతో అనుసంధానించాలని తెలిపారు. అటవీ హక్కుల రికార్డుల డిజిటలీకరణ, ప్రభుత్వ రికార్డుల్లో హక్కు పత్రాల అనుసంధానం, హక్కుదారులకు జీవనోపాధి పథకాలు, రుణ సదుపాయాలు కల్పించడంలో ఆంధ్రప్రదేశ్ అనుసరిస్తున్న ఉత్తమ విధానాలను ఆ రాష్ట్ర అధికారులు వివరించారు. పీవీటీజీల నివాస ప్రాంత హక్కుల గుర్తింపులో ఒడిశా, ఛత్తీస్‌గఢ్ చేపట్టిన చర్యలను కేంద్ర అధికారులు ప్రశంసించారు. సదస్సులో జాతీయ అటవీ హక్కుల పోర్టల్, మొబైల్ యాప్‌ను ప్రదర్శించారు. రాష్ట్రాలు తమ అటవీ హక్కుల రికార్డులను ఏపీఐ ద్వారా అనుసంధానించాలని, గణాంకాల్లో వ్యత్యాసాలను సరిదిద్ది నెలవారీ ప్రగతి నివేదికలను సకాలంలో సమర్పించాలని సూచించారు. ఎనిమిది రాష్ట్రాల అధికారులు తమ పురోగతి, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం, సామూహిక అటవీ వనరులు, నివాస ప్రాంత హక్కుల గుర్తింపునకు రూపొందించిన కార్యాచరణను వివరించారు.

# అట్టహాసంగా బతుకమ్మ సంబరాలు ప్రారంభం

**రవీంద్రభారతిలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు**
**హాజరైన మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్**
**బతుకమ్మ పాటలతో మార్మోగిన ప్రాంగణం**
**రంగురంగుల పూలు పేర్చి.. మహిళల ఆటపాటలు**





**రవీంద్ర భారతి, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 10:**
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలు రవీంద్రభారతిలో శనివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలకు వందలాది మంది మహిళలు తరలివచ్చారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ ఉత్సాహంగా ఆడిపాడారు. బతుకమ్మ పాటలతో రవీంద్రభారతి ప్రాంగణం మార్మోగింది. ప్రారంభ వేడుకలకు మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంత్రులు ఆడబిడ్డలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రకృతి ప్రసాదించిన పూలను దేవతగా కొలిచే అపురూపమైన పండుగ బతుకమ్మ అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల సామూహిక జీవన విధానానికి, కష్టసుఖాలను కలిసి పంచుకునే ఐక్యతా భావానికి ఈ పండుగ నిదర్శనమని అన్నారు. రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాలని, ప్రతి ఒక్కరూ ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని మంత్రులు ఆకాంక్షించారు. తెలంగాణ సుభిక్షంగా వర్ధిల్లాలని, మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించడంతోపాటు ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ స్పెషల్ సీఎస్ వాణిప్రసాద్, భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ నర్సింహారెడ్డి, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్ వెన్నెల గద్దర్‌తోపాటు పలువురు కార్పొరేషన్ చైర్ పర్సన్లు, తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ లో తీవ్రమైన సంక్షోభం ఎదుర్కోవాల్సిన ప్రమాదం

**ప్రజలకు అవగాహన కల్పించాలి**
**ఎల్‌నినో సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు**
**పకడ్బందీ యాక్షన్ ప్లాన్ రూపొందించాలి**
**సీఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 10:**
ఎల్‌నినో పరిస్థితుల ప్రభావంతో భవిష్యత్ లో తీవ్రమైన సంక్షోభం ఎదుర్కోవాల్సిన ప్రమాదం పొంచి ఉందని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.
ఇప్పటి నుంచి వచ్చే జూన్ వరకు తాగు నీరు, సాగు నీరు, వ్యవసాయం, విద్యుత్ సమస్యల విషయంలో సరైన యాక్షన్ ప్లాన్ రూపొందించాల్సిందని అధికారులకు సూచించారు.
ఎల్‌నినో ప్రభావంతో రాబోయే సంక్షోభాన్ని ముందుగా గుర్తించకపోతే భవిష్యత్ లో తీవ్రమైన సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని సీఎం హెచ్చరించారు. ఎల్‌నినో సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి అవసరమైన అన్ని రకాల ముందస్తు చర్యలకు ప్రణాళికలు సిద్ధం చేయండి అధికారులను ఆదేశించారు. విద్యుత్ సమస్య తీవ్రతరమయ్యే ప్రమాదం పొంచి ఉందని,
విద్యుత్ కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఎంత ఖర్చు చేసేందుకైనా సిద్ధంగా ఉందన్నారు. కానీ .. మార్కెట్ లో విద్యుత్ అందుబాటులో లేదన్నారు. అందుకే అందుబాటులో ఉన్న విద్యుత్ ను పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు.
విద్యుత్ ఆధారిత పనులను సాధ్యమైనంత వరకు తాత్కాలికంగా వాయిదా వేసుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని,
కోవిడ్సంక్షోభంలా.. ఎల్‌నినో సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు పకడ్బందీ యాక్షన్ ప్లాన్ రూపొందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రతీ కార్యాచరణలో ప్రజలను భాగస్వాములను చేయాలని, ఎల్‌నినో ప్రభావంపై సినిమా, మీడియా, కళాజాతలతో పాటు వివిధ మాధ్యమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.
గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రజలకు అవగాహన కల్పించాలని.
భవిష్యత్ లో నీటి సమస్య తీవ్రతరం కాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. చుక్క నీరు కూడా వృధా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సీఎం సూచించారు.

# న్యాయవ్యవస్థలో బహుజనులకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలి

**సామాజిక న్యాయమే లక్ష్యంగా బీసీ లాయర్స్ అసోసియేషన్ తీర్మానం**



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 10:**
న్యాయవ్యవస్థలో బహుజన వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని బీసీ లాయర్స్ అసోసియేషన్ తీర్మానించింది. న్యాయవ్యవస్థలో సామాజిక న్యాయం, సమాన అవకాశాలు బలోపేతం కావాలంటే న్యాయమూర్తుల నియామకాలతో సహా అన్ని కీలక వ్యవస్థల్లో జనాభా నిష్పత్తికి అనుగుణంగా బహుజన న్యాయవాదులకు తగిన ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందని సదస్సు అభిప్రాయపడింది. హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో శనివారం 'ఉన్నత న్యాయవ్యవస్థలో సామాజిక న్యాయం అనే అంశంపై బీసీ లాయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు.
అసోసియేషన్ అధ్యక్షుడు తలకొక్కుల రాజు అధ్యక్షతన, కార్యదర్శి పొన్నం దేవరాజ్ గౌడ్ సమన్వయంతో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని న్యాయవ్యవస్థలో సామాజిక ప్రాతినిధ్యంపై తమ అభిప్రాయాలను వెల్లడించారు.

**న్యాయవ్యవస్థలో సమాన అవకాశాలకు ప్రాధాన్యంలి**
సమాజంలోని అన్ని వర్గాలకు న్యాయం అందించే వ్యవస్థలోనే అన్ని సామాజిక వర్గాలకు తగిన భాగస్వామ్యం ఉండాలని వక్తలు పేర్కొన్నారు. న్యాయవ్యవస్థలో బహుజన వర్గాల ప్రాతినిధ్యం పెరగడం ద్వారా సామాజిక న్యాయం, సమానత్వం పట్ల ప్రజల్లో విశ్వాసం మరింత బలపడుతుందని అభిప్రాయపడ్డారు. అర్హత కలిగిన బహుజన న్యాయవాదులకు ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

**కొలీజియం వ్యవస్థపై పునరాలోచన అవసరం**
ఉన్నత న్యాయస్థానాల్లో న్యాయమూర్తుల నియామకాలకు సంబంధించి అమలులో ఉన్న కొలీజియం వ్యవస్థపై పునరాలోచన జరగాలని సదస్సు అభిప్రాయపడింది. నియామకాల ప్రక్రియలో పారదర్శకత, సమాన అవకాశాలు, సామాజిక ప్రాతినిధ్యానికి ప్రాధాన్యం కల్పించే విధానాలను పరిశీలించాలని కోరింది. న్యాయవ్యవస్థలో అన్ని వర్గాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించే దిశగా విధానపరమైన మార్పుల కోసం కృషి చేయాలని నిర్ణయించింది.

**బహుజన న్యాయవాదుల చైతన్యానికి కార్యాచరణ**
న్యాయవ్యవస్థలో సామాజిక న్యాయం సాధించేందుకు స్వల్పకాలిక వ్యూహాలు, దీర్ఘకాలిక లక్ష్యాలతో ముందుకు సాగాలని బీసీ లాయర్స్ అసోసియేషన్ నిర్ణయించింది. బహుజన న్యాయవాదుల్లో చైతన్యం పెంపొందించడంతో పాటు, వారి సమస్యలు మరియు ప్రాతినిధ్యానికి సంబంధించిన అంశాలపై సంఘటితంగా కృషి చేసేందుకు సమగ్రమైన కార్యాచరణ రూపొందించనున్నట్లు ప్రకటించింది. అవసరమైతే తమ డిమాండ్ల సాధన కోసం కార్యాచరణను మరింత విస్తృతం చేస్తామని స్పష్టం చేసింది.

**ప్రముఖుల భాగస్వామ్యం**
ఈ సదస్సులో విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య, విశ్రాంత ఐఏఎస్ అధికారి టి. చిరంజీవులు, బార్ కౌన్సిల్ సభ్యులు రఘునాథ్, సునీల్ గౌడ్, ముఖిద్, బీసీ మేధావులు పి. వినయ్ కుమార్, నారగోని, బొమ్మగాని ప్రభాకర్, చిక్కుడు ప్రభాకర్, మాస్టర్ జి. రంగయ్య, నల్లమాస కృష్ణ, చామకూర రాజు, కోల జనార్ధన్, మంజుల దేవి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయంలో ఏఐ వినియోగంపై అంతర్జాతీయ సమావేశం

**రైతు కేంద్రిత పరిష్కారాలు, బాధ్యతాయుత సాంకేతిక వినియోగంపై చర్చ**




**న్యూ ఢిల్లీ, అక్టోబర్ 10 (ట్రైనెట్ న్యూస్) :**
వ్యవసాయ--ఆహార వ్యవస్థల్లో కృత్రిమ మేధ (ఏఐ), ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ) సాంకేతికతలను బాధ్యతాయుతంగా, సమర్థంగా వినియోగించడంపై ఐక్యరాజ్యసమితి గ్లోబల్ ఇనిషియేటివ్ ఆన్ ఏఐ ఫర్ అగ్రి--ఫుడ్ సిస్టమ్స్ (జీఐ--ఏఐ4ఎఫ్ఎస్) రెండో సమావేశం న్యూ ఢిల్లీలో జరిగింది. ఇండియా మొబైల్ కాంగ్రెస్--2026 సందర్భంగా కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖలోని టెలికమ్యూనికేషన్స్ విభాగానికి చెందిన టెలికమ్యూనికేషన్ ఇంజినీరింగ్ సెంటర్ (టీఈసీ), భారత వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసీఏఆర్) సంయుక్తంగా ఈ సమావేశాన్ని నిర్వహించాయి. అంతర్జాతీయ టెలికమ్యూనికేషన్ యూనియన్ (ఐటీయూ) సమన్వయంతో, ఐక్యరాజ్యసమితి ఆహార--వ్యవసాయ సంస్థ (ఎఫ్ఏఓ), అంతర్జాతీయ వ్యవసాయ అభివృద్ధి నిధి (ఐఎఫ్ఏడీ), ప్రపంచ ఆహార కార్యక్రమం (డబ్ల్యూఎఫ్‌పీ) సహకారంతో ఈ కార్యక్రమం కొనసాగుతోంది. సమావేశంలో సుమారు 70 మంది ప్రతినిధులు ప్రత్యక్షంగా, మరో 25 మంది ఆన్‌లైన్‌లో పాల్గొన్నారు. అంతర్జాతీయ సంస్థలు, ప్రభుత్వ శాఖలు, వ్యవసాయ పరిశోధనా సంస్థలు, విద్యాసంస్థలు, పరిశ్రమలు, ప్రమాణాల రూపకల్పన సంస్థల ప్రతినిధులు వ్యవసాయ--ఆహార వ్యవస్థల్లో ఏఐ, ఐఓటీ వినియోగంపై అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందించే అంశాలను చర్చించారు. జీఐ--ఏఐ4ఎఫ్ఎస్ చైర్‌పర్సన్ డాక్టర్ సెబాస్టియన్ బోస్ ప్రారంభ ప్రసంగం చేశారు. ఎఫ్ఏఓ వ్యూహం, ఆవిష్కరణలు, భాగస్వామ్యాల విభాగం సీనియర్ నిపుణుడు కృష్ణన్ పల్లస్సానా, ఐటీయూ టెలికమ్యూనికేషన్ స్టాండర్డైజేషన్ బ్యూరో డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బిలెల్ జమూసీ, ఐసీఏఆర్ సహజ వనరుల నిర్వహణ విభాగం డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఏ.కే. నాయక్, టీఈసీ సీనియర్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్, అధిపతి సయ్యద్ తౌసీఫ్ అబ్బాస్ కీలక ప్రసంగాలు చేశారు. వ్యవసాయ పద్ధతులను మెరుగుపరచడంలో ఏఐ, ఐఓటీ, డిజిటల్ అనుసంధానం పాత్ర పెరుగుతోందని సమావేశంలో ప్రస్తావించారు. అనుసంధానిత సెన్సర్లు, వాతావరణ కేంద్రాలు, డ్రోన్లు, ఉపగ్రహ వ్యవస్థలు, ఏఐ ఆధారిత విశ్లేషణలను సమన్వయం చేయడం ద్వారా ఖచ్చితత్వ వ్యవసాయానికి తోడ్పాటు అందించవచ్చని పేర్కొన్నారు. వనరుల సమర్థ వినియోగం, పంట వ్యాధులను ముందుగానే గుర్తించడం, రైతులు సమాచార ఆధారిత నిర్ణయాలు తీసుకోవడం వంటి ప్రయోజనాలపై చర్చించారు. వ్యవసాయ ఉత్పత్తుల మూలం నుంచి వినియోగదారుడికి చేరే వరకు వాటి ప్రయాణాన్ని గుర్తించడం, కోత అనంతర నష్టాలను తగ్గించడం, వ్యవసాయ సరఫరా వ్యవస్థల సామర్థ్యాన్ని పెంచడంలోనూ డిజిటల్ సాంకేతికతలు అవకాశాలను కల్పిస్తున్నాయని వివరించారు. ఈ సమావేశానికి ముందు అక్టోబర్ 8, 9 తేదీల్లో న్యూ ఢిల్లీలోని ఐసీఏఆర్ ప్రాంగణంలో 'వ్యవసాయ--ఆహార వ్యవస్థల కోసం ఏఐ' అంశంపై అంతర్జాతీయ హ్యాకథాన్ నిర్వహించారు. టీఈసీ, ఐసీఏఆర్ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పరిశోధకులు, డెవలపర్లు, ఆవిష్కర్తలు వ్యవసాయ--ఆహార రంగాల్లో ఎదురవుతున్న వాస్తవ సమస్యలకు ఆచరణాత్మక సాంకేతిక పరిష్కారాలను రూపొందించారు. హ్యాకథాన్‌లో ఎంపికైన బృందాలు తమ పరిష్కారాలను జీఐ--ఏఐ4ఎఫ్ఎస్ సమావేశంలో ప్రదర్శించాయి. ప్రతికూల పరిస్థితులను తట్టుకునే వ్యవసాయ--ఆహార వ్యవస్థల కోసం రూపొందించిన వినూత్న ఏఐ అనువర్తనాలను పరిచయం చేశాయి. విజేతల పరిష్కారాలను ప్రదర్శించడంతోపాటు ఉత్తమ ఆవిష్కరణలను గుర్తించారు. పాల్గొన్న బృందాలు, భాగస్వాములు, మార్గదర్శకులు, ఇతర సహకారుల సేవలను గుర్తిస్తూ పురస్కారాల కార్యక్రమం నిర్వహించారు. జీఐ--ఏఐ4ఎఫ్ఎస్ పాలన, సంస్థాగత అభివృద్ధిపైనా సమావేశం దృష్టి సారించింది. ప్రతిపాదిత పాలన, సమన్వయ నిర్మాణం, వర్కింగ్ గ్రూపుల చైర్‌పర్సన్లు, కో--చైర్‌పర్సన్లు, సభ్యుల నామినేషన్, ఖరారు అంశాలపై చర్చించారు. వర్కింగ్ గ్రూపుల విధివిధానాలు, ప్రాధాన్య రంగాలు, ప్రారంభ కార్యాచరణలను పరిశీలించారు. రైతుల అవసరాలను కేంద్రంగా చేసుకున్న విశ్వసనీయమైన, పరస్పరం అనుసంధానమై పనిచేసే ఏఐ పరిష్కారాలను ప్రోత్సహించడంపై సమావేశం ప్రధానంగా దృష్టి పెట్టింది. పాలన, ప్రమాణాల విషయంలో అంతర్జాతీయ సహకారాన్ని బలోపేతం చేయడంతోపాటు ఆవిష్కరణలను క్షేత్రస్థాయిలో ఉపయోగపడే పరిష్కారాలుగా మార్చేందుకు ఉన్న అవకాశాలను చర్చించింది.

## పట్టభద్రుల మద్దతు కూడగట్టండి.. కాంగ్రెస్ శ్రేణులకు పొంగులేటి పిలుపు



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 10:**
ఖమ్మం--వరంగల్--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటోందని.. ఇందిరమ్మ ప్రభుత్వ హయాంలో ఇప్పటివరకు 70 వేల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. త్వరలోనే మరిన్ని ఉద్యోగ నియామకాలకు సంబంధించి నోటిఫికేషన్లు విడుదల కానున్నాయని పేర్కొన్నారు. నిరుద్యోగుల సమస్యలను పరిష్కరిస్తూ వారికి అండగా నిలుస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ఆయన అన్నారు. రాబోయే ఎన్నికల్లో పట్టభద్రుల మద్దతు పొందేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రతి ఓటరుకు వివరించాలని పార్టీ నాయకులు.. కార్యకర్తలకు సూచించారు.

## సృజనాత్మక ఆలోచనలకు ప్రోత్సాహం

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**




**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 10 :**
సమాజానికి ఉపయోగపడే సృజనాత్మక ఆలోచనలతో ముందుకొచ్చే ప్రతి ఒక్కరినీ తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. 'కీర్తన అకాడమీ ఆఫ్ మ్యూజిక్', ప్రముఖ నేపథ్య గాయకుడు నేమాని పార్థు ఆధ్వర్యంలో రూపొందించిన 'భాగవతామృతం' (దృశ్య-శ్రవణ పద్యకథా మాలిక) మొదటి సంచికను బంజారాహిల్స్ లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో శనివారం ఆయన లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న కొద్దీ సమాజంలో నైతిక విలువలు, సంస్కృతి, సంప్రదాయాలు, పురాణాలు, ఇతిహాసాలపై అవగాహన తగ్గుతోందన్నారు. ఇలాంటి తరుణంలో... మన ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వాన్ని నేటి తరానికి అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. భాగవతంలోని పద్యాలు, వాటి అంతరార్థాన్ని పిల్లలు, యువతకు సులభంగా అర్థమయ్యేలా ఆహ్లాదకరమైన సంగీతం, ఆకట్టుకునే దృశ్యరూపకంతో "భాగవతామృతం" పేరిట అందుబాటులోకి తీసుకురావడం ఎంతో అభినందనీయమన్నారు. విజ్ఞానంతో పాటు విలువలనూ పెంపొందించే ఇలాంటి తరహా సృజనాత్మక ప్రయోగాలు మరిన్ని రావాలని ఆకాంక్షించారు. భాగవతాన్ని ప్రతి ఇంట్లో వినపడేలా చేసేందుకు కృషి చేసిన కీర్తన అకాడమీ ఆఫ్ మ్యూజిక్ నిర్వాహకులను, గాయకుడు నేమాని పార్థును మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో గనుల శాఖ ప్రత్యేక అధికారి బీఆర్వీ సుశీల్ కుమార్, భోగరాజు మూర్తి, పార్థు నేమాని తదితరులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తే నిరుద్యోగుల గొంతుకగా నిలుస్తా: జూలూరి మహేష్ గౌడ్

**రవీంద్ర భారతి, ట్రైనెట్ న్యూస్ 10 హైదరాబాద్--రంగారెడ్డి--**
మహబూబ్‌నగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తాను స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నేత జూలూరి మహేష్ గౌడ్ స్పష్టం చేశారు. పట్టభద్రులు, నిరుద్యోగులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలను మండలిలో బలంగా వినిపించేందుకు తనకు అవకాశం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టభద్రుల సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా తాను పనిచేస్తానని మహేష్ గౌడ్ తెలిపారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ఉద్యోగాల భర్తీ, ఉపాధి అవకాశాల కల్పన కోసం ప్రభుత్వంపై నిరంతరం ఒత్తిడి తీసుకొస్తానని చెప్పారు. ప్రస్తుతం ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మంది నిరుద్యోగుల సమస్యలను ప్రభుత్వం మరింత సీరియస్‌గా పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఉద్యోగాల కోసం యువత ఏళ్ల తరబడి ఎదురుచూస్తుంటే, ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలోనే వారికి ఉపాధి అవకాశాల పేరుతో దరఖాస్తులు చేసుకోవాలని సూచించడం పట్ల ఆయన విమర్శలు చేశారు. ఇప్పటివరకు గుర్తుకురాని నిరుద్యోగులు రేవంత్ ప్రభుత్వానికి ఇప్పుడే ఎందుకు గుర్తుకొచ్చారు ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలోనే ఉపాధి అవకాశాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని చెప్పడం వెనుక ఉద్దేశం ఏమిటి అని మహేష్ గౌడ్ ప్రశ్నించారు.



edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA. www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136